# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,108 | పేజీలు -12 | శనివారం - 14 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!



ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి.

ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమవుతువుతున్న మిగతా 2లో

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్



తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

వాషింగ్టన్: తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన మిగతా 2లో

## భవిష్యత్ నేత కిమ్ జు యే



త్వరలో అధికారికంగా ప్రకటించనున్న కిమ్ జొంగ్ ఉన్

ఇప్పటికే వేదికను సిద్ధం చేసిన ఉత్తర కొరియా నేత

దక్షిణ కొరియా నిఘా వర్గాల తాజా అంచనా

సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్(42) తమ కుటుంబ పాలనను మిగతా 2లో

## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త



- వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలపై హైడ్రా అవగాహన కార్యక్రమాలు
- కేవలం 30 సెకన్లలో మంటలు వ్యాపించే ప్రమాదం ఉందని రంగనాథ్ వెల్లడి
- నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణం అని స్పష్టీకరణ
- రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ మిగతా 2లో

### కేసీఆర్ ను జైల్లో వేసేందుకు

# రూల్స్ ప్రకారమే వెళ్తాం

**తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి**

**అలా చేస్తే ఆయుష్షు తగ్గుతుంది..**

**కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించదు..**

**ఎన్టీఆర్‌కు 'భారతరత్న' ఇవ్వాలి**

**మనుషులను చంపేవాళ్లం కాదు..**

"తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి.. నాకు ఎవరూ పోటీ కాదు" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు

ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. 2029లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని.. పదిన్నరేళ్ల పాటు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ అన్నారు.

తానూ ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించనని.. తనను అన్నవాళ్లనే తాను అంటున్నానన్నారు.

అన్ని కేసుల్లో దర్యాప్తు ఆధారంగానే ముందుకెళ్తామని.. కేసీఆర్, హరీష్‌రావు కోరినట్లు ప్రభుత్వం నడవదన్నారు.

"మున్సిపల్ ఎన్నికల్లో నేను డిస్టింక్షన్‌లో పాస్ అవుతా. జూబ్లీహిల్స్‌లో ఎన్టీఆర్ విగ్రహం నేనే ఆవిష్కరిస్తా. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి.

కేసీఆర్ సెల్ఫ్ హౌస్ అరెస్ట్ లో ఉన్నారు. సింగరేణిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెడతా. సైట్ విజిట్ నిబంధన కేంద్ర ప్రభుత్వం తెచ్చింది

మా ప్రభుత్వం వచ్చినట్టుకే సింగరేణి అప్పుల్లో ఉంది. మా ప్రభుత్వం ఎవరి ఫోన్లు టాపింగ్ చేయడం లేదు. జనాభా గణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి" అని రేవంత్ పేర్కొన్నారు.

"తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి.. నాకు ఎవరూ పోటీ కాదు" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. 2029లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని.. పదిన్నరేళ్ల పాటు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ అన్నారు. తానూ




ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించనని.. తనను అన్నవాళ్లనే తాను అంటున్నానన్నారు. అన్ని కేసుల్లో మిగతా 2లో

### హేతుబద్ధత లేకుండా జీహెచ్ఎంసీ విభజన..

## తప్పులను సరిదిద్దుకోవాలి



- గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- హేతుబద్ధత లేకుండా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆమె ఖండించారు.
- జీహెచ్ఎంసీ విభజనతో నెలకొన్న గందరగోళంపై సబిత గురువారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

### సేవా తీర్థ్ ప్రారంభించిన

# ప్రధాని నరేంద్ర మోదీ

**తారిఖ్ రెహ్మాన్‌కు మోదీ అభినందనలు**

ప్రధాని నరేంద్ర మోదీ సేవా తీర్థ్ ప్రారంభించారు. గణపతి పూజతో పీఎంవో కార్యాలయం ప్రారంభమైంది.

మహిళా, యువత, రైతులకు సంబంధించిన ఫైళ్లపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు.



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సేవా తీర్థ్ ప్రారంభించారు. గణపతి పూజతో పీఎంవో కార్యాలయం ప్రారంభమైంది. మహిళా, యువత, రైతులకు మిగతా 2లో

## డబ్బులు తీసుకోండి.. 'విజిల్'కు అండగా నిలవండి



మాకు దోపిడీల్లోనూ అనుభవం లేదు.. రాజకీయ అనుభవం లేదు

ఎన్నికల షెడ్యూల్ రాకముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి.

ఎన్నికల షెడ్యూల్ రాకముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. టీవీకే పార్టీ కి రాజకీయాల్లో అనుభవం లేదంటూ ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలపై నటుడు, ఆ పార్టీ అధినేత విజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమకు దోపిడీల్లోనూ మిగతా 2లో

### బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా

# చేదు జ్ఞాపకాలే మిగిలాయి

**అహంకారం వల్లే అధికారం కోల్పోయారు**

తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్న కవిత

బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్

త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.



కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... మిగతా 2లో

## హాస్టల్ విద్యార్థుల సదుపాయాల్లో రాజీపడం




- షెడ్యూల్డ్ కులాల, గిరిజన వసతి గృహాలలో హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, మౌలిక సదుపాయలలో రాజీ పడబోమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.
- తెలంగాణ సెక్రటేరియట్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు గిరిజన సంక్షేమ తదితర శాఖల ఉన్నతాధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై ముందస్తు బడ్జెట్ చర్చలపై వివరణాత్మక అంశాలపై మంత్రి అడ్లూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

షెడ్యూల్డ్ కులాల, గిరిజన వసతి గృహాలలో హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, మౌలిక సదుపాయలలో మిగతా 2లో

### ఎమ్మెల్యేలు పోయినా..

# పార్టీ వెన్నెముక కార్యకర్తలే

**'తెలంగాణకు బీఆర్ఎసే శ్రీరామరక్ష'**

**డివిజన్ల వారీగా సమావేశాలు**

**అది 'పూజకు పనికిరాని పువ్వు'**

తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు.

శేరిలింగపల్లి నియోజకవర్గం నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కేటీఆర్ స్వాగతించారు.

దీనిలో భాగంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీ మారినా, కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు.

ఎమ్మెల్యే లేనప్పటికీ హైదరాబాద్ మొత్తంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉందన్నారు కేటీఆర్.'

'ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు.

అందుకే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష బిఆర్ఎస్ మాత్రమే. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఒకే ఒక విషయం చెప్పాను.




తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా 2లో

## చలో టు క్యాంప్!



- మా పార్టీ అభ్యర్థులకు అధికార పార్టీ ప్రలోభాలు: బండి సంజయ్
- మహారాష్ట్ర, అయోధ్య, ఛత్తీసగఢ్‌లో ప్రత్యేక శిబిరాలు
- వార్డు, కార్పొరేటర్ అభ్యర్థులు, తమ ప్రత్యర్థుల వలకు చిక్కకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

హైదరాబాద్ : కొన్ని గంటల్లో మునిసిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కమలం పార్టీ నాయకత్వం, క్యాంప్ రాజకీయాలకు తెరతీసింది. ప్రత్యర్థుల ప్రలోభాలకు మిగతా 2లో

## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!

ఇమ్రాన్‌ఖాన్ యొక్క కంటి చూపు సన్నగిల్లుతున్నట్లు కోర్టు నియమించిన న్యాయవాది సమర్పించిన నివేదికలో స్పష్టం చేశారు. ఇమ్రాన్ ఖాన్ తన కుడి కంటిలో 85% చూపు కోల్పోయి, ప్రస్తుతం కేవలం 15% మాత్రమే మిగిలి ఉందని వైద్య నివేదికలు వెల్లడించిన విషయాన్ని సదరు లాయర్ పేర్కొన్నారు. ఇమ్రాన్ పట్ల ఉద్దేశపూర్వకంగా అత్యంత అమానుషంగా అడియాలా జైలు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతోనే కంటి చూపు సన్నగిల్లినట్లు ఆరోపిస్తున్నారు ఆయన సన్నిహితులు. గతేడాది అక్టోబర్ వరకు ఆయనకు సాధారణ చూపు ఉన్నప్పటికీ, తరువాత రక్త గడ్డకట్టడం (ఎశ్రీశీస ఎశ్రీశీ) వల్ల తీవ్రమైన నష్టం జరిగినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది.కొన్ని నివేదికలు ఆయనకు సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్లే ఈ సమస్య మరింత తీవ్రమైందని పేర్కొంటున్నాయి.ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితి పాకిస్తాన్‌లో రాజకీయంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆయన చూపు కోల్పోవడం వైద్యపరమైన సమస్య మాత్రమే కాకుండా, జైలు పరిస్థితులు మరియు ప్రభుత్వ వైఖరిపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్

వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి బొగ్గు ఎగుమతులు భారీగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ప్రస్తుతం ప్రపంచంలోనే నంబర్ వన్ ఇంధన ఉత్పత్తిదారుగా ఎదిగిందన్నారు. జపాన్, కొరియా తదితర దేశాలతో పాటు భారత్‌తో కుదిరిన ఈ తాజా ఒప్పందాలు అమెరికా ఇంధన ఎగుమతులను మరింత విస్తృతం చేస్తాయని ట్రంప్ అన్నారు. తమ దేశ బొగ్గు ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యత కలిగినదని ట్రంప్ పేర్కొన్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమైన భారత్–అమెరికా వాణిజ్య చర్చలు దాదాపు ఏడాది కాలం పాటు సాగి, చివరకు ఒక కొలిక్కి వచ్చాయి. గత వారంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణలో ఈ తాత్కాలిక ఒప్పందానికి సంబంధించిన విధివిధానాలు ఖరారయ్యాయి. 2025 ఆగస్టులో రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు చేస్తున్నారనే నెపంతో అమెరికా.. భారత్‌పై 50 శాతం సుంకాలను విధించడంతో చర్చలు స్తంభించాయి. అయితే, తాజా దౌత్యపరమైన ముందడుగుతో ఇరు దేశాల మధ్య సత్సంబంధాలను చక్కదిద్దింది.ఈ నూతన ఒప్పందం ప్రకారం భారతీయ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలు భారీగా తగ్గనున్నాయి.

## భవిష్యత్ నేత కిమ్ జు యే

నాలుగో తరంలోనూ కొనసాగించేందుకు ప్రయత్నాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా దేశ భావి నేతగా 13 ఏళ్ల కుమార్తె కిమ్ జుయేను త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని సోదర దేశం దక్షిణ కొరియా నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇటీవల దక్షిణకొరియా పార్లమెంట్ సభ్యులతో జరిగిన నేషనల్ ఇంటెలిజెన్స్ సర?వస్(ఎన్ఐఎస్) ఉన్నతాధికారులు సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ నెలాఖరున జరిగే అధికార కమ్యూనిస్ట్ పార్టీ విస్తృత సమావేశంలో కిమ్ వచ్చే ఐదేళ్లలో సాధించాల్సిన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలను వెల్లడించడంతోపాటు తన అధికార నియంత్రణను పదిలం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటారు. కిమ్ తన కుమార్తె కిమ్ జుయేను మొట్టమొదటిసారిగా 2022 నవంబర్‌లో జరిగిన క్షిపణి పరీక్షను తిలకించేందుకు తనతోపాటు తీసుకువచ్చారు. అప్పటి నుంచి తరచూ తండ్రితో కలిసి ఆయుధ పరీక్షలు, సైనిక కవాతులు, ఫ్యాక్టరీల ప్రారంభం వంటి కార్యక్రమాల్లో పాల్గొంటోంది. గతేడాది సెపట?టంబర్‌లో కిమ్ చైనా పర్యటనకు కుమార్తెను వెంటబెట్టుకెళ్లారు. జనవరిలో నూతన సంవత్సరం రోజున తల్లిదండ్రులతోపాటు రాజధాని ప్యాంగ్యాంగ్‌లోని కుమ్‌సుసన్ ప్యాలెస్‌కు వెళ్లింది. అక్కడ మొదటి, రెండో తరం పాలకులైన ముత్తాత కిమ్--2 సంగ్, తాత కిమ్ జొంగ్--2ల మాసోలియంలున్నాయి. ఉత్తర కొరియా తర్వాతి తరం పాలకురాలు కిమ్ జుయే అనే విషయం ఈ పరిణామంతో రూఢీ అయిందని విశ్లేషకులు అంటున్నారు. కిమ్ జొంగ్--2 అకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడటంతో 2010లో జరిగిన పార్టీ సమావేశంలో కిమ్ జొంగ్ ఉన్(26)ను అధికారికంగా వారసుడిగా ప్రకటించారు. 2011లో తండ్రి చనిపోయాక కిమ్ అధికార పగ్గాలు చేపట్టారు. అప్పటికి ఆయనకు సరైన పాలనా పరమైన అనుభవం లేదు.

## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త

ఏవీ రంగనాథ్ సూచించారు. నిప్పుతో ఊహించని ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రతిఒక్కరూ అగ్నిమాపక నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఓ అవగాహనా కార్యక్రమంలో ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, ‹కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. నగరంలో గతంలో జరిగిన అనేక అగ్ని ప్రమాదాలను విశ్లేషిస్తే, నిబంధనలను ఉల్లంఘించడమే ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది› అని తెలిపారు. వేసవిలో పొడి వాతావరణం కారణంగా ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ నేపథ్యంలో హైడ్రా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని కమిషనర్ వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తేనే ప్రమాదాలను నివారించగలమని, తద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని అరికట్టవచ్చని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

## హేతుబద్ధత లేకుండా జీహెచ్‌ఎంసీ విభజన.. తప్పులను సరిదిద్దుకోవాలి

హేతుబద్ధత లేకుండా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆమె ఖండించారు. జీహెచ్‌ఎంసీ విభజనతో నెలకొన్న గందరగోళంపై సబిత గురువారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తప్పు పట్టారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా.. ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడాన్ని ఖండిస్తున్నామని ఆమె లేఖలో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోని పట్టణ ప్రాంతాలను రెండు వేర్వేరు కార్పొరేషన్లలో కలపడం వెనుక ఉద్దేశం ఏంటి? అని సీఎం రేవంత్ రెడ్డిని సబిత ప్రశ్నించారు.అలానే సైబరాబాద్‌కు దగ్గరగా ఉన్న బండ్లగూడ, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడం ఏంటి?, మల్కాజ్‌గిరి కార్పొరేషన్‌కు పక్కనే ఉన్న బడంగ్‌పేట్, తుక్కుగూడ, మీర్‌పేట్ వంటి ప్రాంతాలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడం వెనక మతలబు ఏంటి? అని ఆమె కాంగ్రెస్ ధోరణిని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలపై భారాన్ని మోపే నిర్ణయాలను విరమించుకోవాలని, ప్రభుత్వం తన తప్పును సరిదిద్దుకోవాలి అని సబితా రెడ్డి డిమాండ్ చేశారు.

## హాస్టల్ విద్యార్థుల సదుపాయాల్లో రాజీపడం

రాజీ పడబోమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ సెక్రటేరియట్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు గిరిజన సంక్షేమ తదితర శాఖల ఉన్నతాధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై ముందస్తు బడ్జెట్ చర్చలపై వివరణాత్మక అంశాలపై మంత్రి అడ్లూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న వసతి గృహాల్లో వసతులు, మరమ్మతులు, రవాణా సౌకర్యం తదితర సదుపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిధుల కొరత లేదని వసతుల కోసం ఎంత బడ్జెట్ నైనా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల కు చెందిన విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకురావాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి దృఢ సంకల్పమని, వారి ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యా బోధన, ఉత్తమ ఫలితాలు, ఉన్నత శిఖరాలకు చేర్చే గురుతరమైన బాధ్యత ఉన్నతాధికారులదే అని మంత్రి లక్ష్మణ్‌కుమార్ వివరించారు. అందుకు అవసరమైన సదుపాయాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్యా, వైద్యం, సదుపాయల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అధిక నిధులను కేటాయించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివరించారు.

## చలో టు క్యాంప్!

పాల్పడతారేమోనన్న అనుమానంతో అభ్యర్థులను ‘సురక్షిత్ణ ప్రాంతాలకు తరలిస్తోంది. వార్డు, కార్పొరేటర్ అభ్యర్థులు, తమ ప్రత్యర్థుల వలకు చిక్కకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. ముఖ్యంగా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎక్కువ ఉన్న ఉత్తర తెలంగాణ నుంచి ఎక్కువ స్థానాలు గెలిచే అవకాశం ఉందని భావిస్తున్న పార్టీ నాయకత్వం, అక్కడి మునిసిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్ర పార్టీ నాయకత్వం సూచనల మేరకు ఆయా మునిసిపాలిటీల నుంచి అభ్యర్థులను క్యాంప్‌లకు తరలిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల పరిధిలోని పలు మునిసిపాలిటీలకు సంబంధించి అభ్యర్థుల తరలింపు ప్రక్రియ గురువారమే ప్రారంభమైంది. మిగతా ఉమ్మడి జిల్లాల పరిధిలోని అభ్యర్థులను శుక్రవారం తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. తాము గెలిచే అవకాశం ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లతో పాటు, హంగ్ ఏర్పడే అవకాశం ఉన్న మునిసిపాలిటీల్లో తమ అభ్యర్థులు, ప్రత్యర్థులకు చిక్కకుండా చర్యలు తీసుకున్నట్లు బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. ‘కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్‌లను కైవసం చేసుకుంటామన్న ధీమాతో మా నాయకత్వం ఉంది. వీటితో పాటు కనీసం పది మునిసిపాలిటీల్లో చైర్మన్ పదవి మాకే దక్కే అవకాశం ఉండగా, మరో 20–25 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడితే మేం కింగ్‌మేకర్‌లమవుతామని అంచనా వేస్తున్నాం. అందుకే, ఆయా కేంద్రాల్లో పార్టీ అభ్యర్థులు, ప్రత్యర్థుల వలకు చిక్కకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం్ణ అని వివరించారు. కొన్ని మునిసిపాలిటీల్లో అధికార పార్టీ నేతలు ఇప్పటికే మంతనాలు ప్రారంభించినట్లు తమకు సమాచారం వచ్చిందని మరో ముఖ్యనేత వెల్లడించారు. కాగా మునిసిపల్, కార్పొరేషన్‌ల ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడనుండగా.. చైర్మన్, మేయర్‌ల ఎన్నిక 16న జరుగనున్న సంగతి తెలిసిందే. ఫలితంగా గెలిచిన అభ్యర్థులతో శుక్రవారమే క్యాంప్‌లకు తరలించాలని నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా ప్రత్యేక లగ్జరీ బస్సులు ఏర్పాటుచేశారు.

## కేసీఆర్ ను జైల్లో వేసేందుకు రూల్స్ ప్రకారమే వెళ్తాం

దర్యాప్తు ఆధారంగానే ముందుకెళ్తామని.. కేసీఆర్, హరీష్‌రావు కోరినట్లు ప్రభుత్వం నడవదన్నారు.“మున్సిపల్ ఎన్నికల్లో నేను డిస్టింక్షన్‌లో పాస్ అవుతా. జూబ్లీహిల్స్‌లో ఎన్టీఆర్ విగ్రహం నేనే ఆవిష్కరిస్తా. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి. కేసీఆర్ సెల్ఫ్ హౌస్ అరెస్ట్ లో ఉన్నారు. సింగరేణిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెడతా. సైట్ విజిట్ నిబంధన కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. మా ప్రభుత్వం వచ్చినట్టుకే సింగరేణి అప్పుల్లో ఉంది. మా ప్రభుత్వం ఎవరి ఫోన్లు టాపింగ్ చేయడం లేదు. జనాభా గణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి” అని రేవంత్ పేర్కొన్నారు .ప్రభాకర్‌రావును విచారించేందుకే మాకు 20 నెలలు పట్టింది. ఫోన్ టాపింగ్ కేసు విచారణకు కేంద్ర ప్రభుత్వం సహకరించలేదు. సుప్రీంకోర్టు ద్వారా ప్రభాకర్‌రావును రప్పించాను. త్వరలో చార్జిషీట్ కూడా వేయమని ఆదేశాలు ఇచ్చా. ప్రభాకర్‌రావు ఇచ్చిన సమాచారం మేరకే కేసీఆర్ విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టును ఎవరు బాంబులతో పేల్చలేదు. బాంబులతో పేలిస్తే ప్రాజెక్టుపైకి లేస్తుంది. గుంతలోకి కూరుకుపోదు. ఎన్డీఎస్ఏ నివేదిక మేరకు కాళేశ్వరంపై అధ్యయనం జరుగుతుంది” అని రేవంత్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ బిజీబిజీగా కొనసాగుతోంది. ఉదయం నుంచి ఆయన ముగ్గురు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో పాటు అశ్వినీ వైష్ణవ్‌లను కలిశారు. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో పాటు రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం బయటకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2029లో దేశంలో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని.. తెలంగాణకు ‘నేనే రాజు.. నేనే మంత్రి’ అని కామెంట్ చేశారు. తనకు ఎవరూ పోటీ కాదని అన్నారు. మరో పదిన్నరేళ్ల పాటు తానే సీఎంగా ఉంటానని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరిందని అన్నారు. అన్ని కేసుల్లో దర్యాప్తు ఆధారంగానే ముందుకెళ్తామని పేర్కొన్నారు. తమకు కేసీఆర్‌పై కక్ష సాధింపు లేదన్నారు. ఒకవేళ కేసీఆర్‌ను జైల్లో వేయాలనుకుంటే నిబంధనల ప్రకారమే వెళ్తామని పేర్కొన్నారు.తాము అధికారంలోకి వచ్చాక ఎవరి ఫోన్లు ట్యాప్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ట్యాపింగ్ చేసి సంభాషణలు వింటే ఆయుష్షు తగ్గుతుందని సెటైర్లు వేశారు. ట్యాపింగ్ కాల్స్ వినడం ఓ మానసిక రోగమని కామెంట్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం అధ్యయనం చేయాలని, ఆ బాధ్యత ఓ నిపుణుల కమిటీకి అప్పగించామని తెలిపారు. మూడు గేట్ల మరమ్మతుల తర్వాత ప్రాజెక్టు కూలితే.. ఆ నింద తమపై వేయాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. కేసీఆర్, హరీశ్ రావు కోరినట్లుగా ప్రభుత్వం నడువదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం అక్రమాలు, ఫార్ములా ఈ–రేసుపై కేంద్ర ప్రభుత్వం చర్యలు ఎక్కడా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారించిన ఈడీ, కేటీఆర్‌ను ఎందుకు విచారించడం లేదో చెప్పాలన్నారు. త్వరలోనే అన్ని డాక్యుమెంట్లను సభలో పెడతానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం నుంచే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉందని తెలిపారు. పదేళ్ల పాటు కేసీఆర్‌ను ఆ విషయం గురించి అడగకుండా కిషన్ రెడ్డి తనను అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఎన్టీఆర్ తెలుగు జాతి ఆస్తి అని.. ఆయన ఎవరి సొత్తు కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌముడికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఎన్టీఆర్ విగ్రహం పెట్టింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మార్చి 31 లోపు హైద్రాబాద్ మెట్రోను ప్రభుత్వం టేకోవర్ చేసే ప్రక్రియ పూర్తి చేస్త?నమని అన్నారు. జూన్ 2న ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. సింగరేణిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఒకరోజు చర్చ జరిపి అన్ని విషయాలు మాట్లాడతానని అన్నారు. వాస్తవాలు చెప్పిన తర్వాత కిషన్ రెడ్డి తాను మాట్లాడినది తప్పని గ్రహించి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ఎందుకు అభ్యంతరం చెబుతోందో అర్థం కావడం లేదన్నారు. కృష్ణ, గోదావరి బేసిన్‌లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటా ఇచ్చి ఆ రాష్ట్రం ప్రాజెక్టులు కట్టుకుంటే తప్పు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం తన ప్రాజెక్టులు పూర్తి చేస్తే వరద జలాల లెక్కలు తేలుతాయని అన్నారు. నికర జలాల లెక్కల ప్రకారం తెలంగాణ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం చెప్పకూడదని అన్నారు. గోదావరి, కృష్ణా నది బేసిన్‌లలో ప్రాజెక్టులు నిర్మించే విషయంలో ఒకే విధానం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్‌లో ఓ కౌన్సిలర్ కోసం హత్యా రాజకీయాలు చేయ్యాల్సిన అవసరం తమకు లేదని సీఎం అన్నారు. ఈ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే బీజేపీ, సీబీఐతో విచారణ జరిపించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ అధిష్టానంతో జరిగిన సమావేశంలో కేబినెట్ విస్తరణ ప్రస్తావన రాలేదని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలే

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కేటీఆర్ స్వాగతించారు. దీనిలో భాగంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీ మారినా, కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే లేనప్పటికీ హైదరాబాద్ మొత్తంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉందన్నారు కేటీఆర్.‘ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు. అందుకే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష బిఆర్ఎస్ మాత్రమే. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఒకే ఒక విషయం చెప్పాను. ఓటు ఎవరికి వెయ్యాలి, ఎందుకు వెయ్యాలో ఆలోచన చెయ్యండని. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో ఎగిరేది మాత్రం గులాబీ జెండానే. గ్రేటర్ హైదరాబాద్ లో కొందరు నాయకులు పార్టీ మారిన, కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్ లోనే ఉన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ లేదు. కేసీఆర్ హయంలో శాంతి భద్రతలు అద్భుతంగా ఉండేవి’ అని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఒకటి కాదు, ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది ‘పూజకు పనికిరాని పువ్వు’ అని ఎద్దేవా చేశారు. ‘వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి’ అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటాం” అని కేటీఆర్ హామీ ఇచ్చారు.తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

## సేవా తీర్థ్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

సంబంధించిన ఫైళ్లపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. యాక్సిడెంట్ల బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత చికిత్స పథకానికి ఆమోదం తెలిపారు. లక్పతి దీదీ పథకం లబ్ధిదారుల సంఖ్య ఆరు కోట్లకు పెంచారు. అగ్రికల్చర్ మౌలిక సదుపాయాల నిధి 2 లక్షల కోట్లకు పెంపు ఫైళ్లపై మోదీ సంతకాలు చేశారు.సౌత్ బ్లాక్ నుంచి నూతన చిరునామాకు పీఎంవో మారింది. పీఎంఓతోపాటు జాతీయ భద్రతా మండలి సచివాలయం, కేబినెట్ సెక్రటేరియట్ కూడా సేవా తీర్థ్‌లోనే కొలువుదీరాయి. సేవా తీర్థ్‌తో పాటు కర్తవ్య భవన్ 1,2ను మోదీ ప్రారంభించనున్నారు. బ్రిటిష్ కాలం నాటి సౌత్ బ్లాక్‌లో ప్రధాని కార్యాలయంలో కొనసాగుతుంది. కార్యాలయం పాతబడడం, మారుతున్న కాలానికి అనుగుణంగా లేకపోవడంతో నూతన కార్యాలయం ఏర్పాటు చేశారు.కర్తవ్య భవన్‌లో ఆర్థిక, రక్షణ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్పొరేట్ వ్యవహారాలు ,విద్య, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, న్యాయ శాఖ, ఐఅండ్‌బి శాఖ, వ్యవసాయం, రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖ సహా పలు కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. ఉద్యోగులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అధునాతన సౌకర్యాలతో నూతన కార్యాలయాలు ఏర్పాటు చేశారు. భవన సముదాయంలో స్మార్ట్ యాక్సెస్ కంట్రోల్, నిఘా నెట్వర్క్, అత్యవసర ప్రతిస్పందన మౌలిక సదుపాయాలు, సమగ్ర భద్రత సౌకర్యాలు ఏర్పాటు చేశారు.బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ మూడింట రెండు వంతుల సీట్లు గెలుచుకొని ఘన విజయం సాధించింది. 299 పార్లమెంటు స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మిత్రపక్షాలతో కలిపి 212 స్థానాల్లో గెలుపు సాధించినట్లు బీఎన్‌పీ ప్రకటించింది. దీంతో బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, పార్లమెంటు ఎన్నికల్లో బీఎన్‌పీ ఘనవిజయం సాధించడంతో తారిఖ్ రెహ్మాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (ఛ్రీతీవఅతీు వీశీఱ) అభినందనలు తెలిపారు. ఇది నిర్ణయాత్మకమైన గెలుపుగా అభివర్ణించారు. రెహ్మాన్ నాయకత్వంపై ప్రజలు విశ్వాసం కనిపించారనడానికి బీఎన్‌పీ ఘన విజయం నిదర్శనమని, రెహ్మాన్‌తో కలిసి పనిచేయడానికి, ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాల దిశగా రెండు దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు తాము ఎదురు చూస్తున్నామని సామాజిక మాధ్యమం ః‌ఎక్స్ః‌లో మోదీ పేర్కొన్నారు.బంగ్లా పార్లమెంటు ఎన్నికల్లో బీఎన్‌పీతో పాటు ఎన్నికల బరిలో పోటీపడిన జమాతే–ఇ–ఇస్లామి సారథ్యంలోని 11 పార్టీల కూటమి 70 సీట్లు గెలుచుకుని అధికారానికి దూరంగా ఉండిపోయింది. బీఎన్‌పీ సారథ్యంలోని కూటమి ఘనవిజయంతో బంగ్లాదేశ్ తదుపరి ప్రధాని తారిఖ్ రెహ్మాన్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 17 ఏళ్ల ప్రవాసం తరువాత గత డిసెంబర్‌లో స్వదేశానికి వచ్చిన రెహ్మాన్ గెలుపుదిశగా పార్టీని నడిపించారు. తాను పోటీ చేసిన ఢాకా–17, బోగ్రా–6 నియోజకవర్గాలు రెండిట్లోనూ భారీ మెజారిటీతో ఆయన విజయం సాధించారు. బీఎన్‌పీ కూటమి అధికారంలోకి వస్తే రెహ్మాన్ తదుపరి ప్రధానమంత్రి అవుతారని ఆ పార్టీ ఇప్పటికే ప్రకటించింది.బీఎన్‌పీ ఘన విజయంతో 18 నెలలుగా బంగ్లాలో అధికారంలో ఉన్న మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి తెరపడింది. బీఎన్‌పీ గెలుపుతో ఆ పార్టీ కార్యకర్తలు విజయ సంబరాలు జరుపుకొంటున్నారు. మసీదుల్లో ప్రత్యేక కృతజ్ఞతా ప్రార్థనలు జరుగుతున్నాయి.బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఏకపక్ష విజయాన్ని నమోదు చేస్తున్న నేపథ్యంలో, ఆ పార్టీ అధినేత రెహ్మాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ‘ఎక్స్ణ వేదికగా స్పందించిన మోదీ.. ఈ విజయం తారిఖ్ రెహ్మాన్ నాయకత్వంపై బంగ్లాదేశ్ ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి

కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు.ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.అప్పట్లో కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయని, అహంకార ధోరణితో వ్యవహరించడం, సహనశీలత లేకపోవడం వల్లే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ధర్నాచౌక్ ఎత్తివేశారని, నాటి పాలకుల్లో అసహనం ఎక్కువైందని.. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేవారిని అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవసభ కార్యక్రమానికి కవిత హాజరయ్యారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ ప్రతిమకు పుష్పాంజలి ఘటించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ పదేళ్లు అధికారమిస్తే ఉద్యమకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు న్యాయం చేయలేకపోయింది? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు మొదటిసారి అధికారమిస్తే అన్ని పార్టీలూ బీఆర్ఎస‌లో విలీనమయ్యాయని, దీంతో ఏ పార్టీకి ఓటు వేసినా ఆ నేతలు బీఆర్ఎస‌లోకే వస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారంతా టీఆర్ఎస‌లోకి రావడాన్ని ఉద్యమకారులుగా తామెవ్వరం తట్టుకోలేకపోయాని ఆవేదన వ్యక్తంచేశారు. తమను పోలీసులతో కొట్టించినవారే తిరిగి కేసీఆర్ పక్కన కూర్చోవడం ఉద్యమకారులను బాధించిందన్నారు. తెలంగాణేతరులైన ఎంతోమందికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. కేశవరావు జాదవ్ పట్ల ఎందుకు వివక్ష చూపించిందని ప్రశ్నించారు. ఉద్యమకారుల పట్ల గత ప్రభుత్వ వైఖరిపై వారు బయట ఉండి బాధపడితే.. తాను పార్టీలో ఉండి బాధపడ్డానన్నారు. జీ హుజూర్ అని ఉంటే తాను బాగానే ఉండేదాన్నని.. క్యా హుజూర్ అన్నాను కాబట్టే బయటకు వచ్చానని చెప్పారు. అంతకుమించి ఇంటి గుట్టు బయటపెట్టుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. అప్పట్లో ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్న కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో ఉన్న కేబీఆర్ పార్కు ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కూడా ఆ పేరుతో కొనసాగడం బాధాకరమన్నారు. ఆ పార్కు ముందు జయశంకర్ విగ్రహం పెట్టాలని ఆనాటి మునిసిపల్ శాఖ మంత్రిని తాను పదేపదే అడిగానని, అయినా లాభంలేకపోయిందని చెప్పారు.

## డబ్బులు తీసుకోండి.. ‘విజిల్’కు అండగా నిలవండి

అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.సేలంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడారు. ‘నా ఓటు.. నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు’ అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ‘ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తారు. అది మీ డబ్బే.. దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత.. గట్టిగా విజిల్ వేయండి’ అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్యనే ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విజయ్ ఆరోపించారు. హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారని, అయితే వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని టీవీకే చీఫ్ ప్రశ్నించారు. తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని స్పష్టంచేశారు.దోపిడీల్లో కూడా అనుభవం ఉంది. కానీ మాకు అందులో కూడా అనుభవం లేదు’ అని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌తో పొత్తుకు రెడీ అంటున్న స్టాలిన్.. కాంగ్రెస్‌తో పొత్తు పనిచేయదంటూ గతంలో చేసిన వ్యాఖ్యలను విజయ్ గుర్తుచేశారు.తమిళనాడులోని మహిళలకు డీఎంకే ప్రభుత్వం రూ.5,000 అకౌంట్లో వేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ స్పందించారు. ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఒకేసారి అడ్వాన్స్‌గా డబ్బులు వేయడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాదు.. మహిళలు ఆ డబ్బులు తీసుకుని, తన పార్టీ టీవీకేకు అండగా నిలవాలని సూచించారు. తన విజిల్ గుర్తు అధికార పార్టీని భయపెడుతోందని, అందువల్లే ఈ డబ్బులు పంపిణీ చేశారని విజయ్ అభిప్రాయపడ్డారు.మహిళలకు ప్రతి నెలా ఇవ్వాల్సిన రూ.1,000ని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి రూ.3 వేలతోపాటు, సమ్మర్ బొనాంజా కింద మరో రూ.2,000 కలిపి రూ.5 వేలు అకౌంట్లలో వేశారు. అయితే, వచ్చే వేసవిలో జరగనున్న ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకే డీఎంకే ఆధ్వర్యంలోని స్టాలిన్ ప్రభుత్వం ఈ పని చేసిందని టీవీకే సహా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ మేరకు ఎక్స్ వేదికగా విజయ్ ఈ అంశంపై స్పందించారు. “సడెన్‌గా సమ్మర్ బొనాంజా పేరిట రూ.2 వేలు అదనంగా ఎందుకిచ్చారు. ఇది ప్రజల డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయడమే. ప్రతి ఏడాది సమ్మర్ వస్తుంది కదా.. కానీ, ఈసారి మాత్రమే అదనంగా డబ్బులు అకౌంట్లో వేశారు. ప్రతి నెలా రూ.15వ తారీఖున పడే డబ్బులు ఈసారి మాత్రం 13వ తేదీనే ఎందుకు ఇచ్చారు..?కారణం మా విజిల్ గుర్తు. ప్రతి ఇంట్లో, వీధిలో విజిల్ శబ్దాలు మోగుతున్నాయి. ఆ భయంతోనే మహిళలకు డబ్బులు ఇచ్చారు. మేం బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నామని, విజయం సాధించబోతున్నామని, ప్రభుత్వంతో బాగా పని చేయించగలమని దీని ద్వారా రుజువైంది. నేను మంచి పాలన అందిస్తా. నాకు అనుభవం ఉందా అని అడుతున్నారు. మీకు మాత్రం అవినీతిలో తప్ప అనుభవం ఉందా” అని విజయ్ ప్రశ్నిం చారు. డీఎంకే ప్రభుత్వం వేసిన డబ్బులు తీసుకుని, తమ పార్టీకి అండగా నిలవాలని కోరాడు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విజయ్ దూకుడు పెంచారు.అధికార డీఎంకే తోపాటు కేంద్రంలోని బీజేపీపై కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. వరుసగా ప్రచార కార్యక్రమాలతో దూసుకెళ్తున్నారు. మరోవైపు అధికార డీఎంకే మాత్రం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రయత్నిస్తోంది.

# విజయోత్సవాలపై ఖమ్మం పోలీస్ కమిషనర్ కీలక ప్రకటన



( ఖమ్మం :లోకల్ గైడ్ )మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందినవారు నిర్వహించే విజయోత్సవాలపై ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కీలక ప్రకటన విడుదల చేశారు..ఖమ్మం కమిషనరేట్ పరిధిలో విజయోత్సవ ర్యాలీలు, వేడుకలు నిర్వహించడానికి అనుమతి లేదని ఆయన పేర్కొన్నారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 163 అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు జరుపకూడదన్నారు..బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహణ, గుంపులుగా తిరగడం నిషేధమని తెలిపారు..ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు..పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల నేఫథ్యంలో అల్లర్లు సృష్టిస్తే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదన్నారు..ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఆడంబరాలకు దూరంగా ఉండాలన్నారు.

## జిల్లాలో ఈ నెల 16 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144) అమలు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అనుమతులు లేకుండా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 13. (లోకల్ గైడ్)జిల్లాలో మున్సిపాలిటీలు ,మున్సిపల్ కార్పొరేషన్లలో చైర్‌పర్సన్/వైస్ చైర్‌పర్సన్, మేయర్/డిప్యూటీ మేయర్ పదవుల పరోక్ష ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాలో భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్ 163 (144)అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో కఠినంగా అమలులో కొనసాగుతుందని ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా ఏ ప్రజా లేదా ప్రైవేట్ ప్రదేశంలో ముగ్గురికి మించి వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అనధికార సమావేశాలు, శిబిరాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే విధంగా గుంపులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు సర్వైలెన్స్ బృందాలను హై అలర్ట్‌లో ఉంచినట్లు ఎస్పీ వెల్లడించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ప్రైవేట్ వాహనాలు, టూర్ వాహనాలు లేదా ఇతర మార్గాల ద్వారా ముందస్తు అనుమతి లేకుండా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉన్నదని, ప్రజలు మరియు రాజకీయ నాయకులు ఎన్నికల నియమాలను గౌరవించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

-జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ పరిధిలోని శారదా హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ కరెస్పాండెంట్ బందా నరేంద్ర బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ఆచార్యిణి దేవారెడ్డి విజయలక్ష్మి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ..1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో జన్మించిన సరోజినీ నాయుడు చిన్న వయస్సులోనే ప్రతిభ కనబరిచి, కవయిత్రిగా ఖ్యాతి పొందారని తెలిపారు. నిజాం నవాబు స్కాలర్‌షిప్‌తో విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించి, డాక్టర్ ముత్యాల గోవిందరాజులు నాయుడును కులాంతర వివాహం చేసుకున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, 1925లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి తొలి భారతీయ మహిళా అధ్యక్షురాలిగా నిలిచారని చెప్పారు. మహిళా విద్య, హక్కులు, ఓటుహక్కు, రాజకీయ భాగస్వామ్యానికి కృషి చేసిన మహోన్నత నాయకురాలు సరోజినీ నాయుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులై తొలి మహిళా గవర్నర్‌గా చరిత్ర సృష్టించారని తెలిపారు. "భారతకోకిల"గా ప్రసిద్ధి చెందిన ఆమె జీవితం నేటి మహిళలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేషుబాబు, విద్యార్థినులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, శివరామిరెడ్డి, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ 23 ఏళ్ల ప్రస్థానం.. ఆధునిక పోలీసింగ్‌కు ప్రతీక

-టీ-హబ్ లో మాజీ సీపి లకు సన్మానం




సైబరాబాద్ (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టి-హబ్ లో ప్రత్యేక స్మారక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాజీ డీజీపీ డాక్టర్ ఎం. మహేందర్ రెడ్డి, ఎస్.ప్రభాకర్ రెడ్డి ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సి.వి. ఆనంద్, వి.నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద ఏర్పడిన కమిషనరేట్ సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్‌తో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ప్రజా సాన్నిహిత్యం, పారదర్శకత, సైబర్ భద్రత బలోపేతం, పరిశ్రమలతో సమన్వయం ద్వారా సేవలు సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో 23 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించే స్లైడ్ షో ప్రదర్శించి, పూర్వ సీపీలను ఘనంగా సన్మానించారు.

# స్వామి దయానంద్ హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ నాంపల్లి లలిత కళా తోరణంలో ఘనంగానిర్వహించారు.

దయానంద్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కంచె రవి కుమార్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13 (లోకల్ గైడ్ ప్రతినిధి) స్వామి దయానంద్ హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ నాంపల్లి లలిత కళా తోరణంలో ఘనంగా నిర్వహించారు స్కూల్ ప్రిన్సిపాల్ కంచెరవికుమార్ చైర్మన్చంద్రశేఖర్ఘనంగానిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఈ స్కూల్ స్థాపించి నప్పుడు నుంచి ఈ 50 సంవత్సరాలలో స్కూల్ చైర్మన్ ప్రిన్సిపాల్ ఎంతో గొప్పగా అబివృద్ధి చేశారు నాణ్యమైన విద్య ను అందిస్తున్నారు ఇక్కడ చదువు కున్నారు ఎంతోమంది డాక్టర్స్ ఇంజిన్స్ అయ్యారు.అని కొనియాడారు.పిల్లలు అందరూ బాగా చదువుకొని పి ఇప్పుడూ టెక్నాజీపరంగా పోటీ ప్రపంచంతో పోటీ పడాలని చెప్పారు స్వామి దయానంద్ హై స్కూల్ 50 సంవత్సరాలు సెలబ్రేషన్స్ జరుపుకున్న సందర్భంగా వారి నా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అని చెప్పారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్ది విద్యార్థులను దీవెనలు అందించారు.అంతేకాకుండా విలువల్లో పాతుకుపోయి, భవిష్యత్తులోకి దూసుకెళ్లిండిఅని చెప్పారు.స్వామి దయానంద్ హై స్కూల్, కే ఆర్ కే టెక్నో స్కూల్ శ్రీ శాంతి నికేతన్ హై స్కూల్ అంబర్ పేట్ ప్రాంతంలో విద్యార్థులకు సేవలు అందిస్తోంది " చిన్నారుల ప్రతిభకు వేదికగా నాంపల్లి లలిత కళాథోరణం స్వామి దయానంద హై స్కూల్ అంబర్పేట బ్రాంచివారు అత్యంత ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించబడింది. ఈ వేడుక ద్వారా చిన్నారులలోని ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతతో పాటు వారు నేర్చుకున్న విద్యా నైపుణ్యాలు స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానిలో స్వామి దయానంద హై స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్ చైర్మన్ చంద్రశేఖర రావు. ఆయనతో పాటు పాఠశాల డైరెక్టర్స్ టీచర్స్ ఆఫీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ఆహ్వానిత అతిథులకు విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయ స్వాగతం పలకడంతో లలిత కళాథోరణం ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది.గణిత నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, కథనాలు సాంస్కృతిక అంశాలపై చక్కని ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతి చిన్నారి ధైర్యంగా వేదికపై ప్రదర్శన ఇవ్వడం ద్వారా పాఠశాలలో అమలవుతున్న సమగ్ర, కార్యకలాపాధారిత బోధనా విధానం స్పష్టంగాకనిపించింది. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులనుఅలరించాయి.విద్యార్థులు చెట్ల ప్రాధాన్యత, కాలుష్య నియంత్రణ, గ్రామీణ విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలపై చేసిన ప్రత్యేక ప్రదర్శనలు తల్లిదండ్రులు, అతిథుల ప్రశంసలు పొందాయి. సామాజిక బాధ్యతతో కూడిన అంశాలను చిన్నారులు చక్కగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ వివిధ దశలలో స్వామి దయానంద్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారుఈ సందర్భంగా స్వామి దయానంద స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్ చైర్మన్ మాట్లాడుతూ, పిల్లలను స్వతంత్రంగా ఆలోచించే, నేర్చుకునే విద్యార్థులుగా తీర్చిదిద్దడం నేటి విద్య ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లలు స్వయంగా అన్వేషించేందుకు, ఆలోచించేందుకు అవకాశం ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. ఇంటి నుంచి లభించే నిరంతర సహకారం, ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శనం కలిసినప్పుడే పిల్లలునైపుణ్యవంతులుగా, ఆత్మవిశ్వాసంతో కూడిన, స్వయం ఆధారిత వ్యక్తులుగా ఎదుగుతారనితెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. అంబర్పేట బ్రాంచ్ లో ఆనందకరమైన విద్యా వాతావరణం, సమన్వయం అంకితభావానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు దీపక్ రెడ్డి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పఠాన్ చేరు అసెంబ్లీ నియోజకవర్గం మున్సిపల్ ఫలితాలు

బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఐదు మున్సిపాలిటీల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మొత్తం ఫలితాలలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ), స్వతంత్ర అభ్యర్థులు కూడా గణనీయ స్థానాలు దక్కించుకున్నారు.మున్సిపాలిటీ వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి, "ఇస్నాపూర్ మున్సిపాలిటీ" (26 వార్డులు) బీఆర్ఎస్-12, కాంగ్రెస్-10 స్వతంత్రులు-4. "ఇంద్రేశం మున్సిపాలిటీ" (18 వార్డులు)బీఆర్ఎస్-9, కాంగ్రెస్-6, బీజేపీ-2, స్వతంత్రులు-1. "జిన్నారం మున్సిపాలిటీ"(20 వార్డులు), బీఆర్ఎస్-8, కాంగ్రెస్-6, బీజేపీ-4, స్వతంత్రులు-2. "గుమ్మడిదల మున్సిపాలిటీ"(22 వార్డులు) బీఆర్ఎస్-15, కాంగ్రెస్-4బీజేపీ-2, స్వతంత్రులు-1. "గడ్డపోతారం మున్సిపాలిటీ" (18 వార్డులు), బీఆర్ఎస్-14, కాంగ్రెస్-3, స్వతంత్రులు-1, ఈ ఫలితాలు పఠాన్ చేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన స్థానం ఉందని స్పష్టంగా చూపిస్తున్నాయి. ముఖ్యంగా గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలలో భారీ మెజార్టీ సాధించడం పార్టీ స్థాయిని మరింత బలపరిచింది. ఇస్నాపూర్, జిన్నారం మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ పూర్తి ఆధిక్యం సాధించలేకపోయింది. జిన్నారంలో బీజేపీ నాలుగు స్థానాలు గెలుచుకోవడం గమనార్హం. కొన్ని వార్డులలో స్వతంత్ర అభ్యర్థుల విజయం స్థానిక అసంతృప్తి లేదా వ్యక్తిగత ప్రభావాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా ఇస్నాపూర్‌లో ఒక వార్డులో కేవలం ఒక ఓటుతో విజయం సాధించడం ఎన్నికల పోటీ తీవ్రతను తెలియజేస్తోంది. మొత్తం మీద ఈ ఫలితాలు రాబోయే రాజకీయ సమీకరణా లకు సంకేతంగా భావిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగుతుందా లేదా ఇతర పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు వస్తాయా అన్నది ఆసక్తికరంగా మారింది.

## రాష్ట్రంలో 44,706 జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

-ప్రక్రియ పారదర్శకంగా, అర్హులందరికీ న్యాయం

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు అంశాలపై మంత్రి సచివాలయం లో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిఎం సిపిఆర్వో జి. మల్సూర్‌లతో సమీక్ష నిర్వహించారు. ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ముందుగా జి.ఓ.252 జారీ చేసి, జర్నలిస్టు సంఘాల సూచనలతో సవరణలు చేసి జి.ఓ.103ను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ సవరణలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా విభాగాలలో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు జారీ కానున్నాయి. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేల కార్డులు అదనంగా పెరిగినట్లు తెలిపారు. సర్క్యులేషన్ ఆధారంగా వివిధ పత్రికలు, పీరియాడికల్స్, న్యూస్ ఏజెన్సీలు, శాటిలైట్, జాతీయ ఛానళ్లు, లోకల్ కేబుల్, డిజిటల్ మీడియాకు కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర, జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ, మండల స్థాయిలో 28,650 కార్డులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. అక్రిడిటేషన్ జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు.

## పాలెం నోముల చందుపట్ల గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (లోకల్ గైడ్).నకిరేకల్ మండలం లోని పాలెం, నోముల, చందుపట్ల గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సమాఖ్య సంఘం భవనాల నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, సంఘాల బలోపేతం దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళా సంఘాలకు సకల సదుపాయాలతో కూడిన భవనాలు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు మరియు ఆదాయ వనరుల అభివృద్ధికి ఈ భవనాలు కేంద్రాలుగా మారనున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి మహిళల అభివృద్ధితోనే సాధ్యమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో మహిళా శక్తిని ప్రోత్సహించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ

చిట్యాల పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం.

కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ అందించిన చిట్యాల పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 13. (లోకల్ గైడ్).చిట్యాల మున్సిపాలిటి ను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించిన సందర్భంగా గెలుపొందిన మున్సిపాలిటీ కౌన్సిలర్లను , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చిట్యాల పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామనితెలిపారు.మున్సిపాలిటీలో ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల నిర్మాణం వంటి పనులను ప్రాధాన్యతగా చేపడతామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ అందించిన చిట్యాల పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నియోజకవర్గం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

బుద్వేల్ లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 13, ( లోకల్ గైడ్) : నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ బుద్వేల్ లోని న్యూ గ్రీన్ సిటీ కాలనీలో సుమారు రూ.49 లక్షలతో గ్రీన్ సిటీ బస్సు స్టాండ్ నుంచి శ్రీ కృష్ణాకాలనీ మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు, రూ 138 లక్షలతో అల్వాన్స్ నుంచి మోహన్ ప్రియా అపార్ట్మెంట్స్ వరకు, రూ. 15.20 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక నాయకులు, అధికారులతో కలసి సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నమని తెలిపారు. నియోజకవర్గంలో ఏ కాలనీల్లో అయినా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. జీ హెచ్ ఎం సి అధికారులతో చర్చించి ఆయా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా అభివృద్ధి చేసితిరుతానన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులకు పనులు జరుగుతున్నపుడు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డేవిడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, పలుగుచెర్వు మహేష్, జాన్ పాల్, పంబాల రాజు, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.



## నారాయణపేట బల్దియా బిజెపి కైవసం

24 వార్డుల్లో బిజెపి 11,కాంగ్రెస్ 7,బి ఆర్ ఎస్ 2,ఎం ఐ ఎం 2,స్వతంత్రు లు వార్డుల్లో గెలుపు



నారాయణపేట ఫిబ్రవరి 13లోకల్ గైడ్:( పతిష్టాత్మమైన నారాయణపేట మున్సిపాలిటీలో కమలం వికసించింది.మొదటి నుంచి పట్టు ఉన్న కమలం పార్టీ ఈ సారి తిరిగి పట్టుబిగించి బల్దియా పై జెండా ఎగురవేసింది.మున్సిపాలిటీ లోని 24 వార్డుల్లో మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా 11 వార్డులను బిజెపి గెలుచుకుంది.కాగా బిజెపి రెబల్ అభ్యర్థి 10 వార్డులో విజయం సాధించి సత్తా చాటుకున్నారు.ముందే రెబల్ గా విజయం సాధించిన బీజేపీకి కట్టుబడి ఉంటానని ప్రకటించారు.దాంతో బిజెపి సగం సీట్లు సాధించిందని చెప్పచ్చు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ సారి మున్సిపాలిటీ పై జెండా ఎగురవేయాలని చూసినా కాంగ్రెస్ కేవలం 7 వార్డులకే పరిమితం కావాల్సివచ్చింది.బి ఆర్ ఎస్ గతంలో మున్సిపాలిటీలో అధికారంలో ఉన్నా ఈ సారి కేవలం 2 వార్డులకే పరిమితం అయింది.అలాగే ఏం ఐ ఎం 2వార్డులను గెలుచుకుని బలాన్ని పదిలం చేసుకుంది.కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వక పోవడంతో భాగ్యవతి మల్లేష్ జాగృతి ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసి విజయం సాధించి కాంగ్రెస్ ను దెబ్బ కొట్టింది.మొత్తానికి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా స్థానికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా మున్సిపాలిటీలో ఆ పార్టీ అధికారానికి దూరం కావాల్సి వస్తున్నది.కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టాలంటే ఇద్దరు స్వతంత్రులు,ఇద్దరు ఎం ఐ ఎం సభ్యులు మద్దతు ఇచ్చిన 11 మంది సభ్యుల బలం చేకూరుతుంది.అయినప్పటికీ ఎమ్మెల్యే ఓటు వేసినా మ్యాజిక్ ఫిగర్ 12 అవుతుంది.ఇంకా ఒక ఓటు అవసరం పడుతుంది.కానీ బిజెపికి స్వతంత్ర సభ్యుల మద్దతు లేకున్నా ఎంపీ,ఎమ్మెల్సీల ఓట్లు ఉండడంతో బిజెపి సునాయాసంగా చైర్మెన్ పదవిని దక్కించుకుంది.అంతేకాకుండా ఇద్దరు బి ఆర్ ఎస్ సభ్యుల మద్దతు బీజేపీకే లభిస్తుంది.దాంతో నారాయణపేట బల్దియా పై బిజెపి జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది.

### గెలిచిన కౌన్సిలర్లు వీరే...

నారాయణపేట మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు ప్రకటించారు.1వ వార్డు ఎస్.సత్య రఘుపాల్(బిజెపి):2వ వార్డు కోణంగేరి సౌజన్య(బిజెపి),3వ వార్డు కాకర్ల నారాయణమ్మ (బి ఆర్ ఎస్),4వ వార్డు కొండా శ్వేత సత్యయాదవ్(బిజెపి):5వ వార్డు వై.రాఘవేంద్ర (బిజెపి),6వవార్డు ఎన్.మంజుల జి ఆర్ రెడ్డి(బిజెపి),7వ వార్డు భరత్ (బి ఆర్ ఎస్),8వ వార్డు కే.సత్యం (కాంగ్రెస్):9వ వార్డు యు.మహేష్(కాంగ్రెస్):10 వ వార్డు బి.జయశ్రీ(స్వతంత్ర):11వ వార్డు భాగ్యవతి(ఫార్వర్డ్ బ్లాక్),12వ వార్డు ఆపిరెడ్డిపల్లి రాము(బిజెపి),13వ వార్డు పల్లెగేరి లక్ష్మప్ప(బిజెపి),14 వ వార్డు ఎల్.అరుణ (కాంగ్రెస్):15వ వార్డు బండి రాజేశ్వరి(కాంగ్రెస్),16వ వార్డు కే.అంబికా శ్రీనివాస్(బిజెపి):17 వ వార్డు కే.కల్పన రఘు(బిజెపి),18 వ వార్డు జి.రవితేజ(కాంగ్రెస్),19 వ వార్డు బి.నాగమ్మ(బిజెపి):20 వ వార్డు శ్వేత(కాంగ్రెస్),21 వ వార్డు కే.ప్రభాకర్(బిజెపి),22 వ వార్డు రాజేష్ ఘూట్(కాంగ్రెస్),23 వ వార్డు తాకి చాంద్(ఎం ఐ ఎం),24 వ వార్డు మహ్మద్ తాకి (ఎం ఐ ఎం) గెలుపొందారు.

# ముున్సిపల్ లో బి ఆర్ ఎస్ దే పై చేయి



గద్వాల, లోకల్ గైడ్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ పరిధిలోని 77 వార్డులకు జరిగిన ఎన్నికలు సజావుగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 30 మంది గెలుపొంది పైచేయిని సాధించారు. అధికార పార్టీ అయిన కాంగ్రెస్ నుండి 29 మంది అభ్యర్థులు గెలుపొందారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మున్సిపాలిటీ పరిధిలో 13 మంది, అల్లంపూర్ 5, వడ్డేపల్లి ఒకటి టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. గద్వాల మున్సిపాలిటీ పరిధిలో 11 మంది టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థుల కంటే టిఆర్ఎస్ అభ్యర్థులు ఒకరు ఎక్కువగా గెలుపొందారు. అనూహ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఫార్వర్డ్ బ్లాక్ నుండి ఎనిమిది మంది అభ్యర్థులు గెలుపొందడం విశేషం. ఇక బిజెపి విషయానికొస్తే అల్లంపూర్ నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీ పరిధిలో ఒక్కరు గెలుపొందలేదు. గద్వాల మున్సిపాలిటీ పరిధిలో ఏడు స్థానాలను కైవసం.

### చైర్మన్ పీఠంపై ఉత్కంఠత....

గద్వాల మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఉత్కంఠత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నుండి 16, టిఆర్ఎస్ నుండి 11, బిజెపి నుండి ఏడు, ఇండిపెండెంట్లు ఇద్దరు, ఈ అమ్మాయి ఏం పార్టీ నుండి ఒకరు గెలుపొందారు. టిఆర్ఎస్ బిజెపి ఇండిపెండెంట్ ఎంఐఎం పార్టీలు ఒకటైతే చైర్మన్ పీఠం డిఆర్ఎస్ కే దక్కి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ ఇండిపెండెంట్ ఎంఐఎం పార్టీలు ఒకటైతే కాంగ్రెస్ కు చైర్మన్ పీఠం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చైర్మన్ పీఠాన్ని ఎవరు అధిరోహిస్తారనే విషయంపై పట్టణ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధికి పూర్తి సహకారం

–సైబరాబాద్ తొలి మున్సిపల్ కమిషనర్ జి.సృజన హామీ



సైబరాబాద్, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు సైబరాబాద్ మున్సిపల్ తొలి కమిషనర్ జి.సృజన ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి, కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి, లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్, ముఖిద్ కలిసి పాల్గొన్నారు. ఈ భేటీలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, రోడ్లు, కాల్వలు, వీధి దీపాలు, పార్కులు వంటి అంశాలపై చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ శాఖ చురుకైన చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ జి. సృజన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పరిపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ సానుకూల స్పందన ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ, పార్టీ ప్రతినిధుల సమన్వయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధికి దిశానిర్దేశం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చనుందని పార్టీ నాయకులు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న పేద విద్యార్థులను చదువుకు చాలా దగ్గరగా చేయాలి

వారిని మంచి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలి

గెజిటెడ్ లెక్చరర్ సంఘం 20 26 క్యాలెండర్ ఆవిష్కరణ.

డి ఐ ఈ ఓ దస్రు నాయక్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 13. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కమిటీ యొక్క 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రూ నాయక్ ప్రధానాచార్యుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ ధన్ రాజ్ ల సమక్షంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రూ నాయక్ నూతనంగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా కఠినమైన పరీక్షా విధానంలో మెరిట్లో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ గా మన జిల్లాకు కెటాయించబడిన నూతన జూనియర్ లెక్చరర్ లను అభినందిస్తూ హార్ధిక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ మాట్లాడుతూ మీరు, మీ సంఘం ద్వారా మన ఇంటర్మీడియట్ విద్యను, ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే పేద విద్యార్థులను చదువుకు చాలా దగ్గర చేసి, వారి జీవితంలో మంచి విజ్ఞానవంతమైనటువంటి పాత్రలో ఉంచేందులకు మీరు తగిన కృషి చేయాలని కోరారు.అదేవిధంగా ధన్ రాజ్ మాట్లాడుతూ.. మీ చక్కని బోధన ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి ఎల్ ఏ టి జిల్లా గౌరవాధ్యక్షుడు మరియు రాష్ట్ర అడ్వైజరీ కమిటీ మెంబర్ అయిన దాసరి శ్రీరాములు మాట్లాడుతూ నూతన అధ్యాపకుల సంక్షేమానికి సంఘం తగిన కృషి చేస్తుందని తెలిపారు.జిల్లా అధ్యక్షులు జిల్లా రమేష్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు కోశాధికారి ఎన్ కాశయ్య అలాగే కార్యవర్గ సభ్యులు శివకుమార్ , హిమబిందు ,బ్రాహ్మాచారి , శివ నాయక్ ,ఉమా శేఖర్ రెడ్డి , ప్రత్యూష , మహేష్ , ఇట్టి ఆవిష్కరణ సమావేశానికి హాజరయ్యి, అవిష్కరణను విజయవంతం చేశారు.

## మున్సిపల్ చైర్మన్, మేయర్ ఎన్నికలలో ఎక్స్‌ఆఫిషియో ఓట్లు కీలకం




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో మున్సిపల్ ఫలితాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటాపోటీగా వచ్చిన చోట్ల చైర్మన్, మేయర్ ఎన్నికలలో ఎక్స్‌ఆఫిషియో సభ్యుల ఓట్లు నిర్ణయాత్మకంగా మారనున్నా యి. ముఖ్యంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల ఓట్లు సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశముంద ని అధికారులు పేర్కొంటున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ల సంఖ్య సమానంగా ఉన్న లేదా తక్కువ మెజార్టీతో గెలిచిన పట్టణాలలో ఎక్స్ ఆఫిషియో సభ్యులుగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల ఓట్లు చైర్మన్, మేయర్ ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎవరికి ఎక్కడ ఓటు హక్కు ఉంటుంది? రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు రాష్ట్రంలో ఎక్కడైనా తమ ఓటు వినియోగించుకునే అవకాశాన్ని ఎంచుకోవచ్చు. లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు మాత్రం తమ నియోజకవర్గ పరిధిలోని ఏదో ఒక మున్సిపాలిటీలో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనల వల్ల కొన్ని మున్సిపాలిటీలలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. ముఖ్యంగా స్పష్టమైన మెజార్టీ లేని చోట్ల, ఎక్స్‌ఆఫిషియో ఓట్ల కోసం ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా కదలికలు చేపట్టే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయంగా ఆసక్తికర పరిస్థితి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రికోణ పోటీ నెలకొన్న మున్సిపాలిటీలలో ప్రతి ఓటు విలువ పెరిగింది. కౌన్సిలర్ల మద్దతు సమానంగా ఉన్న చోట్ల ఎమ్మెల్యేలు, ఎంపీల ఓట్లు తుది ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. దీంతో చైర్మన్, మేయర్ ఎన్నికలపై రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ ఆసక్తి పెరిగింది. పార్టీలు తమకు అనుకూలంగా ఎక్స్‌ఆఫిషియో ఓట్లను సమీకరించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. మొత్తంగా, మున్సిపల్ ఫలితాల అనంతరం జరిగే చైర్మన్, మేయర్ ఎన్నికలు కేవలం స్థానిక స్థాయిలో కాకుండా రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది.

## షాద్ నగర్ నీయోజకవర్గ మున్సిపల్ ఎన్నికల్లో 27 వార్డులో ఘన విజయం సాధించిన మురాలి మోహన్

వార్డు ఇంచార్జి గా గెలుపే లక్ష్యంగా దుసుకెళ్లిన ఆల్వాల్ గ్రామ సర్పంచ్. మాజీ ఎంపీటీసీ. లంకల సురేష్ రెడ్డి



లోకల్ గైడ్: కేశంపేట:షాద్ నగర్ నియోజకవర్గ మున్సిపల్ ఎన్నికలు వెలువడిన షాద్ నగర్ మున్సిపాలిటీ లో 27 వ వార్డు లో ఎలక్షన్స్ ఇంచార్జ్ గా లంకల సురేష్ రెడ్డి అన్ని శాయ శక్తులతో కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థి మురళీ మోహన్ ను గెలిపించారు.లంకల సురేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నా మీద నమ్మకం తో ఒక బద్యత అప్పుజెప్పినా తరువాత ముందుండి పార్టీ కోసం పని చేస్తా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ అభ్యర్థి మురళి మోహన్. సురేష్. మత్తుంకర్ అఖిల్. వెంకటేష్. రాజు. ఆల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సామాన్య భక్తుల సౌకర్యమే ప్రధమం మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పెఎ ప్రెస్ మీట్



కాజీపేట,హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ మహా నగరంలో దక్షిణ కాశీగా ప్రసిద్దిగాంచిన శ్రీ మెట్టుగుట్ట పై నేటి నుండి ఈ నెల 21 వరకు నిర్వహించబోయే శ్రీ మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల విషయమై మెట్టుగుట్ట ఆలయ ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. సత్యనారాయణ, ఫెస్టివల్ ఆఫీసర్ ఎన్. కవితల



ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, కాజీపేట ఎసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, ఎస్ఐ లు రాజా బాబు, రాజు కుమార్, రామ్ మోహన్ ల సమక్షంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, దేవాదాయ శాఖ వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఉత్సవ కమిటీ సభ్యులు చైర్మెన్ గా పైడిపాల రఘుచందర్, ధర్మకర్తలుగా బోగి కేదారి, బైరి రాజు, దండిగం శ్రీనివాస్, రోడ్డ దయాకర్, వస్కుల ఉమ, మాడిశెట్టి జ్ఞానేశ్వరి లను నియమించినట్లు వెల్లడించారు. ఉత్సవాల ఏర్పాట్ల విషయమై కార్యనిర్వహణాధికారి ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ సామాన్య భక్తుల సౌకర్యార్థం ఆర్జిత సేవల ద్వారా గర్భాలయంలో నిర్వహించే శ్రీ స్వామి వారి అభిషేకాలు రద్దు చేయడమైనదని, అభిషేక మండపంలో సామూహిక అభిషేకాలు(రూ.200/-) యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలకు రెండు విడతలలో (ఉదయం నుండి 9 గంటల వరకు, సాయంత్రం 3 నుండి 5 వరకు) కేటాయించిన సమయం ప్రకారం స్వామి వారి దర్శనం చేసుకోవాల్సిందిగా దాతలు గమనించి సహకరించగలరని కోరారు. శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు, క్యూ లైన్లలో వేచి ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా త్రాగు నీరు, మజ్జిగ వితరణ, మధ్యాహ్నం మాడిశెట్టి రాజేష్ జ్ఞానేశ్వరి దంపతులచే అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశా మని, సాయంత్రం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార వితరణ చేయబడునని వివరించారు. ఈ విలేఖరుల సమావేశంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ రఘుచందర్, ధర్మకర్తలు బోగి కేదారి, బైరి రాజు, దండిగం శ్రీనివాస్, రోడ్డ దయాకర్, వస్కుల ఉమ, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సెంటర్ వద్ద జర్నలిస్టుల ధర్నా ఆందోళన



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:కనీస సౌకర్యాలు లేవని సమాచార సేకరణకు సమాచారం పంపడానికి ఏర్పాటు చేయలేదని జర్నలిస్టుల ధర్నా అధికారుల వైఖరి పై వ్యతిరేకంగా నినాదాలు రిటర్నింగ్ ఆఫీసర్ రావాలని నినాదాలు పోలింగ్ నాడు కూడా కామారెడ్డి జిల్లాలో జర్నెట్లకు పాసులు ఇవ్వలేదని నినాదాలు కౌంటింగ్ సెంటర్ వద్ద కనీస సౌకర్యాలు లేవని నిరసన నినాదాలుడిపిఆర్ఓ వైఖరి పై నిరసనలు నినాదాలు కనీస సౌకర్యాలు ఎల్ఇడి సౌకర్యం సమాచార సేకరణకు సమాచారం పంపడానికి ఏలాంటి సౌకర్యాలు ఏర్పాట్లు చేయలేదని నిరసనలువార్త సేకరణకు పంపడానికి ఏర్పాటు చేయలేదని నిరసనలు జర్నలిస్టులు నిరసన నినాదాలు కనీసం వాటర్ సౌకర్యం లేదని నిరసనలు అధికారుల పోలీసుల వైఖరిపై నిరసనలు నినాదాలుఅన్ని కలిపి జర్నలిస్టుల యూనియన్లు కలిపి ధర్నా నిరసననిరసన బైఠాయింపులు చేపట్టారు అన్ని జర్నలిస్టుల సంఘాల నాయకులు రజినీకాంత్ ముధం వెంకటిపి శ్రీనివాస్ మోసర్ల శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల చారి అంజి భాస్కర్ దశ గౌడ్ సునీల్ సిద్ధిరాములు సాయిలు రాములు వెంకటేష్ ఇంజమూరి వెంకటి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు విజయానంద్ చారి ప్రవీణ్ గౌడ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఆదర్శ పాఠశాల!

- అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, తరగతి గదులు.
- నాణ్యతలేని మిడ్ డే మీల్స్.
- సమన్వయంలేమితో పాఠశాల సిబ్బంది!
- ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ బృందం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల పూర్తిగా సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశానుసారం సెంట్రల్ మోడల్ స్కూల్ బృందం రవికుమార్, రాజేష్...పాఠశాలను సందర్శించి, పలు రికార్డులు, తరగతి గదులు, మరుగుదొడ్లు వంటి వాటిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సహకారాన్ని అందిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. వ్యక్తిగత విషయాలకు పోకుండా అందరు కలిసికట్టుగా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వడ్డించిన భోజనాన్ని ముందు ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలన్నారు. ఈ మేరకు ఆదర్శ పాఠశాలల్లో ఉన్న సమస్యలను ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేస్తామని తెలిపారు.

## విద్యార్థుల పాలిట యమపాశం!

- గోడకు వేలాడుతున్న ఇనుప రేకు.
- కళ్ళముందే ప్రమాదం ఉన్న పట్టించుకోని వైనం.
- పలుమార్లు ప్రమాదానికి గురైనట్లు..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి ఆదర్శ పాఠశాల-కళాశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల ఓ ఇనుప రేకు యమపాశంగా మారింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఛాంబర్ కు ఎదురుగా టాయిలెట్స్ కు వెళ్లే దారిలో గోడకు ఇనుప రేకు వేలాడుతుంది.ఇదే దారి గుండా విద్యార్థులు టాయిలెట్స్ కు అని అనేక సందర్భాలలో వెళుతూ ఉంటారు. ఆదమర్చి అజాగ్రత్తగా వెళితే గనక గొంతు తెగే ప్రమాదం పొంచి ఉంది. గతంలో కొంతమంది విద్యార్థులు ఈ ప్రమాదం బారిన పడినట్లు పలువురు విద్యార్థులు ఆరోపించారు.ఇందుకు సంబంధించి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రమాదపు రేకును తొలగించి తమ ప్రాణాలు కాపాడాలని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బందినీ వేడుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు మంచి ఫలితాలు వచ్చాయి

అధికారాన్ని అడ్డం పెట్టుకొని గెలిచింది గెలుపే కాదు

గులాబీ సైనికులు విరోచితంగా పోరాడారువచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

అన్ని డివిజన్ లను భారాస గెలుచుకుంటుందిశేరిలింగంపల్లి యువనాయకులు, భారాస సీనియర్ నేత ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితానలు సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. భారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా.. అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## హ్యాట్రిక్ కౌన్సిలర్ ను ఓడగొట్టిన యువ నాయకుడు

- 27 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లప్ప గెలుపు.
- అన్నీ తానై నడించిన యువ సర్పంచ్ రాథోడ్.



లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యువ నాయకుడు ఎల్లప్ప 27 ఓట్ల మెజార్టీతో ఇండిపెండెంట్ అభ్యర్థిపై విజయం సాధించారు. పట్టణంలోని 15వ వార్డు బిఆర్ఎస్ హ్యాట్రిక్ కౌన్సిలర్ అభ్యర్థి శోభారాణికి ధీటుగా ప్రజలతో మమేకమై విక్టరీ సాధించారు. ఇదిలా ఉంటే, ఎన్నికల ప్రచారంలో 15వ వార్డు ఇన్చార్జిగా ఓంలనాయక్ తాండ యువ సర్పంచ్ సుమిత్ర రాథోడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో అన్ని తానై వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వింటూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామంటూ వార్డు ప్రజలకు వినయ పూర్వక సమాధానంతో ముందుకెళ్లి ఎల్లప్ప గెలుపులో కీలకపాత్ర పోషించారు.శుక్రవారం విడుదలైన ఎన్నికల ఫలితాల్లో ఎల్లప్ప విజయం సాధించారు.ఆయన గెలుపుకోసం కాంగ్రెస్ పార్టీ తరుపున ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఇచ్చిన మాటను నెరవేర్చుందుకు ఉదయం, సాయంత్రం కష్టపడ్డారు. అన్నీ తానై ముందుండి, పార్టీ నేతల సమన్వయంతో పనిచేశారు. సొంతంగా ప్రచారం చేసి పార్టీ అభ్యర్థి విజయానికి విశేష కృషి చేశారు.

## హాట్రిక్ కౌన్సిలర్ గా నీరజ బాల్ రెడ్డి.

- 12వ వార్డులో బిజెపి అభ్యర్థిపై 424 ఓట్లతో పట్లోళ్ల విక్టరీ.



లోకల్ గైడ్/తాండూరు: పట్టణంలోని సాయిపూర్ 12వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు.మొదటి, రెండో సారి బీఆర్ఎస్ కౌన్సిలర్గా పనిచేసిన ఆమెకు కాంగ్రెస్ పార్టీ హాట్రిక్ విజయాన్ని అందించింది. శుక్రవారం వెలువడిన ఫలితాలలో పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి బీజేపీ అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో భారీ ఉత్కంఠను రేకెత్తించిన చివరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది.కాగా బీజేపీ అభ్యర్థి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ పట్లోళ్ల నీరజా గెలుపును ఆపలేకపోయారు. ఓట్ల లెక్కింపులో పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి బీజేపీపై 424 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి మూడో సారి కౌన్సిలర్గా హాట్రిక్ కొట్టారు.

## ఊహించినట్లే స్వరూప గెలుపు.

- 27వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిపై 283 ఓట్లతో భారీ విజయం.



లోకల్ గైడ్/ తాండూర్: ఎన్నికలకు ముందు అందరూ ఏదైతే ఊహించారో... ఊహించినట్లుగానే 27వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప మల్లేశం అద్భుత విజయం సాధించారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య జరిగిన హోరా హోరి పోటీలో బిఆర్ఎస్ అభ్యర్థిపై 283 ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు.కాగా ఎన్నికల ప్రచారంలో స్వరూప గెలుపే లక్ష్యంగా వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనుకున్నట్లుగా వార్డు ప్రజల అండతో బంపర్ మెజార్టీ సాధించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గిఫ్ట్ ఇచ్చారు. ఇదిలా ఉంటే అధిష్టానం, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశిస్తే, చైర్మన్ రేసులో ఉంటానని ఉప్పరి స్వరూప, మల్లేశం ఆశ భావం వ్యక్తం చేశారు.

## ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్‌దే..



(ఖమ్మం: లోకల్ గైడ్)రెండేళ్ల పాలనపై ఇది స్పష్టమైన ప్రజాతీర్పురికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు-మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పందనగౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం.తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ఇందిరమ్మ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు.పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్ మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, పంచాయితీ ఎన్నికలు ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ విజయం కొనసాగింది.గ్రామీణ ప్రాంతాలే కాదు, పట్టణ ప్రజలు కూడా ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారని మున్సిపల్ ఫలితాలు రుజువు చేశాయి.ఈ ఎన్నికలు రెండేళ్ల ప్రభుత్వ పనితీరుకు రిఫరెండమ్ అని నేను వ్యక్తిగతంగా ముందుగానే ప్రకటించాను ఫలితాలు కూడా అదేవిధంగా ఉన్నాయి.పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం.కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రతిపక్షాల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు.ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వ పక్షాన నిలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచారు.ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంపై అపార విశ్వాసం ఉంచి రికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన తెలంగాణ ప్రజానీకానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలోనూ ఇదే ప్రజాతీర్పు పునరావృతమవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఆహ్లాదకర వాతావరణంలో బాడీ బిల్డింగ్ పోటీలు........ఛాంపియన్ గా లక్ష్మణ్...




బెల్లంపల్లి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్కై జిమ్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి కళావేదికలో గురువారం రాత్రి సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు.ఉమ్మడి ఆదిలాబాద్,ఉమ్మడి కరీంనగర్,ఉమ్మడి ఖమ్మం,ఉమ్మడి వరంగల్ స్థాయిలో నిర్వహించిన ఈ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఛాంపియన్ గా గుండం లక్ష్మణ్ (స్కైజిమ్ బెల్లంపల్లి)టైటిల్ సాధించారు.జూనియర్ ఛాంపియన్ గా కొలిపాక నితీష్ (సిసిసి),బెల్లంపల్లి ఛాంపియన్ గా లక్ష్మణ్ టైటిల్ సాధించారు.50కిలోల విభాగంలో మునీష్,55కిలోల విభాగంలో అనిల్,60కిలోల విభాగంలో ఎం వెంకటేష్,65కిలోల విభాగంలో జి లక్ష్మణ్,70కిలోల విభాగంలో శిశిరుత్,75కిలోల విభాగంలో ముజామ్మి ఖాన్,80కిలోల విభాగంలో ఎన్ వెంకటేష్,85ప్లస్ విభాగంలో ఎండి సోయబ్ గెలుపొందారు.దాదాపు100 మంది బాడీ బిల్డర్లు ఈ పోటీలో పాల్గొన్నారు.న్యాయ నిర్ణేతలుగా మిస్టర్ ఇండియా రాజు,ఓరం సురేష్,నాగమల్లేశ్వరరావు,ఇంతియాజ్,శ్రీనివాస్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మాజీ అడిషనల్ ఎస్పి రవికుమార్,జిమ్ నిర్వాహకులు పి సదానందం,జె చంద్రశేఖర్,జె మురహరి రావు వెంకటేశ్వర్లు,గిరిప్రసాద్,కుప్పిరాల విజయ్,మోబిన్ ఖాన్,జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



(ఖమ్మం లోకల్ గైడ్)ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ఖమ్మం, జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు మరియు సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి

లబ్ధిదారులు బోడ అనసూయ బోడ భీమయ్యకు సన్మానం



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయడం జరిగింది. గ్రామానికి చెందిన బోడా అనసూయ బోడ భీమయ్యకు తొలి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజురవడం జరిగింది. సకాలంలో గృహ నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేసుకోవడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ లబ్ధిదారులను సన్మానించడం జరిగింది. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇల్లు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకమర్రి రాజగోపాల్ రెడ్డి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి వాసవా చారి మరియు వార్డు సభ్యులు సత్యనారాయణ, పవన్ కుమార్ ,సంతోష్ కుమార్ గౌడ్ ,హరీశ్వర్, శేఖర్ జంగయ్య, రాము, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డుల ఫలితాలు.

లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :1 వ వార్డు కాంగ్రెస్ గడ్డమీది మహేష్2 వ వార్డు కాంగ్రెస్ మోతి లాల్ 3 వ వార్డు ఇండిపెండెంట్ బబ్లూ 4 వ వార్డు కాంగ్రెస్ షేక్ జావేద్5 వ వార్డు కాంగ్రెస్ తహసీన్ హుస్నీసా6 వ వార్డు కాంగ్రెస్ నిట్టు గంగాధర్7 వ వార్డు బీఆర్ఎస్ ఫరిన్ కుతున్8 వ వార్డు బీజేపీ శ్రీధర్ రెడ్డి 9 వ వార్డు బీజేపీ నరేందర్ రెడ్డి 10 వ వార్డు బీజేపీ కాసర్ల మాధవి11 వ వార్డు బీజేపీ కాసర్ల రాణి 12 వ వార్డు బిఆర్ఎస్ కాసర్ల గోదావరి13 వ వార్డు కాంగ్రెస్ కొత్తపల్లి లలిత14 వ వార్డు కాంగ్రెస్ రాంశెట్టి హర్షిత 15 వ వార్డు కాంగ్రెస్ సూరోజు వనిత16 వ వార్డు బీజేపీ యాడారం ప్రియాంక17 వ వార్డు బీఆర్ఎస్ లోలపు శ్రీనివాస్18 వ వార్డు బిఆర్ఎస్ మీర్జా అఫిజ్ బెగ్ 19 వ వార్డు బీజేపీ భాను ప్రకాష్ 20 వ వార్డు కాంగ్రెస్ కళ్ళెం సావిత్రి.21 వ వార్డు కాంగ్రెస్ తాటి లావణ్య ప్రసాద్22 వ వార్డు కాంగ్రెస్ అఫిజ్ సుల్తానా23 వ వార్డు కాంగ్రెస్ సుల్తానా బేగం 24 వ వార్డు కాంగ్రెస్ అబ్దుల్ వాజిద్ 25 వ వార్డు బీజేపీ డాకి అరవింద్ రాజ్26 వ వార్డు బీజేపీ గంట మధు27 వ వార్డు బిఆర్ఎస్ గోపు బలమని 28 వ వార్డు బీఆర్ఎస్ మామిండ్ల లక్ష్మణ్29 వ వార్డు కాంగ్రెస్ ఎండి అంజద్ 30 వ వార్డు కాంగ్రెస్ ఫయీమ్ ఫాతిమా 31 వ వార్డు బీఆర్ఎస్ సయ్యద్ ఎజాజ్ హుస్సేన్ 32 వ వార్డు కాంగ్రెస్ గ్యార అఖిల33 వ వార్డు బీజేపీ కుంట లక్ష్మా రెడ్డి34 వ వార్డు బీజేపీ గాండ్ల సుజిత35 వ వార్డు బీజేపీ బోజన్నగారి వినోద.36 వ వార్డు బీజేపీ రాహుల్ గౌడ్37 వ వార్డు బీఆర్ఎస్ ఆర్కల ప్రభాకర్ యాదవ్ 38 వ వార్డు ఇండిపెండెంట్ ఇప్ప ఉమా రాణి.39 వ వార్డు బీజేపీ మోటూరి శ్రీకాంత్40 వ వార్డు ఇండిపెండెంట్ సాహెబ్ నాగమణి.41 వ వార్డు కాంగ్రెస్ కాళ్ళ రాజమణి.42 వ వార్డు బీజేపీ పండ్ల శ్వేత43 వ వార్డు బీజేపీ తోట వంశీ కృష్ణ44 వ వార్డు బీజేపీ ప్రీతి జైన్46 వ వార్డు బీఆర్ఎస్ గరిగంటి లక్ష్మీ నారాయణ.47 వ వార్డు బిఆర్ఎస్ గరిగంటి స్వప్న.48 వ వార్డు కాంగ్రెస్ ఫిరోజ్ సుల్తానా.49 వ వార్డు కాంగ్రెస్ మహమ్మద్ ఇసాక్.మొత్తం వార్డులు : 49.19 కాంగ్రెస్16 బీజేపీ 11 బిఆర్ఎస్ 03 ఇతరులు.

## శక్తి స్వరూపుడు శివాజీ మహారాజ్ శివాజీస్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

డాక్టర్ :శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీ

ప్రతి గ్రామంలో హైందవ చైతన్యం రావాలి

డాక్టర్: బాస్కర యోగి హిందూ ధర్మాన్ని రక్షించిన మహానీయుడుఛత్రపతి శివాజీ

బిజెపి రాష్ట్ర నాయకులు విగ్రహ దాత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొందుర్గు మండలం ఉత్తరాస్ పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీ గారు, కవి రచయత డాక్టర్ : బాస్కర్ యోగిగారు బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.స్వామీజీ చేతుల మీదుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరించడం జరిగింది.స్వామీజీ గారు మాట్లాడుతూఛత్రపతి శివాజీ ఒక వ్యక్తి కాదు శక్తి స్వరూపుడు అని అన్నారు.శివాజీ స్ఫూర్తి తో యువత ముందుకు సాగాలని అన్నారు.అయన ఆశయాలను ప్రతి గ్రామ గ్రామాన తీసుకెళ్లాలని అన్నారు.బాస్కర్ యోగి గారు మాట్లాడుతూ ఉత్తరాస్ పల్లిలో వచ్చినట్టు ప్రతి గ్రామంలో హైందవ చైతన్యం రావాలని అన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూహిందూ ధర్మాన్ని రక్షించిన మహానీయులు ఛత్రపతి శివాజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పోజు విజయ్ బాస్కర్ గురుస్వామి భూపాల చారి, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, శివాజీ యూత్ సభ్యులు, గ్రామస్థులు మరియు ఇతర గ్రామాల నుండి పెద్ద ఎత్తున యువత, మహిళలు పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేడు ఉదయం10గంటల నుండి12గంటల వరకు 33కెవి కన్నెపల్లి,33ఖఎ శివాలయం ఫీడర్ పై మెయింటెనెన్స్ పనులు ఉండటం వలన విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఆపరేషన్స్ బెల్లంపల్లి డివిజనల్ ఇంజనీర్ ఎ రాజేషం తెలిపారు.జనకాపూర్,భీమిని,కన్నెపల్లి,నాయకంపేట్,లక్ష్మీపూర్,నెన్నెల సబ్ స్టేషన్,శివాలయం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని,అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని ఆయన కోరారు.

## నన్ను భారీ మెజారిటీతో గెలిపించినందుకు ఆశీర్వదించినందుకు 20 వార్డుప్రజలకు రుణపడి ఉంటా

20 కౌన్సిలర్ గా జైదుపల్లి విజయ లక్ష్మి

- 20వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిపై 456 ఓట్లతో జైదుపల్లి విజయలక్ష్మి




లోకల్ గైడ్,: వికారాబాద్: వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, అనంతగిరిపల్లి, 20వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి విజయలక్ష్మి విజయం సాధించారు.మొదటి, రెండో సారి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్గా పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీ విజయ లక్ష్మి విజయాన్ని అందించింది. శుక్రవారం వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో భారీ ఉత్కంఠను రేకెత్తించిన చివరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. గెలుపును ఆపలేకపోయారు. ఓట్ల లెక్కింపులో జైదుపల్లి విజయ లక్ష్మి, బిఆర్ఎస్ బీజేపీపై 456 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో రెండు సారి కౌన్సిలర్గా అయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నన్ను గెలిపించినందుకు పేరుపేరునా నా వాడు సభ్యులకు నేను రుణపడి ఉంటాను అని జెరుపల్లిలక్ష్మి, మురళి అన్నారు.

## నారాయణపేట లో బిజెపి సంబరాలు






నారాయణపేట ఫిబ్రవరి 13:లోకల్ గైడ్,: నారాయణపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల బిజెపి శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 11 వార్డులను బిజెపి అభ్యర్థులనుగెలిపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. బిజెపి నీ ఆదరించి గెలిపించి నందుకు పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ బిజెపి విజయం సాధించడం పట్ల ప్రజలకు మిఠాయిలు తినిపించారు.ఇది బిజెపి సంకల్ప విజయమని అన్నారు.బిజెపిని ఆదరించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జోరు



(ఖమ్మం: లోకల్ గైడ్ )డీసీసీ కార్యాలయంలో సంబరాలుముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్,కిలారి వెంకటరమణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాపాలన గావిస్తూ అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా నాటకపోయాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని కారు కూతలు కూస్తున్న ప్రతిపక్ష నేతలకు నాయకులకు ఈ ఎన్నిక ఒక చెంపపెట్టువంటిదని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లగలిగామని అన్నారు. గ్రామాలే కాకుండా పట్టణాల్లోనూ కాంగ్రెస్ ఆదిపత్యమే నడుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇది గమనించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,విప్లవ కుమార్, ముక్రం,వాసిం, ఫరీద్ ఖాద్రి, బచ్చలకూరి నాగరాజు, వీరయ్య గౌడ్, బొమ్మ ఉదయ్, కిరణ్, బెజ్జం గంగాధర్,ప్రతిభారెడ్డి,చంద్రిక, లక్ష్మీ, మంగ, సుగుణ భవాని,నీలవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాండూర్ బల్దియాపీఠం అధికార పార్టీదే.

- 19 సీట్లతో మ్యాజిక్ ఫిగర్ దాటిన హస్తం.
- ఇండిపెండెంట్ , ఎంఐఎం,ఒక్కో స్థానం కైవసం.

లోకల్ గైడ్/ తాండూర్:తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. అత్యధిక స్థానాలను గెలుచుకుని చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోంది. కాగా కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కారు పార్టీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువ స్థానాలను దక్కించుకుంది.శుక్రవారం తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ జూబ్లీ స్కూల్లో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగింది. మొదటి రౌండ్ నుంచి బీఆర్ఎస్ పార్టీ దూకుడు కనిపించినా.. రెండో రౌండ్, మూడో రౌండ్‌లలో వెనుకబడి పోయింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ 19 స్థానాల్లో గెలిచి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుంది. ఇదిలా ఉంటే పట్టణంలోని 2వ వార్డులో ప్రత్యూష, 3వ వార్డులో సుల్తానా, 4వ వార్డులో మెహర్ ఉన్నీసాభేగం, 11వ వార్డులో బంటు వేణు,12వ వార్డులో పట్లోళ్ల నీరజా బాల్రెడ్డి,14వ వార్డులో మహియా అంజూమ్, 15వ వార్డులో దివిటి ఎల్లప్ప, 16వ వార్డులో నారా శ్రీలత, 17వ వార్డు సనా తబస్సుమ్, 19వ వార్డు జుంటుపల్లి వెంకట్, 21వ వార్డు సభా ఫాతిమా, 22వ వార్డు రామకృష్ణ, 24వ వార్డు బాలకృష్ణారెడ్డి, 26వ వార్డు వైశాలి గౌడ్, 27వ వార్డు స్వరూప మల్లేశం, 29వ వార్డు అబ్దుల్ రజాక్, 30వ వార్డు మెహరాజ్ భేగం, 35వ వార్డు అప్షామైనా భేగంలు విజయం సాధించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలు సాధించి మున్సిపల్‌లో హవా కొనసాగించింది. ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ చేరుకోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థే చైర్మన్ పీఠాన్ని అధిరోహించబోతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల పార్టీ నేతలు, కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 12స్థానాలు, బీజేపీ 3, ఎంఐఎం 1, ఇండిపెండెంట్ -1 స్థానాలను సాధించుకున్నాయి.

# నల్లగొండ కార్పొరేషన్ లో 48 డివిజన్లు.

## కాంగ్రెస్ 29. టిఆర్ఎస్ 9.

## బిజెపి 4. ఫార్వర్డ్ బ్లాక్ 4. ఇండిపెండెంట్లు రెండు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (లోకల్ గైడ్).నల్లగొండ కార్పొరేషన్ లోన్ 48 డివిజన్లకుగాను కాంగ్రెస్ 27 ,బిఆర్ఎస్ 9, బిజెపి 4 ఫార్వర్డ్ బ్లాక్ 4, ఎంఐఎం 2, ఇండిపెండెంట్లు 2 గెలుచుకున్నారు. నల్లగొండ కార్పొరేషన్ డివిజన్ 1ఆలకుంట నాగరాజు .కాంగ్రెస్, డివిజన్2 పెరికే యాదయ్య. టిఆర్ఎస్, డివిజన్ 3 పేర్ల మల్లేశ్వరి టిఆర్ఎస్, డివిజన్ 4. రత్నగిరి తారకమ్మ .టిఆర్ఎస్ , డివిజన్5. పున్న జ్ఞానేశ్వరి గణేష్ .కాంగ్రెస్ ,డివిజన్ 6 కుందూరుదీపిక .టిఆర్ఎస్ , డివిజన్ 7 మారగోని భవాని గణేష్ .బి ఆర్ ఎస్, డివిజన్ 8 సంతోషిని కాంగ్రెస్ ,డివిజన్9 భగవత్ డిప్ల నాయక్. బి ఆర్ఎస్ ,డివిజన్ 10. పిల్లి కృష్ణంరాజు ఇండిపెండెంట్ .డివిజన్ 11 మామిడి క్రాంతి కుమార్. కాంగ్రెస్, డివిజన్ 13 గుమ్ముల జానకి మోహన్ రెడ్డి .కాంగ్రెస్, డివిజన్ 14 బొజ్జ శంకరయ్య. కాంగ్రెస్ , డివిజన్ 15 దొడ్డి రమేష్ టిఆర్ఎస్. డివిజన్ 16 పెరిక స్వాతి కాంగ్రెస్. డివిజన్ 17 మందడి లిఖిత సైదిరెడ్డి టిఆర్ఎస్, డివిజన్ 18. ఆలకుంట్ల నాగరత్నం రాజు. ,ఇండిపెండెంట్ డివిజన్ 19 .గోగుల గణేష్ .కాంగ్రెస్ , డివిజన్ 20 అల్లి సుభాష్ కాంగ్రెస్ డివిజన్ 21 మొహమ్మద్ ఇబ్రహీం కాంగ్రెస్, డివిజన్ 22 అమీనా పర్వీన్ కాంగ్రెస్ డివిజన్ 23 మమ్మద్ మహబూబ్ అలీ కాంగ్రెస్, డివిజన్ 24 గోపగాని స్వాతి బి ఆర్ ఎస్, డివిజన్ 25 వంగూరి నవ్య శ్రీ రాఖి బిజెపి డివిజన్ 26 మోయిన్ బాయ్ ఇండిపెండెంట్ ,డివిజన్ 27 ఎస్ రేవతి బిజెపి ,డివిజన్ 28 జి పుష్పలత కాంగ్రెస్, డివిజన్ 30 మారగోని నవీన్ కుమార్ కాంగ్రెస్, డివిజన్ 31 కౌసర్ కాంగ్రెస్, డివిజన్ 32 బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్, డివిజన్ 33 రేగట్టే అందాలు లింగస్వామి. కాంగ్రెస్, డివిజన్ 34 ఏదుల శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్, డివిజన్ 35 ఇటుకల మంగమ్మ శ్రీనివాస్. కాంగ్రెస్, డివిజన్ 36 గంట్ల అనంతరెడ్డి. ఇండిపెండెంట్ ,డివిజన్ 37 రామగిరి అఖిల్ బిజెపి డివిజన్ 38 బోయినపల్లి వేదశ్రీ శ్రీనివాస్. కాంగ్రెస్, డివిజన్ 39 దాసరి సాయికుమార్ బిజెపి, డివిజన్ 40 బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ కాంగ్రెస్ ,డివిజన్ 41 కేశాని వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్, డివిజన్ 42 అల్లి మల్లికార్జున్. ఇండిపెండెంట్, డివిజన్ 43 ఎండి ఖలీల్ కాంగ్రెస్ ,డివిజన్ 44 మమ్మద్ ఇర్ఫాన్ కాంగ్రెస్ ,డివిజన్ 45 మమ్మద్ అలీ కాంగ్రెస్, డివిజన్ 46 హాజీ ఇండిపెండెంట్, డివిజన్ 47 అబ్బగోని కవిత రమేష్ కాంగ్రెస్, డివిజన్ 48 యామ కవిత దయాకర్ కాంగ్రెస్ గెలుపొందినారు.

# సీ ఎం రేవంత్ రెడ్డి పనితీరుకు ప్రజలు పట్టం.

## డిసిసి నల్గొండ జిల్లా అధ్యక్షులు పున్నా కైలాష్ నేత .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 13. (లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు జనమోదం లభించిందని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లాలో వెలుడైన మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలపై ఆయన నివాసంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకుపోతున్న వారి నాయకత్వానికి ప్రజామోదం లభించిందన్నారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలుగా పాలించిన కె సి ఆర్ కుటుంబ దోపిడీ, బిజెపి కేంద్ర నాయకత్వం తెలంగాణపై వివక్షతకు తగిన బుద్ధి చెప్పారన్నారు . ప్రజా పాలనలో అమలు అవుతున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మా ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పట్టణాల అభివృద్ధి కోసం 17500 కోట్లు లాంటి ఆరు గ్యారెంటీలు, ప్రతిఫలం నేటి మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి దోహదపడ్డాయని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2029 లో జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తిరిగి ముఖ్యమంత్రిగా రెండోసారి రేవంత్ రెడ్డి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బి సి లకు 42% రిజర్వేషన్ బిల్లు అడ్డుకున్న బీజేపీ బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పారన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి తెరవెనుక సహకరించుకొని కాంగ్రెస్ ఓడించాలని కుట్ర పన్నాయని ఆరోపించారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లాపెల్లి పరమేష్, ఎండి ముంతాజ్ అలీ,రాంబాబు నాయుడు,చింతమల్ల వెంకటయ్య,రేవిందర్ రెడ్డి,పగిళ్ల రాజు, గౌతమ్ తదితరులు పాల్గొనారు..

# చెరువు కాలువ కబ్జా ఆరోపణలు నిరాధారం.

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం.



లోకల్ గైడ్/బంట్వారం:చెరువు కాలువను కబ్జా చేశారనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని బంట్వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తాము ఎప్పటికప్పుడు సహకరిస్తూ పనిచేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా శుక్రవారం అయన మీడియా సమక్షంలో మాట్లాడుతూ..వాస్తవాలు తెలుసుకోకుండా లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని, ముందుగా నిజాలను నిర్ధారించుకుని మాట్లాడాలని సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశంకు సూచించారు. 12వ వార్డులో బోర్ మోటార్ అంశంపై తమపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరైంది కాదన్నారు.చెరువు కాలువ కబ్జా చేశారనే ఆరోపణలపై స్పందిస్తూ, ఆ ప్రాంతంలో తమకు స్వంత భూమి ఉన్నదని, అయితే భూమికి సంబంధించిన కొన్ని సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తైన తర్వాత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అక్కడ నివసిస్తున్న వారు తమ బంధువులేనని, తప్పుడు ప్రచారం ద్వారా తన ప్రతిష్టను దెబ్బతీయడం మంచిది కాదని హెచ్చరించారు. చెరువు కట్ట వెడల్పు, పొలాల పరిమాణాలను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడతాయని పోచారం వెంకటేశం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సరిలేరు నీకెవ్వరు చిన్నారులు చిచ్చరపిడుగులు

## చదరంగం మాస్టర్ వానరాసి జగన్ ఆధ్వర్యంలో శిష్యుల సత్తా

## వేదిక ఏదైనాడమొదటి బహుమతి తమదే.



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణంలోని ఇండియన్ హైట్స్ పాఠశాలలో నిర్వహించిన టౌన్ లెవల్ చదరంగం పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. అండర్ 08, 10, 12, 14, 16 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించిన ఈ పోటీల్లో షాద్‌నగర్ చెస్ అకాడమీకి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మెరిశారు.అండర్08 విభాగంలో సాయి సారేష్, నందిక, వేదాన్ష్ మెప్పించగా, అండర్10లో కార్తికేయ, నిఖిల్, లక్ష్మణ్ సిద్ధార్థ్, శ్రీమన్ రెడ్డి, ఆయుష్ ప్రతిభ చాటారు. అండర్12లో శ్రీ హర్షిత్, వేదాదిత్యం రాణించగా, అండర్14లో సాయి సుశాంత్, భాను తేజ సత్తా చూపించారు. అండర్16 విభాగంలో సాత్విక్ చందర్ అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.వీరు అందరూ మెరిట్ సర్టిఫికెట్లు, ట్రోఫీలు, గోల్డ్ మెడల్స్ సాధించి తమ ప్రతిభను నిరూపించారు. చిన్నారులు చూపిన ఆటతీరు ప్రేక్షకులను అలరించడమే కాకుండా, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగల సామర్థ్యం తమలో ఉందని నిరూపించింది.ఈ సందర్భంగా కోచ్ వానరాసి జగన్ మాట్లాడుతూ...చదరంగం ఆట మెదడుకు పదును పెడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయశక్తి పెంపొందిస్తాయి.చిన్నప్పటి నుంచే చెస్ అలవాటు చేసుకుంటే పిల్లలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటారని తెలిపారు.గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.పోటీల్లో విజేతలైన విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.షాద్‌నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఖమ్మం నగరంలో అభివృద్ధి పనుల

# పరిశీలన నగర మేయర్



ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో గల శ్రీరామహిల్స్ ప్రాంతంలో జరుగుతున్న అంతర్గత బీటీ రోడ్ల నిర్మాణ పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు.పనుల నాణ్యత, పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించాలని సూచించారు.స్థానిక ప్రజలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నందుకు మంత్రి తుమ్మల గారికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఉప మేయర్ ఫాతిమా జోహేర, నాయకులు మనోహర్ రావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్ డి ఈ నవీన్ ఏ ఈ అనిత శ్రీరామ్ హిల్స్ సోసిటీ అధ్యక్షురాలు సుజాత రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అరుదైన ఆపరేషన్ జి జి హెచ్ నల్గొండలో....



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (లోకల్ గైడ్). ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నల్గొండలో అరుదైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది 43 సంవత్సరాల వయసు గల మహిళ పొత్తికడుపు నొప్పితో పాటు తీవ్రమైన రక్తస్రావం అవుతుందని ఆసుపత్రికి వచ్చింది" దానితోపాటు ఆమెకు బాగా రక్తహీనత కూడా ఉంది. ఆమె కడుపును గమనిస్తే ఆరు నెలల గర్భం దాల్చిన మహిళా కడుపు ఏ పరిమాణంలో ఉంటుందో,



ఆ పరిమాణంలో కలదు ఆమెకు రక్తం రావడానికి చికిత్స చేసి, తర్వాత ఆపరేషన్ ప్రారంభించారు. ఆపరేషన్ చేసే సమయంలో రక్తం ఎక్కించవలసి వస్తే రక్తం ఎక్కించుకుంటూ.గర్భసంచికి పేగులకు మరియు మూత్ర సంచి మధ్య ఉన్న అతుకులను విడదీస్తూ ఆపరేషన్ చేయడం జరిగింది గర్భసంచిలో రెండు కేజీల బరువు గల ఫైబ్రాయిడ్ లను గర్భసంచి తో పాటు తొలగించడం జరిగింది . ఆపరేషన్ అయిపోయిన తర్వాత పేషంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహారావు నేత గారు, తెలియజేశారు.. ఇలాంటి ఆపరేషన్లు ఇంకా బాగా చేయాలని ఆపరేషన్ చేసిన డాక్టర్ల బృందానికి అభినందనలు తెలియజేశారు ఆపరేషన్ చేసిన డాక్టర్ల బృందం,డాక్టర్ స్వరూపారాణి ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి ఓబిజీ,డాక్టర్ లావణ్య అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ శాలిని అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సింధు డాక్టర్ మాధురి అలాగే అనస్తీసియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్,డాక్టర్ అనిరు ద్,డాక్టర్ జేమ్స్,డాక్టర్ సింధు, నర్సింగ్ ఆఫీసర్స్ సునీత మరియు ఆపరేషన్ సంబంధించిన టీం సభ్యులు పాల్గొన్నారు

## నూతన మంజూరు అయిన ముదిగొండ విద్యుత్

## రెవిన్యూ కార్యాలయం ను తాత్కాలికముగా

# ఖమ్మం నందలి గుట్టల బజారులో ఏర్పాటు




ముదిగొండ:లోకల్ గైడ్: ముదిగొండ, పమ్మి, నాగులవంచ మరియు చింతకాని సెక్షన్లు గాను నూతనంగా మంజూరి అయినా ముదిగొండ విద్యుత్ రెవెన్యూ కార్యాలయమును వినియోగదారుల యొక్క విద్యుత్ రెవెన్యూ సమస్యలు పరిష్కరించుటకు వీలుగా ఖమ్మం నందలి గుట్టల బజారులో ఉన్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయం లో తాత్కాలికంగా ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యాలయ అధికారిణిగా శ్రీమతి బండి మాధురి పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో శ్రీ జి. శ్రీధర్, ఎస్ యు , కె. శ్రీధర్, యు ఏవో , తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ మెజారిటీ తో రాధా గోవర్ధన్ గెలుపు



మిడ్జిల్ పిబ్రవరి 13(లోకల్ గైడ్):మహబూబ్ నగర్ 24 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్ గౌడ్ సతీమణి రాధా గోవర్ధన్ గౌడ్ శుక్రవారం భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ వార్డుపై ప్రతిపక్ష పార్టీలు గోవర్ధన్ గౌడ్ సతీమనిని ఓడించేందుకు శత విధాల ప్రయత్నించినా ఓటర్లు మాత్రం రాధా గోవర్ధన్ గౌడ్ నే విజయ తీర్థాలకు చేర్చారు. స్థానికుడు కావడం, కాలనీలో మొదటి నుంచి ఉండడం, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించడంలో జర్నలిస్ట్ గోవర్ధన్ గౌడ్ తీవ్రంగా కృషి చేశారు. సమస్య వచ్చిన తాను అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. కులమతాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ప్రత్యర్థి పార్టీలు గోవర్ధన్ గౌడ్ భార్యను ఓడించేందుకు పెద్ద ఎత్తున డబ్బు మద్యం పంచినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. కాలనీ అభివృద్ధి చేసిన వారికే మద్దతుగా నిలిచారు..చివరికి ఓటర్లు కాంగ్రెస్కు పట్టం కట్టారు. ఈ సందర్భంగా రాధా గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలను వందకు వందశాతం నెరవేర్చుతామని ఈ సందర్భంగా ప్రకటించారు.ఏ సమస్య వచ్చిన ముందుండి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాధా గోవర్ధన్ గౌడ్, జర్నలిస్ట్ గోవర్ధన్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు జూపల్లి కృష్ణారావుకు, శ్రీహరితోపాటు మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి తో పాటు డిసిసి జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ అవగాహన సదస్సు




ఖమ్మం:లోకల్ గైడ్:వేదిక: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (నయా బజార్), ఖమ్మంముఖ్య అతిథులు: చేతన్ గోరేకర్ శ్రీ ఫణీంద్ర (సైబర్ క్రైమ్ డీస్పీ)కార్యక్రమ ముఖ్యాంశాలు ఖమ్మం ఎల్.డి.ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సుమారు 130 మంది



విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు సీఫల్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఆర్థిక అవగాహన: ఆర్‌బిఐ ఎల్‌డిఓ శ్రీ చేతన్ గోరేకర్ సురక్షితమైన బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆర్‌బిఐ కస్టమర్ రక్షణ నిబంధనల గురించి విద్యార్థులకు వివరించారు.సైబర్ భద్రత: సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీ ఫణీంద్ర ప్రస్తుత కాలంలో జరుగుతున్న రకరకాల సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా భద్రత మరియు ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి పాటించాల్సిన సూత్రాలను తెలియజేశారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఎల్‌డిఓ, డిఎస్పీ ల తో ముఖాముఖి చర్చించారు. తమకు ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# ఘనంగా జ్యోతిర్ముడి కార్యక్రమం



మిడ్జిల్ పిబ్రవరి 13 (లోకల్ గైడ్):జడ్చర్ల భక్త మార్కండేయ దేవాలయంలో శుక్రవారం ఘనంగా జ్యోతిర్ముడి మరియు ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ మరియు శివపార్వతుల కళ్యాణం మరియు శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు వివిధ జిల్లాల నుండి శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణంతో మారు మోగినది , ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో కృష్ణయ్య గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథులుగా బాధిమి శివకుమార్ మాజీ నాటక రంగ చైర్పర్సన్, కరకల కృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి గురుస్వామి, మల్లేష, నరేష్, సాయి, శివ, సురేష్ స్వామి , వార్డు కౌన్సిలర్ గుంటికాడ చైతన్య, పిట్టల మురళి మాజీ మార్కెట్ చైర్మన్, మరియు శ్రీరామ్ ఇన్స్పెక్టర్ ,శివ స్వాములు శ్రీశైలం, నవీన్, కార్తీక్ ప్రజలు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డ్రగ్స్ మత్తులో పైలెట్ రోహిత్ రెడ్డి!

- రౌడీ రాజకీయాలకు స్వస్తి ఫలకాలి.

- డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ జాదవ్.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓటమినీ జీర్ణించుకోలేక డ్రగ్స్ సేవించి, విచక్షణ రహితంగా రెడ్డి వ్యవహరించారని డిసిసి అధ్యక్షులు ధారసింగ్ జాదవ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం తాండూర్ పట్టణంలోని మురళి కృష్ణ గౌడ్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్, మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... రౌడీ రాజకీయాలకు తెరలేపింది మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి. ఎన్నికల ఫలితాల అనంతరం కౌన్సిలర్ అభ్యర్థులకు, పోలీస్ బృందానికి, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపే క్రమంలో, రోహిత్ రెడ్డి ఉద్రేకంతో వచ్చి మీడియా, పోలీసులపై దాడికి పాల్పడినట్లు దుయ్యబట్టారు. ఇకనైనా రౌడీ,గుండాయిజాన్ని మానుకొని శాంతియుతమైన రాజకీయానికి పునాదులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళి కృష్ణ గౌడ్, కర్ణం పురుషోత్తం రావు, మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, సుమిత్ర, శోభ రాణి, మాధవి లత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్.....

# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం :లోకల్ గైడ్:జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ పరిశోధనలకు ఊతం

# తెలంగాణలో మూడు కేంద్రాలు

## లోక్ సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ :లోకల్ గైడ్:న్యూ ఢిల్లీ: దేశంలో ఆయుష్ ఔషధాలపై ఎన్ని పరిశోధన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి? వాటి ఫలితాలేమిటి? ఎన్ని పేటెంట్లు దాఖలయ్యాయి, పరిశోధనలకు ఎంత నిధులు విడుదల చేశారు? తెలంగాణలో ఎన్ని కేంద్రాలు పనిచేస్తున్నాయి? అని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆయుష్, కుటుంబం, సంక్షేమ శాఖల సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.45 పరిశోధన ప్రాజెక్టులకు మద్దతుదేశంలో ఆయుష్ ఔషధాల పరిశోధనను కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఆయుర్స్వాన్ పథకం కింద రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, ఏబీఐహెచ్ఐఆర్ కార్యక్రమాల ద్వారా మొత్తం 45 పరిశోధన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. ఇందులో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కింద 34, ఏబీఐహెచ్ఐఆర్ కింద 11 ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 709 పరిశోధన అధ్యయనాలుఆయుష్ మంత్రిత్వశాఖ పరిధిలోని సీసీఆర్ ఏ ఎస్ , సీసీఆర్ హెచ్, సీసీఆర్ యూ ఎం , సీసీఆర్ ఎస్ , సీసీఆర్ వై ఎన్ పరిశోధన మండళ్ల ద్వారా మొత్తం 709 పరిశోధన అధ్యయనాలు చేపట్టినట్లు తెలిపారు. క్లినికల్ పరిశోధనలు, ఔషధ ప్రమాణీకరణ, ప్రజారోగ్య, మౌలిక పరిశోధనలు నిర్వహిస్తున్నారని చెప్పారు.తెలంగాణలో మూడు ఆయుష్ పరిశోధన కేంద్రాలుదేశవ్యాప్తంగా మొత్తం 98 ఆయుష్ పరిశోధనా కేంద్రాలు పనిచేస్తుండగా, తెలంగాణలో సీసీఆర్ ఏ ఎస్, సీసీఆర్ హెచ్, సీసీఆర్ యూ ఎం కు తలా ఒక్క పరిశోధనా కేంద్రం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయుర్వేద, హోమియోపతి, యునాని ఔషధాలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని,పరిశోధనలకు రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కింద రూ.5.99 కోట్లు, ఏబీఐహెచ్ఐఆర్ కింద రూ.47.07 కోట్లు కలిపి మొత్తం రూ.53 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనల ద్వారా 62 ఫలితాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయని,సీసీఆర్ ఏ ఎస్, సీసీఆర్ యూ ఎం, సీసీఆర్ హెచ్, సీసీఆర్ ఎస్ సంస్థల ద్వారా పలు పేటెంట్లు దాఖలు చేయగా, అనేక పేటెంట్లు మంజూరయ్యాయని, ఆయుర్వేద మొక్కల భద్రత, ప్రభావిత్వంపై ప్రత్యేక పరిశోధనలు కొనసాగుతున్నట్లు వివరించారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com


# నల్లగొండ అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే నల్లగొండ.

నల్లగొండ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో సత్తా చాటాం .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుంది.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆదరించిన రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు.బిఆర్ఎస్ ఓటమి ఒప్పుకొని...ఆత్మ విమర్శ చేసుకోవాలి.రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కార ఎజెండాగా మా పాలన కొనసాగుతుంది.ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం.రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (లోకల్ గైడ్)నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండకు చేరుకుని గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు విషెస్ తెలిపారు.ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో మాట్లాడారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.గెలుపొందిన అభ్యర్థులంతా అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు.ఎన్నికలలో గెలుపోటములు సహజమని అన్నారు.ఓడిపోయిన అధైర్య పడకుండా డివిజన్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.నల్లగొండ అంటే కాంగ్రెస్ అని...కాంగ్రెస్ అంటే నల్లగొండ అని ప్రజలు మరోసారి రుజువు చేశారని పేర్కొన్నారు.మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నిక తర్వాత నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. వారానికి రెండు రోజులు నల్లగొండలోనే ఉండి పేదోళ్ల కష్టాలు, సమస్యలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఇకనుంచి ప్రతి డివిజన్లో ప్రజా దర్బారు నిర్వహిస్తానని వెల్లడించారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన పార్టీ అభ్యర్థులందరికీ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,కార్పొరేటర్లు ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, మారగొని నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు

## అటవీ ఖనిజ సంపదలను బడ కార్పొరేట్లకు కట్టబెట్టవద్దు

### -అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతరెడ్డి



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 13 : ఖమ్మం జిల్లా కార్యదర్శి కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్త సమావేశాల్లో మాట్లాడుతూ...నేడు దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం టోకుగా దొంగలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడి పద్ధతులను ఎతగలిగాడు నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి, విభజించు పాలించు దొంగ నీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోనే ఆదివాసుల పైన గిరిజనుల పైన ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్య భారతం లోని ఆదివాసుల పైన మరణకాండాలను మోడీ షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. మైనింగ్ పేరుతో, ఓపెన్ కాస్ట్ పేరుతో విమానా సరాగాల పేర్లతో పర్యటక కేంద్రాల పేరుతో ఆదివాసి సమూహాలను అడవుల నుండి గుడాల నుండి గడ్డి వేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని, బడా కార్పొరేట్ సంస్థలు నుండి అడవుల్లోనే పారమైన సహజ సంపదను కనిజ నిక్షేపాలను వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉందని పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయని డిమాండ్ చేశారు. అలాగే పంజాబ్ ,ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చాయి, ఇటు కార్మికుల ఐక్యతను చీల్చి నిరుగారిచెందుకు వారి శ్రమను దోపిడీ చేసేందుకు 404 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చి రైతు కార్మికులు ప్రజలు ఆదివాసులు జీవించే సాధారణ హక్కును సైతం కాలరాస్తున్నయని, ప్రభుత్వం పై ధ్వజం ఎత్తారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి పోలురి శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్, పార్టీ జిల్లా నాయకులు సుంకర బుచ్చయ్య, దంతాల నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెలువడిన ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలలో వార్డుల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.



వైరా:లోకల్ గైడ్:ఈ విజయాన్ని సాధించేందుకు సహకరించిన ప్రతి వార్డులోని ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు.విజయం సాధించిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని సూచిస్తున్నాము. అదే విధంగా ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటూ, వారికి అవసరమైన సహాయం అందించే దిశగా కృషి చేస్తుందని తెలియజేస్తున్నాము.వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ గారు వైరా పురపాలక సంఘం అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తారని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

## సర్పంచ్ వీరప్రతాప్ ( టోనీ ) పెళ్లిరోజు వేడుకలు ఘనంగా

### -ముస్లిం మైనారిటీ సోదర్ల సమక్షంలో



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 13 : కారేపల్లి ( సింగరేణి ) మండలం కారేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ( టోనీ ) పెళ్లిరోజు వేడుకలను కులమాతకు అతీతంగా ముస్లిం మైనారిటీ సోదర్లు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల ప్రజలకు ఎంతో సూపరిచితుడుగా, అధికారం ఉన్న లేకున్నా ప్రజలపట్ల,.ముఖ్యంగా యూవత పట్లా తన స్నేహశిలీ స్వభావన్నీ చూపిస్తూ, ఆపడఉందంటే ముందుండే వ్యక్తి మన. టోనీ. అన్న అనీ. చెప్పుకునే వ్యక్తి కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ( టోనీ భాయ్) పెళ్లి రోజు వేడుకలను మైనారిటీ సోదర్లు ఘనంగా నిర్వహించినారు.. తమ ఆల్లా, గురువులు నేర్పిన మత. పరమైన సిద్ధంతాలను వీడవకుండా. మనస్సులో భద్రపరచుకొనీ ఇరువురికి. అపాయం కలగకుండా, ఎదుటివారిపై. ప్రేమ స్వభావన్నీ చూపిస్తూ ముందుకు నడవసాగుసతున్నారు. అదే. క్రమంలో కారేపల్లి.సర్పంచ్. టోనీ భాయ్ చిన్నప్పటి నుండి తమ మధ్యలో ఉంటు తన ప్రేమ అభిమాన్నన్ని తమతో మెండుగా పంచుకున్నాడు అనీ తమ ఆశ భావన్నీ వ్యక్తం చేస్తూ సర్పంచ్ టోనీ దంపతుల పెళ్లిరోజు వేడుకలను కేక్ కటింగ్ చేయించి ఇరువురికి ముక్తా కంఠం తో శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం సోదర్లు సర్పంచ్ టోనీ పై. తమకున్న ప్రేమ అభిమానాన్ని. వ్యక్తం. చేసినారు. ఈ కార్యక్రమం షేక్ తాజుద్దిన్, అషేక్ షఫీ, అదేర్ల రాములు , అబ్దుల్ మతీన్, షేక్ జావీద్ , షేక్ యాకుబ్ పాషా, చాంద్ పాషా, షేక్ రియాజ్, షేక్ సద్దాం, ఫిరోజ్ , అసిఫ్, సైఫ్, కైప్, తౌసిప్ , ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారుల గృహప్రవేశం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 13 : ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపిన పప్పుల శ్రీను జ్యోతి దంపతులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం భాగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసిన పప్పుల శ్రీను దంపతులు తమకు ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ "ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీక కూడా అంటూ , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోంది. నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతున్నాయి," అని తెలిపారు. పేదల చిరకాల కోరిక నెరవేర్చడంలో ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించడం ఎంతో ఆనందకరమని , ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వ, ప్రాంతంలో అభివృద్ధి కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం, మధ్యాహ్నపు సుధాకర్ , రిపోర్టర్ కందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో ప్రశాంతంగాముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా ముగిసింది. అన్ని కౌంటింగ్ కేంద్రాలలో కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీకి సంబంధించి డబీల్‌పూర్ భారత్ బైబిల్ కాలేజీ కౌంటింగ్ కేంద్రంలో, అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి మజీద్‌పూర్ టీ శ్రీ చైతన్య స్కూల్‌లో కౌంటింగ్ నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి జెడ్పీహెచ్ఎస్ ఇస్నాపూర్ కౌంటింగ్ కేంద్రంలో గడ్డపోతారం మున్సిపాలిటీకి సంబంధించి గడ్డపోతారం జెడ్పీహెచ్ఎస్ కౌంటింగ్ కేంద్రంలో ఇంద్రేశం మున్సిపాలిటీ కి సంబంధించి పెదకంజర్ల సోషల్ వెల్ఫేర్ స్కూల్ హాల్ లో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. అన్ని కేంద్రాలలో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఈ నెల 16వ తేదీ వరకు అమలలో ఉంటుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల బందోబస్తు విధులలో నిబద్ధతతో పనిచేసిన పోలీస్ సిబ్బందిని సీపీ డాక్టర్ ఎం.రమేష్ అభినందించారు. ఎన్నికల ప్రక్రియను శాంతి యుతంగా పూర్తి చేయడంలో పోలీసుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.

# జిల్లాలో హోరాహోరీగా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు....















మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో అధికార కాంగ్రెస్ పార్టీ ఆశించిన మేరకు సీట్లు సాధించలేక పోయింది.బెల్లంపల్లి,క్యాతనపల్లి లలో మిశ్రమ ఫలితాలు,అదేవిధంగా లక్షెట్టిపేట,మంచిర్యాల మున్సిపాలిటీలలో ఆశించిన మేరకు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు బాటలో మందకొడిగా సాగారు.

### మంచిర్యాల కార్పొరేషన్ లో

1వ డివిజన్ కవిత(కాంగ్రెస్),2 యశోద(కాంగ్రెస్),3 వెంకటేష్ (కాంగ్రెస్),4 గుమ్మడి శ్రీనివాస్(బిఆర్ఎస్),5 రాజేశ్వరి(బిజెపి),6 కేత(బిజెపి),7 రవీందర్(కాంగ్రెస్),8 మేకల రమేష్ (ఏ ఐ ఎఫ్ బి),9వేణు(కాంగ్రెస్),10 గోపన్న(కాంగ్రెస్),11 హరికృష్ణ (కాంగ్రెస్),12(బిజెపి),13(బిఆర్ఎస్),14(కాంగ్రెస్),15(కాంగ్రెస్),16 (కాంగ్రెస్),17(కాంగ్రెస్),18(కాంగ్రెస్),19 లక్ష్మి(కాంగ్రెస్),20(కాంగ్రెస్),21(కాంగ్రెస్),22(కాంగ్రెస్),23 శంకర్(బిఆర్ఎస్),24 తిరుపతి(కాంగ్రెస్),25 రజిత(కాంగ్రెస్),26 రవి(ఏ.ఐ.ఎఫ్.బి),27 లింగయ్య(కాంగ్రెస్),28 రాజ్ కుమార్(బిఆర్ఎస్),29 సుధాకర్(కాంగ్రెస్),30 కర్రే శ్రీనివాస్(కాంగ్రెస్),31(కాంగ్రెస్),32 ధరణి(కాంగ్రెస్),33కుమార స్వామి(కాంగ్రెస్),34 సాగర్(జనసేన),35 మొగిలి(కాంగ్రెస్),36 రాజు(కాంగ్రెస్),37 ఖాళీద్(కాంగ్రెస్),38 ప్రభాకర్ సునీత(కాంగ్రెస్),39(కాంగ్రెస్)40 శశికళ(కాంగ్రెస్),41షేర్ శ్రీలక్ష్మి(కాంగ్రెస్),42 సత్యవతి(కాంగ్రెస్),43 జ్యోతి(కాంగ్రెస్),44(కాంగ్రెస్)45 సునీత(బిఆర్ఎస్),46 రజిత (కాంగ్రెస్),47(బిఆర్ఎస్),48(కాంగ్రెస్),49 సత్తార్(బిఆర్ఎస్),50(బిఆర్ఎస్),51(కాంగ్రెస్),52 (కాంగ్రెస్),53(కాంగ్రెస్),54 రమణ (కాంగ్రెస్),55 సత్తెమ్మ (కాంగ్రెస్),56 నల్ల శంకర్ (కాంగ్రెస్),57 ముకేష్ గౌడ్(బిజెపి),58 బోట్ల అనిత (బీజేపీ),59 సత్యనారాయణ (కాంగ్రెస్),60 గౌస్ (కాంగ్రెస్)లు గెలుపొందారు.కాగా కాంగ్రెస్ 44,బిజెపి 5,బిఆర్ఎస్ 8,ఏ ఐ ఎఫ్ బి 2,జనసేన1,సీట్లు సాధించాయి.

### బెల్లంపల్లిలో...

1వ వార్డు ప్రసన్న కొయ్యాడ (బిఆర్ఎస్),2 నిచకోల వంశీ కృష్ణ (స్వతంత్ర),3 సౌజన్య లక్కాకుల(బిఆర్ఎస్),4 ఎటా కమల (బిఆర్ఎస్),5 గోగర్ల స్వప్న(బిఆర్ఎస్),6 సల్ల కృష్ణవేణి (బిఆర్ఎస్),7 దావ స్వాతి (కాంగ్రెస్),8 నిజాముద్దీన్ (కాంగ్రెస్),9 కాంపెల్లి రాజం (బిఆర్ఎస్),10 దీకొండ పద్మ (కాంగ్రెస్),11గాలి సుమలత (కాంగ్రెస్),12 తిరుమల వాసు(బిఆర్ఎస్),13 దొంగల రాజ్‌కుమార్ (బిఆర్ఎస్),14 ఆసాది మధుకర్ (బిఆర్ఎస్),15 చింతల వసంత (కాంగ్రెస్),16 మత్తమారి రాయమల్లు(స్వతంత్ర),17 రాగంశెట్టి సత్యనారాయణ (కాంగ్రెస్),18 బత్తుల అనిత (బిఆర్ఎస్),19 సిమ్రాన్ షేక్ (బిఆర్ఎస్),20 తాండ్ర స్రవంతి (బిఆర్ఎస్),21రాజనాల రమేష్ (బిఆర్ఎస్),22 పీక ఎల్ల బాయి(స్వతంత్ర),23 జంగం కల్పన (కాంగ్రెస్),24 దామెర విజయలత(కాంగ్రెస్),25 కంకటి ప్రణీత (కాంగ్రెస్),26 ఇప్ప కుమార స్వామి (కాంగ్రెస్),27 బేతి శ్రావణ్ కుమార్(కాంగ్రెస్),28 చిప్ప అర్చన (కాంగ్రెస్),29 మేడి పున్నం చంద్రు (కాంగ్రెస్),30 సుకేశిని భరద్వాజ్ (స్వతంత్ర),31బండారి స్రవంతి బిఆర్ఎస్),32 నీలి హారిక (కాంగ్రెస్),33 పోలు శ్రీనివాస్ (స్వతంత్ర),34 కొక్కుల రామ్మూర్తి (బిజెపి)లు గెలుపొందారు.కాగా కాంగ్రెస్15,బిఆర్ఎస్ 13,స్వతంత్ర 5,బిజెపి1 సీట్లు సాధించాయి.

### క్యాతనపల్లిలో

1వ వార్డులో కౌడగోని సాంబయ్య (సిపిఐ),2 పుల్లూరి తిరుమల (కాంగ్రెస్),3 మంతెన మల్లమ్మ (కాంగ్రెస్),4 జింజిపెల్లి శశి కుమార్( బిఆర్ఎస్),5 దాముక శిరీష(కాంగ్రెస్),6 మద్దెల శంకరయ్య (సిపిఐ),7 గుర్రం శ్రీనివాస్ (ఇండిపెండెంట్),8 మినుగు ముని (సిపిఐ),10 వేనంక శ్రీనివాస్(బిఆర్ఎస్), 11బొమ్మ భూమయ్య గౌడ్(బిఆర్ఎస్),12 గోపతి భాగ్య (కాంగ్రెస్),13 జక్కనబోయిన మంజుల (బిఆర్ఎస్),14 కొప్పి రాజశేఖర్ (బిఆర్ఎస్),15 ఆర్నె సంధ్యరాణి (బిఆర్ఎస్),16 గండమాల కృపానందం(బిఆర్ఎస్),17 గోడిసెల సంధ్య రాణి(బిఆర్ఎస్),18 పల్లె శ్రీదేవి(కాంగ్రెస్),19 రంగ లక్ష్మి(బిఆర్ఎస్),20 కూతురు ప్రభాకర్ (కాంగ్రెస్),21బబ్బెర స్వర్ణ లత(టిఆర్ఎస్),22 మిట్టపల్లి సరిత (సిపిఐ)లు గెలుపొందారు.

## గెలుపొందిన కౌన్సిలర్లను అభినందించిన ఎమ్మెల్యే..





దేవరకద్ర ఫిబ్రవరి 13 దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఆరు మంది కాంగ్రెస్ కౌన్సిలర్ ల ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కౌంటింగ్ కేంద్రాల వద్ద అభినందించారు. అలాగే పదవ వార్డు నుంచి ఇండిపెండెంట్గా పోటీ చేసిన అరుణ చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర భూత్పూర్ కొత్తకోట మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంబడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారికి భక్తి శ్రద్ధతో పూజలు..



దేవరకద్ర ఫిబ్రవరి 13 దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ మోడల్ హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం..




దేవరకద్ర ఫిబ్రవరి 13 మండల పరిధిలోని చౌదర్పల్లి శివారులో ఉన్న కాకతీయ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎమ్మెల్యే పాత్రలో కె రాం చరణ్, డీఈవో గా నిఖిత, కరెస్పాండంట్స్ గా గంగోత్రి , అనిల్ , ప్రిన్సిపాల్ గా స్నేహలత, కౌసల్య, వైస్ ప్రిన్సిపల్ వైష్ణవి, శ్రావ్యలు, ఇంకొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా, వార్డెన్లుగా మారిన సందర్భంగా కాకతీయ పాఠశాలలో పండగ వాతావరణం ఏర్పడింది. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో పాటు మరికొందరు విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు తిలకించేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి ఆకాశమే హద్దయ్యింది. పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియాస్ కోలా విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వింటూ మంచి పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ సందర్భంగా కాకతీయ కరస్పాండెంట్ గౌని రాయిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే గురువులు విద్యార్థుల పాలిట కల్పతరువులని, విద్యార్థులందరూ తమ జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని, సన్మార్గంలో ముందుకు సాగుతూ ఆశయాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు.

## దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా..
## ఎమ్మెల్యే జిఎంఆర్ దెబ్బకు ప్రతిపక్షాలు విలవిల..

దేవరకద్ర ఫిబ్రవరి 13 దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం హవ కొనసాగింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరు కాంగ్రెస్, నాలుగు టిఆర్ఎస్, ఒకటి బిజెపి, ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థి గెలు పొందారు. దేవరకద్ర గడ్డ జిఎంఆర్ అడ్డ పట్టు వదలని విక్రమార్కుల ఎమ్మెల్యే మూడు మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడం జరిగింది. దీంతో ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఎప్పుడు నిర్ణయించుకోవడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులు ఎంతో హుషారుగా కార్యకర్తలు బాణాసంచా కార్యక్రమలు నిర్వహిస్తున్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులు వీరే..

దేవరకద్ర ఫిబ్రవరి 13 మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో శుక్రవారం జిల్లా కేంద్రంలో కౌంటింగ్ నిర్వహించగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 6 కాంగ్రెస్, 4 బి ఆర్ ఎస్,1 బిజెపి,1 ఇండిపెండెంట్, అభ్యర్థులు గెలుపొందారు. 1వ వార్డు : బి ఆర్ ఎస్ మాధవి 2వ వార్డు : కాంగ్రెస్ పెద్ద భీమన్న3వ వార్డు : కాంగ్రెస్ దమయంతి4వ వార్డు : బీజేపీ ఉమా5వ వార్డు : కాంగ్రెస్ అంజలి6వ వార్డు : కాంగ్రెస్ మాధవి7వ వార్డు : కాంగ్రెస్ బీరప్ప8వ వార్డు : కాంగ్రెస్ గోవిందు 9వ వార్డు : బి ఆర్ఎస్ పాండు10వ వార్డు : ఇండిపెండెంట్ అరుణ11వ వార్డు : బి ఆర్ఎస్ రాధ 12వ వార్డు : బి ఆర్ ఎస్ యుగేందర్ గెలుపొందారు. గెలుపొందిన వారికి అక్కడ ఉన్న ఎన్నికల అధికారులు పత్రాలు అందజేశారు.

## ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలో గెలిచిన అభ్యర్థులు

ఆత్మకూరు మండల ప్రతినిధి/ఫిబ్రవరి 13(వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీలో ఎన్నికల్లో భాగంగా గెలిచిన అభ్యర్థుల వివరాలు 1.కాంగ్రెస్ పార్టీ కోట్ల తిరుపతి, 2.కాంగ్రెస్ పార్టీ, నల్లగొండ శ్రీనివాసులు, 3.బిజెపి చెట్ల లలిత, 4.బిఆర్ఎస్ అల్లి శంకరమ్మ, 5.కాంగ్రెస్ దండు శ్రీనివాసులు, 6.బిజెపి పుల్లరి పద్మ, 7.కాంగ్రెస్ నాగమణి, 8.బిజెపి జిందె జ్యోతి, 9.కాంగ్రెస్ సద్దల తులసి, 10. కాంగ్రెస్ జుబేదాబేగం.

## కుకుడలో నర్సరీ పనులకు,
## శంఖు స్థాపన చేసిన సర్పంచ్ తొర్రెం చిరంజీవి.

**-ఇట్టి కార్యక్రమానికి బెజ్జూరు మండల అధికారులు, గ్రామ అధికారులు హాజరయ్యారు.**



బెజ్జూర్: పిబ్రవరి 13, కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా బెజ్జూరు మండలంలోని కుకుడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా, కుకుడా గ్రామానికి వచ్చిన పనులను గ్రామంలో గల నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీ పనులను, గ్రామానికి ఎన్నుకోబడ్డ నూతన సర్పంచ్ తొర్రెం చిరంజీవి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి బండారి ప్రవీణ్ కుమార్, మరియు ఏపీవో రాజన్న, మరియు టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ కార్యదర్శి మౌల్వార్ కవిత లతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతే కాకుండా బెజ్జూర్ మండల అభివృద్ధి అధికారి బండారి ప్రవీణ్ మాట్లాడుతూ, మీ గ్రామంలో ప్రజలకు గల అవసరాలను బట్టి వాడేటువంటి పూల మొక్కలు గాని ,పండ్ల మొక్కలు గాని, నీడనిచ్చే చెట్లను గాని, ఇతరత్రా జనాలకు అవసరమయ్యే మొక్కలను నర్సరీలో నాటి ప్రజలకు అందజేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు రమేష్, బెడకల రాజలింగు, సద్మెక సత్యన్ లతోపాటు గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు తదితరులున్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులు వీరే..



దేవరకద్ర దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో శుక్రవారం జిల్లా కేంద్రంలో



కౌంటింగ్ నిర్వహించగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 6 కాంగ్రెస్, 4 బి ఆర్ ఎస్,1 బిజెపి,1 ఇండిపెండెంట్, అభ్యర్థులు గెలుపొందారు. 1వ వార్డు : బి ఆర్ ఎస్ మాధవి 2వ వార్డు : కాంగ్రెస్ పెద్ద భీమన్న3వ వార్డు : కాంగ్రెస్ దమయంతి4వ వార్డు : బీజేపీ ఉమా5వ వార్డు : కాంగ్రెస్ అంజలి6వ వార్డు : కాంగ్రెస్ మాధవి7వ వార్డు : కాంగ్రెస్ బీరప్ప8వ వార్డు : కాంగ్రెస్ గోవిందు 9వ వార్డు : బి ఆర్ఎస్ పాండు10వ వార్డు : ఇండిపెండెంట్ అరుణ11వ వార్డు : బి ఆర్ఎస్ రాధ 12వ వార్డు : బి ఆర్ ఎస్ యుగేందర్ గెలుపొందారు. గెలుపొందిన వారికి అక్కడ ఉన్న ఎన్నికల అధికారులు పత్రాలు అందజేశారు.

## మణుగూరులో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల రాత్రివేళ పెట్రోలింగ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి.మణుగూరు పట్టణంలో రాత్రివేళల్లో శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక పెట్రోలింగ్ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. దొంగతనాలను అరికట్టి, ప్రజలకు భద్రత కల్పించడమే దీని లక్ష్యంగా ఉంది. రాత్రివేళల్లో పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు ఈ పెట్రోలింగ్ కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు నివేదించాలని కోరారు. ఈ చర్యల ద్వారా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రాత్రివేళల్లో పోలీసుల గస్తీని పెంచడం వల్ల ప్రజలు నిర్భయంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీలు కలుగుతుంది.



## దేవరకద్ర మున్సిపాలిటీలో వార్డుల వారిగా అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి..

దేవరకద్ర ఫిబ్రవరి 13 దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కౌంటింగ్ నిర్వహించగా దేవరకద్ర మున్సిపాలిటీకి సంబంధించి 12 వార్డుల కు గాను వారికి వచ్చిన పోలైన ఓటు ఇలా ఉన్నాయి.

## విద్యుత్ సవరణ బిల్లు 2025 కు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యోగుల ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి. ఫిబ్రవరి 13 తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు భద్రాది థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ సవరణ బిల్లు 2025 మరియు ప్రైవేటీకరణకు సంబంధించిన చట్ట సవరణలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణకు దారితీసే బిల్లును వ్యతిరేకిస్తూ ఉద్యోగులు తమ నిరసన తెలిపారు. ఈ బిల్లు వలన తమ ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని, ప్రజలకు కూడా నష్టం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని, కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగం ప్రజలకు సేవ చేసే రంగమని, దీనిని ప్రైవేటీకరించడం సరికాదని అన్నారు. ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు తమ నిరసనను వివిధ నినాదాలతో తెలియజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ బిల్లుపై తమ వ్యతిరేకతను స్పష్టంగా తెలియజేశారు.

## గంగమ్మ తల్లి కళ్యాణ ఉత్సవం



చిన్నంబావి ఫిబ్రవరి 13( కొల్లాపూర్ తాలూకాలో గంగమ్మ కళ్యాణశీ మాహాఉత్సవం ప్రతి సంవత్సరము చాలా గొప్పగా జరుపుకుంటున్నాం ముఖ్యంగా తెనుగొళ్ల కులదేవతగా కొలుస్తాము మరియు పెనుగొల్ల ఇంటి ఆడపడుచు గా పిలవబడే గంగమ్మ తల్లిని ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుస్తాము అట్లాగే గంగమ్మ తల్లి యొక్క దీవెనలు కొల్లాపూర్ తాలూకాలోని మహిళలు కు మరియు యువకులకు మరియు పెద్దలకు నా కుల బంధువులందరికీ తల్లి యొక్క ఆశీర్వాదము ప్రతి ఒక్కరికి ఉండాలని మరియు ప్రతి సంవత్సరం ఇలాగే గంగమ్మ తల్లి కళ్యాణం ఉత్సవం గొప్పగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇట్టి కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా తెనుగుళ్ల కమిటీ ఉత్సవానికి హాజరవ్వటం అట్లాగే అక్షంతలు వేసి తల్లి యొక్క దీవెనలు తీసుకోవడం జరిగింది, కొల్లాపూర్ తాలూకా తెలు గొల్ల కమిటీ అధ్యక్షులు గడ్డి గోపుల శివప్రసాద్ ,కొప్పునూరు గంగపుత్ర సంఘం అధ్యక్షులు మరియు కొల్లాపూర్ తాలూకా తెలుగుల కమిటీ ఉపాధ్యక్షులు తెలుగు మధు ,పెంట్లవెల్లి గ్రామం కొల్లాపూర్ తాలూకా తెలుగొల్ల కమిటీ కార్యదర్శిగా తాళ మురళి మోహన్ సాతాపూర్ గ్రామం నుండి జాయాల కుర్మయ్య మరియు జ్యాయాల శివమలయ్య

## 11వ వార్డ్ నుంచి గెలుపొందిన అభ్యర్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే..



దేవరకద్ర దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 11వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి రాధా కొండల్ ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్న సాగర్ లో అభినందించారు. మిగతా గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థులను కూడా ఆయన అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు

**ఆత్మకూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసంప్రజల నమ్మకంతో ఘన విజయం**

**సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆత్మకూర్‌లో భారీ ప్రాజెక్టుల శంకుస్థాపన**

ఆత్మకూరు మండల వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన మెజారిటీ సాధించడం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6 స్థానాలు గెలిచింది, బీజేపీ 3, బీఆర్ఎస్ (బీఆర్ఎస్) కేవలం 1 స్థానానికి పరిమితం అయ్యింది. రెవెన్యూ డివిజన్ హామీ. ఆత్మకూర్ మీదుగా గద్వాల బ్రిడ్జ్ నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యం. 50 పడకల ఆధునిక హాస్పటల్ కు శంకుస్థాపన. డయాలసిస్ సెంటర్ ప్రారంభం. ప్రజలు ఈ ప్రాజెక్టులు భవిష్యత్తులో తమ జీవితాలను మార్చనున్నట్టు నమ్మకం వ్యక్తం చేసి కాంగ్రెస్ అభ్యర్థులకి సుదృఢమైన మద్దతు ఇచ్చారు. ఫలితంగా గతంలో బలమైన పట్టున్న బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ కూడా ఈసారి గణనీయంగా క్రాస్ అయింది. స్థానిక సమస్యల పరిష్కారం భవిష్యత్తులో అభివృద్ధి సంకేతాలతో ఓటర్లలో నమ్మకం. ఈ ఫలితంతో కాంగ్రెస్ స్థానిక పాలక ప్రతిష్టను మరింత బలపరుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 14,15 తేదీలలో జరిగే పాకల బీచ్ ఫెస్టివల్ లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయండి
## మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకలలో ఈనెల 14 15 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ,మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య శుక్రవారం తెలిపారు. ఒంగోలులోని ఆయన కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలోని ప్రజలందరు పేస్టివల్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ నేషనల్ హైవేకు 6 కిలోమీటర్ల దూరాన కలిగిన పాకల బీచ్ వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్ లో ప్రకాశం జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో తరలివచ్చి సముద్ర తీరాన అహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజులపాటు సంతోషంగా గడపాలని కోరారు.తీర ప్రాంతల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు వినోదం,ఉల్లాసం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.రెండు రోజులపాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్ లో వాటర్ స్పోర్ట్స్,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయని బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రజలంతా ఈ వేడుకల్లో పాల్గొని బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు.ఈ కార్యక్రమం ఫ్రైడ్ మీడియా ఈవెంట్స్ ద్వారా చేపడుతున్నామనిఅన్నారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా ఎస్పీ 500 మంది సిబ్బందితో రక్షణ కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారని,జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో, జిల్లా ఇన్చార్జి మంత్రులు,జిల్లా మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులు నియోజకవర్గ ఇన్చార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ప్రకాశం జిల్లా ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని దామచర్ల సత్య కోరారు.

## కైకలూరు మండలం కొల్లేటికోటలో వేంచేసియున్న పెద్దింట్లమ్మ వారి జాతర



ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోటలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింట్ల అమ్మవారి జాతర 18 ఫిబ్రవరి నుండి మార్చి మూడవ తారీకు వరకు జాతర మహోత్సవములు ఘనంగా జరుపబడును. శ్రీ పెద్దింట్లమ్మ వారి జాతరలో పాల్గొన్న ముంగర ఉమాదేవి అమ్మవారికి ప్రత్యేకంగా సారీ వాళ్ల కుటుంబంతో వచ్చి పళ్ళు పలహారాలు సారితో దర్శించుకుంటున్న ముంగర ఉమాదేవి భారీగా పాల్గొంటున్న జనం ముంగర ఉమాదేవికి కుటుంబానికి అమ్మవారు ఆశీస్సులు ఉండాలని కొల్లేటికోట ప్రజలు కోరుకుంటున్నారు.



## తల్లి గెలుపు కోసం విశ్వప్రయత్నంలో ఫలితం విజయం

వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని 10వ వార్డులో రహమతుళ్ళ తల్లి జుబేధా బేగంను గెలిపించేలా చేసిన ఓ సందర్భం గల్లీ ప్రజలకే కన్నీరు తెప్పించిన తన మాటలతో 10వ వార్డు ప్రజల మనసు గెలుచుకున్న ఆ సన్నివేశం ఆరోజే తన తల్లిని గెలిపించి తీరుతామని హామీ ఇచ్చిన ప్రజలు. ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ రహమతుళ్ళ తన తల్లి గెలుపు కోసం మలపు తెచ్చిన సన్నివేశంతో ప్రజల్లో తెచ్చిన మార్పు కాంగ్రెస్ గెలుపు అభివృద్ధికి మలుపు మంత్రి శ్రీహరి అన్న అభివృద్ధికి గెలుపు అన్న విషయాన్ని ప్రతి ఒక్క ఓటర్ మహాశయులు గుర్తించి మా తల్లిని గెలిపించినందుకు పదో వార్డ్ ప్రజలందరికీ నాయొక్క కృతజ్ఞతలు అని తెలిపారు.

## నూజివీడు డిఎస్పి శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, పెదవేగి ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో,

**పెద పాడు ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ కి అందిన సమాచారంపై సాయంత్రం తోటగూడెం గ్రామ శివారులో తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.**



తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా చికెన్ వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని ఆపి పరిశీలించగా, అనుమతులు లేకుండా మరియు శుభ్రత నిబంధనలు పాటించకుండా వ్యర్థాలను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనాన్ని సీజ్ చేసి, సంబంధిత నలుగురు ముద్దాయి లను అరెస్టు చేసి కేసు నమోదు చేసిన పెదపాడు ఎస్ఐ చికెన్ వ్యర్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్య లు చికెన్ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పార వేయడం లేదా అక్రమంగా తరలించడం వల్ల తీవ్ర దుర్వాసనతో పాటు వాయు కాలుష్యం ఈగలు, దోమలు పెరగడం ద్వారా వ్యాధుల వ్యాప్తి కాలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటు వ్యాధులు భూగర్భ జలాలు కలుషితం కావడం చర్మ సంబంధిత వ్యాధులు మరియు శ్వాసకోశ సమస్య లు ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా సమాజానికి హానికరమని పోలీస్ అధికారులు హెచ్చరిం చారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇలాంటి అక్రమ కార్య కలాపాలు గమనించిన వెంటనే డయల్ 112 కు గాని పెదపాడు ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచు తామని అధికారులు హామీ ఇచ్చినారు. ప్రజా ఆరోగ్యం మనందరి బాధ్యత.

## పెనుకొండలో మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

పెనుకొండ భోగసముద్రం చెరువులో ఎనిమిదవ వార్షికోత్సవం



పెనుకొండ ఫిబ్రవరి 13: శ్రీ సత్య సాయి జిల్లాలోని పెనుకొండ పట్టణంలోని భోగసముద్రం చెరువులో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భోగసముద్రం జల వన పరిరక్షణ సమితి (బీజేవిపిఎస్ కమిటీ) ఆధ్వర్యంలో ఈ వేడుకలు ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. 2026 సంవత్సరంలో ఎనిమిదవ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. 2013 సంవత్సరం నుంచి కమిటీ పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తూ వర్షాకాలంలో కొండ ప్రాంతాలు మరియు పట్టణంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో దాదాపు పది వేలకుపైగా మొక్కలను నాటింది. ప్రతి ఆదివారం చెరువు పరిసర ప్రాంతాల్లో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో పసురోక్కరి బావిని శుభ్రపరచడం, ప్రసన్న జల అభయాంజనేయ స్వామి దర్శన భాగ్యం కల్పించడం, పెనుకొండ హైవే జంక్షన్ వద్ద 60 అడుగుల హైమాస్ లైట్ల ఏర్పాటు, పెనుకొండ కోట ముఖద్వార సుందరీకరణ, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ప్రాంగణంలో ఉద్యానవనం అభివృద్ధి, శ్రీ దర్గా ఆంజనేయస్వామి ఆలయం జీర్ణోద్ధరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అలాగే చెరువులో దశలవారీగా పూడికతీత పనులు కూడా కొనసాగిస్తున్నారు. ఈ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు భక్తి పారవశ్య వాతావరణం కల్పించేందుకు భోగసముద్రం చెరువును సుందరీకరించారు. 60 అడుగుల హైమాస్ లైట్లు ఏర్పాటు చేసి ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ధర్మవరం కళాకారులచే "మోహిని భస్మాసుర" నృత్య ప్రదర్శన, పద్మశ్రీ అవార్డు గ్రహీత దలవాయి చలపతి బృందం ద్వారా "సుందరకాండ" తోలుబొమ్మల నాటకం శివరాత్రి జాగరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. భక్తులందరూ ఈ పవిత్ర అవకాశాన్ని వినియోగించుకొని శ్రీ మహా జ్ఞాన యోగేశ్వర మూర్తి సన్నిధిలో శివనామస్మరణతో శివరాత్రి జాగరణను భక్తి పూర్వకంగా నిర్వహించాలని బీజేవిపిఎస్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు/ఢిల్లీ, ప్రెస్ న్యూస్: దేశవ్యాప్తంగా వినియోగదారులకు సురక్షితమైన ఆహార ఉత్పత్తుల లభ్యతను నిర్ధారించడానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పూర్తిగా కట్టుబడి ఉందన్నారు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి ప్రతాప్రవో జాదవ్. దేశంలో అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల తయారీ,అమ్మకం మరియు వినియోగాన్ని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 అమలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్న మంత్రి జాదవ్, ఈ సమస్యను పరిష్కరించడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ 'ఆజ్ సే థోడా కమ్' అనే అవగాహన చర్యను చేపట్టినట్లు వెల్లడించారు.దేశం అంతటా ఆహార భద్రత స్పృహ మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి సోషల్ మీడియాలో 'ఈట్ రైట్ ఇండియా' ఉద్యమం కింద ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ "హర్ లేబుల్ కుచ్ కెహ్తే హై" అనే అవగాహన ప్రచారాన్ని కూడా చేపట్టిందన్నారు.ఈ అవగాహన ప్రచారం ఆహార లేబుళ్లపై వారి అవగాహనను పెంచడం ద్వారా సమాచారంతో కూడిన ఆహార ఎంపికలు చేసుకునేలా వినియోగదారులను శక్తివంతం చేయడంపై దృష్టి పెడుతుంది. ఆహార లేబుళ్లలో ఉత్పత్తి యొక్క పోషక విలువలు, పదార్థాలు వాటితో సంభవించే అలెర్జీ కారకాల గురించి కూడా లేబుళ్లలో కీలకమైన సమాచారం ఉంటుంది.ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఆహార భద్రత మరియు ప్రమాణాలలో భాగంగా "పాఠశాలలో పిల్లలకు సురక్షితమైన ఆహారం మరియు సమతుల్య ఆహారాల నిబంధనలు- 2020" ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఆహార మంత్రి ప్రతాప్రవో జాదవ్ తెలిపారు.అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల పోషక మరియు ఆరోగ్య ప్రభావాల గురించి వినియోగదారులకు తెలియచేయటంతోపాటు,నిరంతర తనిఖీలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి.. ఎఫ్ ఎస్ ఎస్ చట్టం, 2006 కింద నిర్దేశించిన నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలు ఉన్నాయా లేదో తనిఖీ చేయడానికి సంబంధిత రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఆహార భద్రతా విభాగాల అధికారులు ఏడాది పొడవునా వివిధ ఆహార ఉత్పత్తులపై క్రమం తప్పకుండా నిఘా,పర్యవేక్షణ, తనిఖీ నమూనాల సేకరణ నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## మై టిడిపి యాప్ గురించి విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమం..

టిడిపి పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్..



పోలవరం మై టిడిపి యాప్ ను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తప్పనిసరిగా తమ మొబైల్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ అన్నారు. పోలవరం మండల కేంద్రంలో ఆయన నివాసం వద్ద శుక్రవారం టిడిపి నాయకులకు , టిడిపి కుటుంబ సభ్యులకు బోరగం శ్రీనివాస్ మై టిడిపి యాప్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగాబోరగం శ్రీనివాస్ మాట్లాడుతూ మై టిడిపి యాప్ గురించి విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు. స్టేట్ నాయకులు నుండి బూత్ నాయకుల వరకు లీడర్ టు కేడర్ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఈ యాప్ ను ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జాతీయ, అంతర్జాతీయం నుండి గ్రామస్థాయి సమాచారం వరకు నిమిషాల వ్యవధిలో మై టిడిపి యాప్ లోతెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలవరంమండల అధ్యక్షులు మంగిన కొండ, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, ఐటీడీపీ మండల అధ్యక్షులు కోడి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల రాజా, ఇటుకలకోట మాజీ సర్పంచ్ తెల్లం సూరి చంద్రావు, మాజీ ఎంపీటీసీ ఏనుగులు శ్రీనివాస్, ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు, ఇళ్ల సత్యనారాయణ, రెల్లి కొండబాబు, పోసి బాబు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1 నుంచి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ మంత్రి సవిత



పెనుకొండ ఫిబ్రవరి 13:ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మూడో రోజు శాసనమండలిలో చేనేత రంగంపై చర్చ జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు మురుగుడు హనుమంతురావు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత సమాధానం ఇచ్చారు. నేతన్నలు పోగును వస్త్రంగా మార్చి మనుష్యుల ఆత్మగౌరవాన్ని కాపాడే మహానీయులని పపేర్కొన్నారు. చేనేతలకు తొలుత అండగా నిలిచింది ఎన్.టి. రామారావు ప్రభుత్వమని తెలిపారు. 2014-19లో నారా చంద్రబాబు నాయుడు పాలన చేనేతలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆప్కోను నిర్వీర్యం చేసి, కేంద్రం నుంచి వచ్చిన రూ.120 కోట్లను దారిమళ్లించిందని ఆరోపించారు. ఆ నిధుల రికవరీకి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందజేస్తామని మంత్రి వెల్లడించారు. మగ్గం నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేసే వారికి 500 యూనిట్లు ఉచితంగా ఇస్తామని చెప్పారు. దీంతో కుటుంబాలకు నెలకు, సంవత్సరానికి గణనీయమైన ఆదా కలుగుతుందని పేర్కొన్నారు. చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాల కొనుగోలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, ఆప్కోలో పాత స్టాక్ తొలగింపు చర్యలతో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. టాటా, తనేరియా, బిర్లా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, పలు జిల్లాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. కొత్త టెక్స్టైల్స్ పాలసీ ద్వారా రూ.10 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 2 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని, ప్రస్తుతం పెన్షన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి ఇప్పటివరకు రూ.495 కోట్లు చెల్లించామని వెల్లడించారు.

## అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు జిల్లా, ఏలూరు, ఫిబ్రవరి 13 ఏలూరు దేశవ్యాప్తంగా వినియోగదారులకు సురక్షితమైన ఆహార ఉత్పత్తుల లభ్యతను నిర్ధారించడానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఎల్ ) పూర్తిగా కట్టుబడి ఉందన్నారు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి ప్రతాప్రవో జాదవ్. దేశంలో అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల తయారీ, అమ్మకం మరియు వినియోగాన్ని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఆహార భద్రత మరియు ప్రమాణాల ( ఎఫ్ ఎస్ ఎస్. ) చట్టం, 2006 అమలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్న మంత్రి జాదవ్, ఈ సమస్యను పరిష్కరించడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఎల్. 'ఆజ్ సే థోడా కమ్' అనే అవగాహన చర్యను చేపట్టినట్లు వెల్లడించారు. దేశం అంతటా ఆహార భద్రత స్పృహ మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి సోషల్ మీడియాలో 'ఈట్ రైట్ ఇండియా' ఉద్యమం కింద ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఎల్."హర్ లేబుల్ కుచ్ కెహ్తే హై" అనే అవగాహన ప్రచారాన్ని కూడా చేపట్టిందన్నారు. ఈ అవగాహన ప్రచారం ఆహార లేబుళ్లపై వారి అవగాహనను పెంచడం ద్వారా సమాచారంతో కూడిన ఆహార ఎంపికలు చేసుకునేలా వినియోగదారులను శక్తివంతం చేయడంపై దృష్టి పెడుతుంది. ఆహార లేబుళ్లలో ఉత్పత్తి యొక్క పోషక విలువలు, పదార్థాలు వాటితో సంభవించే అలెర్జీ కారకాల గురించి కూడా లేబుళ్లలో కీలకమైన సమాచారం ఉంటుంది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఎల్. ఆహార భద్రత మరియు ప్రమాణాలలో భాగంగా "పాఠశాలలో పిల్లలకు సురక్షితమైన ఆహారం మరియు సమతుల్య ఆహారాల నిబంధనలు- 2020" ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఆహార మంత్రి ప్రతాప్రవో జాదవ్ తెలిపారు.అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల పోషక మరియు ఆరోగ్య ప్రభావాల గురించి వినియోగదారులకు తెలియచేయటంతోపాటు, నిరంతర తనిఖీలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి.. ఎఫ్ ఎస్ ఎస్. చట్టం, 2006 కింద నిర్దేశించిన నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలు ఉన్నాయా లేదో తనిఖీ చేయడానికి సంబంధిత రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఆహార భద్రతా విభాగాల అధికారులు ఏడాది పొడవునా వివిధ ఆహార ఉత్పత్తులపై క్రమం తప్పకుండా నిఘా, పర్యవేక్షణ, తనిఖీ నమూనాల సేకరణ నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## పరిగి మండలంలో పార్టీ సమావేశం నిర్వహణ



పరిగి రిగి మండలంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు 14 పంచాయతీల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులతో శుక్రవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండల టీడీపీ కన్వీనర్ ఎస్ఎన్ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ స్థాయి నాయకుల సమస్యలు మరియు పార్టీ బలోపేతంపై సమగ్ర చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కన్వీనర్లు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి, పటిష్టత కోసం అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని మండల కన్వీనర్ కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ డైరెక్టర్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య, ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, సోమప్ప, మండల జనరల్ సెక్రటరీ నాగరాజు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, లక్ష్మణరావు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గుంటిపల్లి తండాలో సీసీ రోడ్‌కు భూమిపూజ చేసిన టీడీపీ నాయకులు



గోరంట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, జుబో, చేనేత & జౌళి శాఖా మంత్రి సవిత ఆదేశాల మేరకు గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ పరిధిలోని గుంటిపల్లి తండాలో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు శు భారంభం చేశారు. గ్రామాభివృద్ధికి ఈ సీసీ రోడ్ దోహదపడుతుందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లలచెరువు చంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవికుమార్ నాయక్, బీజేపీజనసేన అధ్యక్షులు లక్ష్మీనారాయణ సంతోష్, యువదళం అధ్యక్షులు పచ్చా అశోక్, మాజీ సర్పంచ్ ఉత్తమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ విద్యాధరణి, సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, క్లస్టర్ ఇంచార్జులు రోహిత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు చలువ పందిరిలు, మరుగుదొడ్లు,బట్టలు మార్చుకునే గదులు సిద్ధం..

భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన

కాంట్రాక్టర్లు లోవిశెట్టి వీరబాబు, నునకాని ధర్మేంద్ర ..



పోలవరం ఫిబ్రవరి 13 () మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టిసీమ శ్రీ భద్రకాళి శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయనికి వచ్చే భక్తులకు ఇసుక తేనెల్లో 13 చలవ పందిర్లు, 40 తాత్కాలికి మరుగుదొడ్లు,40 బట్టలు మార్చుకునే గదులు పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచడం జరిగిందని కాంట్రాక్టర్లు లోవిశెట్టి వీరబాబు, నునకాని ధర్మేంద్ర లు తెలిపారు. పోలవరం మండలం వట్టిసీమ గోదావరి మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయం వద్ద ఫిబ్రవరి 14, 15 ,16 వ తేదీలలో మూడు రోజులపాటు పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతాయని ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు పట్టిసీమ శివ క్షేత్రానికి పరమశివుడిని దర్శించుకునేందుకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారుల ఆదేశాలతో వేగవంతంగా పనులు పూర్తి చేసి ఉత్సవాలకు ముందుగానే సిద్ధం చేయడం జరిగిందని కాంట్రాక్టర్లు లోవిశెట్టి వీరబాబు, నునకాని ధర్మేంద్ర లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు వచ్చే భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవాడ మున్సిపల్ స్టేడియం లో ప్రతిష్టాత్మకంగా లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్2026 నిర్వహణ.



విజయవాడ ప్రతినిధి 13 ఫిబ్రవరి 2026: లిక్రీడా మైదానాలు, డ్రెస్సింగ్ రూములు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు. లిఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో క్రీడ ఏర్పాటులను పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు శాసనసభశాసనమండలి సభ్యులకు సంబంధించిన లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్2026 నిర్వహణలో భాగంగా, ఈరోజు విజయవాడలోని



ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఉన్న క్రీడావేదికలు, మైదానాలు మరియు మౌలిక వసతులను శాప్ చైర్మన్ రవి నాయుడు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మరియు శాప్ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యులు పాల్గొనే ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా కార్యక్రమానికి ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.అలాగే నిర్వహణకు సంబంధించి క్రీడా మైదానాల స్థితి, డ్రెస్సింగ్ రూములు, గ్యాలరీలు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మెరుగుదలలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్2026 ద్వారా ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యత, స్నేహభావం మరింత బలోపేతమవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి మరియు మౌలిక వసతుల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందనడానికి ఈ క్రీడా వేడుక ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేసి లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ క్రీడా కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో క్రీడా సంస్కృతి మరింత విస్తరించడంతో పాటు ప్రజలకు కూడా సానుకూల సందేశం చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉన్నత ఉద్యోగాన్ని అందిపుచ్చుకున్న విజయశాంతి ప్రశంసనీయురాలు.

పంచాయతీ కార్యదర్శి నుంచి సాధారణ పరిపాలన అధికారినిగా ఉన్నత ఉద్యోగం సాధించిన విజయశాంతి.

జీకే వీధి మండలం తోకరాయి గ్రామం నుంచి అమరావతిలో సాధారణ పరిపాలన అధికారినిగా

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య.



అల్లూరి జిల్లా- చింతపల్లిమన్య ప్రాంతంలోని మారుమూల కుగ్రామంలో పుట్టి గ్రూప్ 2 పరీక్ష ద్వారా ఉన్నత ఉద్యోగాన్ని అందిపుచ్చుకున్న రెడ్డి విజయశాంతి ప్రశంసనీయురాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం వద్ద శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల ఆత్మీయ కలయిక సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించిన పాత్రికేయులు చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తిస్తూ గ్రూప్ 2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి సాధారణ పరిపాలన అధికారినిగా ఉన్నత ఉద్యోగాన్ని అందిపుచ్చుకున్న విజయశాంతిని ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో స్థానిక పాత్రికేయులు పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ లు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో మారుమూల జీ కే వీధి మండలం దారకొండ పంచాయతీ తోకరాయి గ్రామానికి చెందిన రెడ్డి విజయశాంతి చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తిస్తూ నేడు గ్రూప్-2 పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి అమరావతిలో సాధారణ పరిపాలన అధికారినిగా ఉన్నత ఉద్యోగాన్ని సంపాదించడం అభినందనీయమని కొనియాడారు. ఎక్కడ ఉన్న జన్మనిచ్చిన ప్రాంతాన్ని, ఉన్నత ఉద్యోగ కల్పనకు తోడ్పడిన ప్రదేశాన్ని మరచిపోరాదని సూచించారు. సాధారణ పరిపాలన అధికారినిగా విధులు నిర్వహిస్తూ మరిన్ని ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సీతామహాలక్ష్మి, తహసీల్దార్ శంకర రావు, ఈవోపీఆర్డి మూర్తి, మండల సీనియర్ అసిస్టెంట్ ఎన్.టి.రామారావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్), గౌరవాధ్యక్షుడు దయానంద్, ఏపీడబ్ల్యూజే ఎఫ్ యూనియన్ కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు షేక్ ఖాసిం వల్లి, ఆర్టిఐ సోమరాజు.ప్రజా గర్జన శ్రీనివాస్.అధిక సంఖ్యలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.



## నెల్లిమర్ల నియోజకవర్గ పూసపాట రేగ మండలం చింతపల్లి,ఎల్.పి. పాలెం గ్రామాలలో బిటి రోడ్లకు శంకుస్థాపన



భోగాపురం 2026 పిబ్రవరి 13:పూసపాటి రేగ మండలంలోని చింతపల్లి మరియు ఎల్. పి. పాలెం గ్రామాలలో బిటి రోడ్ల నిర్మాణానికి ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రోడ్ల నిర్మాణం అత్యంత కీలకమని అన్నారు. మంచి రహదారులు ఉంటే రవాణా సౌకర్యాలు మెరుగుపడి రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం మరియు పార్టీ కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు మాజీ జెడ్పీటీసీ అకిరి ప్రసాదరావు, టీడీపీ నాయకులు మైలపల్లి సింహాచలం, మైలపల్లి తాత, పసుపులేటి శ్రీను, జె.ఈ. తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టంగుటూరులో మూసీ నది పక్కన వంతెన, జాతీయ రహదారి 16 కి అనుసంధానం చేసేలా సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి డా. స్వామి వినతి

తక్షణమే స్పందించి వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డా. స్వామి



ప్రకాశంజిల్లా తూర్పు నాయుడు పాలెం ఫిబ్రవరి 13:ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో (పెడస్ట్రెయిన్ అండర్ పాస్ ) వంతెన నిర్మాణం మరియు జాతీయరహదారి 16 కి అనుసంధానం చేసేలా సర్వీసు రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా & రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి సంబందిత అధికారులను ఆదేశించారు. టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో (పెడస్ట్రెయిన్ అండర్ పాస్ ) వంతెన నిర్మాణం మరియు జాతీయ రహదారి 16 కి అనుసంధానం చేసేలా సర్వీసు రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి 13.10.2025 కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ లేఖ రాశారు. దీనికి స్పందించిన నితిన్ గడ్కరీ వంతెన నిర్మాణం, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి స్థలం, ఏర్పాట్లు పరిశీలించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని నితిన్ గడ్కరీ లేఖ ద్వారా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి తెలిపారు. తమ వినతిపై వెంటనే స్పందించి వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్న నితిన్ గడ్కరికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల కైవసానికి సమన్వయం అవసరం.

పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన టిడిపి మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు.



అల్లూరి జిల్లా- చింతపల్లి ఫిబ్రవరి 13:- మన్య ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం అవసరమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని కిటుముల పంచాయతీ సీకాయ బంధ గ్రామంలో శుక్రవారం పర్యటించిన ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ బలోపేతం, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గేమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, చెన్నకేశవ నాయుడు, బేతాళుడు, టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి రమణ, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు



యాడికి మండలం ఫిబ్రవరి 13:యాడికి పట్టణంలోని స్థానిక పాత శివాలయంనందు శ్రీ పార్వతి సమేత బోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ పార్వతి సమేత బోగలింగేశ్వర స్వామి పాత శివాలయం నందు శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురుస్వామి బొంబాయి రమేష్ నాయుడు, ఆలయ అర్చకులు దినేష్, నీలూరు శశిధర్,శివదీక్ష మండలి వారి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం చేయడం జరిగింది. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.



## సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థినికి అంతర్జాతీయ అవకాశం



పుట్టపర్తి జిల్లా ఫిబ్రవరి 3 –శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని షేక్ కరీష్మకు అరుదైన అంతర్జాతీయ అవకాశం లభించింది. సంస్కృతి కళాశాల ఆస్ట్రియా దేశానికి చెందిన ఆర్.ఐ.ఎస్.ఈ. సంస్థతో కలిసి నిర్వహిస్తున్న ఆర్.ఐ.టి. ప్రోగ్రామ్ ద్వారా ప్రతి ఆరు నెలలకు ఒక విదేశీ ఫ్యాకల్టీ క్యాంపస్‌కు వచ్చి విద్యార్థులకు శిక్షణ అందిస్తుండగా, ఈ ప్రోగ్రామ్‌లో మొదటి సంవత్సరం నుంచే ఎంపికైన కరీష్మ నాలుగు సంవత్సరాల పాటు నాలుగు మాడ్యూళ్లను విజయవంతంగా పూర్తి చేసి కోడింగ్‌లో మొదటి స్థానాన్ని సాధించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఆర్.ఐ.ఎస్.ఇ. ఆస్ట్రియా సంస్థలో ఇంటర్న్‌షిప్‌తో పాటు రూ.19,60,000 వార్షిక ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం లభించింది.పుట్టపర్తి మండలం వెంగళమ్మచెరువు గ్రామానికి చెందిన కరీష్మ తండ్రి రోజువారీ కూలీగా, తల్లి టైలర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.వీరి కుటుంబంలోని నలుగురు అక్కచెల్లెళ్లలో ఒకరైన ఆమె ప్రభుత్వ పాఠశాలలో చదువు పూర్తి చేసి కష్టపడి ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో ప్రేరణాత్మకం. ఈ ఘనతతో కరీష్మ కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.సంస్కృతి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఆమెను అభినందించారు. ప్రస్తుతం ఇలాంటి ఆర్.ఐ.టి. అంతర్జాతీయ ప్రోగ్రామ్ అవకాశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని సంస్కృతి కళాశాలకే ప్రత్యేకం కావడం గర్వకారణమని కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకుల వర్గాలు అభినందనలు వెల్లడించాయి.

## భోగాపురం మండలంలో వై ఎస్ ఆర్ సిపి సమీక్షా సమావేశాలు దిశానిర్దేశం చేసిన బడ్డుకొండ అప్పలనాయుడు



భోగాపురం 2026 ఫిబ్రవరి 14:వై ఎస్ ఆర్ సిపి జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల కమిటీలు, గ్రామ మరియు గ్రామ అనుబంధం విభాగాల కమిటీలు మరియు 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లు లు



ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా నేడు భోగాపురం మండలంలో గ్రామాల్లో పర్యటించి సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేసిన నెల్లిమర్ల నియోజకవర్గం సమన్వయ కర్త బడ్డుకొండఅప్పలనాయుడు గ్రామాలు :-రాజపులోవ ,తూడెం కార్యక్రమంలో పాల్గొన్న భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్ పి పి ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి శ్రీ సుందర హరీష్, ప్రభాకర్ రెడ్డి, భోగాపురం యువజన అధ్యక్షులు శీరపు గురునాధ్ రెడ్డి, సర్పంచ్ లు, ఎమ్ పి టీ సి లు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొడితే సహించేది లేదు. కందుకూరు నియోజకవర్గ అవినీతిపై నిప్పులు చెరిగిన బుర్రా

అభివృద్ధిని స్వాగతిస్తాం,

అలాగే లోపాలను ఎత్తిచూపుతాం

రేషన్ మాఫియా, గ్రావెల్ మాఫియా, మద్యం మాఫియా ఆపాల్సిందే

బావ ట్యాక్స్,బామ్మర్ది టాక్స్ దందాలు ఆపాల్సిందే

తిరుమల లడ్డు పాపం కూటమి ప్రభుత్వానిదే

కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసింది కూటమి ప్రభుత్వమే




ప్రకాశం జిల్లా కందుకూరు పిబ్రవరి 13:సాక్షాత్తు ముఖ్యమంత్రి పదవిలో ఉండి తిరుమల వెంకటేశ్వర స్వామిని రాజకీయాల కోసం వాడుకోవడం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు మాత్రమే చెల్లింది అని కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు.తిరుమల లడ్డు విషయంలో కూటమి నాయకులు అందరు కూడా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఈ లడ్డు విషయంపై వైయస్సార్సీపీ నాయకులు మాట్లాడితే వాళ్ళ ఇంటిపై దాడి చేయడం జైల్లో పెట్టించడం జరుగుతుంది. సుప్రీంకోర్టు సిట్ దర్యాప్తు చేసి లడ్డులో ఎటువంటి జంతువు కొవ్వు కలవలేదని రిపోర్ట్ ఇస్తే ఏదో ఒక రూపంలో పచ్చ మీడియా ద్వారా ప్రజలనీ నమ్మించాలని నానారకంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. మా గవర్నమెంటులో పనిచేసిన బోర్డు సభ్యులు ఇప్పుడు మీ ఎమ్మెల్యేలుగా గెలిచి బోర్డు సభ్యులుగా ప్రస్తుతం మీ గవర్నమెంట్లో కొనసాగుతున్నారు. వాళ్లకి తెలుసు ఏం జరిగిందో. కానీ వాళ్లు చెప్పినా కూడా వినకుండా తిరుమల లడ్డుని రాజకీయ లబ్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం వాడుకుంటుంది. నేను కూడా బోర్డు మెంబర్ గా పనిచేశాను. ఎప్పుడు కూడా కులమతాలకు అతీతంగా, రాజకీయాలు దేవుడు సన్నిధిలో చేయకుండా సేవ చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం ఇప్పుడు వేంకటేశ్వర స్వామిని కూడా రాజకీయంగా వాడుకోవడం చేస్తున్నారు. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.కందుకూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి చర్చకు రమ్మని మీరు అంటున్నారు. మీరు కందుకూరు పట్టణంలో డివైడర్లు వేసి, దానికి పచ్చ లైట్లు వేసి, పచ్చ తోరణాలు కట్టి ఇదే అభివృద్ధి అని మీరు ప్రచారం చేసుకుంటున్నారు.ఇదే అభివృద్ధి అయితే దీన్ని మేము స్వాగతిస్తున్నామని కందుకూరు పట్టణంలోని మంచినీటి సమస్య తీర్చింది దివంగత నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లోనేనని కందుకూరుకు రామతీర్థం మంచి నీటిని తీసుకువచ్చింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి హయంలో పూర్తి చేయడం జరిగింది. నిజమైన అభివృద్ధి అంటే ఇది. అలాగే ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రతి గ్రామంలో శాశ్వత సచివాలయ భవన నిర్మాణాలు, రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను, ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ది చేకూర్చిన ప్రభుత్వం వైయస్సార్సీపి ప్రభుత్వం. అలాగే వేలకోట్లతో రామాయపట్నం పోర్టును 65% మా ప్రభుత్వంలోనే పూర్తి చేయడం జరిగింది. మిగతా పనిని మీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ముందుకు సాగిన పరిస్థితి లేదు. కందుకూరు నియోజకవర్గం లో రేషన్ మాఫియా ఏ విధంగా ఉందంటే రాష్ట్రంలో కూడా ఎక్కడ ఇటువంటి పరిస్థితులు లేవు. ఇక్కడ జరిగే మాఫియా మీద మీ పత్రికలే పుంకాలు పుంకాలుగా కథనాలు రాస్తున్నారని. పేదల బియ్యం పక్కదారి పడుతుందని నేను ఎన్నోసార్లు హెచ్చరిస్తూ వస్తున్నాను. దీనిని సరిచేసి పేదలకు బియ్యం అందిస్తారని అనుకుంటే ఎదురుదాడికి దిగుతున్నారు. ఇదంతా నీ కనుసన్నల్లో జరుగుచున్నదని మీ ఎన్ఫోర్స్మెంట్ డిటి మీ మిల్లు ఓనర్ మధ్య సంభాషణ నా ఫోన్ నుంచి ఇప్పుడే పంపిస్తున్నాను వినండి ఏవిధంగా రేషన్ మాఫియా అనేది ఈ నియోజకవర్గంలో జరుగుతుందో అర్థం అవుతుంది. అలాగే నియోజకవర్గంలో గవర్నమెంట్ మద్యం షాపులు ప్రతి మండలానికి రెండు మూడు షాపులు ఇస్తే ఈ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెండు మూడు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. పేదల పక్షాన మా పోరాటం కొనసాగుతుందని నియోజకవర్గంలో రేషన్ మాఫియా గ్రావెల్,లిక్కర్ మాఫియా, పేకాట శిబిరాలు ఆపాల్సిందేనని నియోజకవర్గంలో ఎటువంటి అవినీతి జరిగినా ఎత్తిచూపుతామని

పేదల పక్షాన పోరాడుతాం వెనక్కి తగ్గేది లేదు అని మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ విలేకరులు సమావేశంలో మాట్లాడడం జరిగింది.

## శాసనసభలో అభివృద్ధి గళం కార్యాలయంలో ప్రజా సేవ సెంట్రల్ నియోజకవర్గాన్ని సమస్యలేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే మీాూ బొండా ఉమా లక్ష్యం

విజయవాడ (13 ఫిబ్రవరి 2026:విజయవాడ సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశానుసారం "ప్రజా దర్బార్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి & సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, ప్రభుత్వ పిఏ భార్గవ్ తదితరులు పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. వచ్చిన ప్రతి వ్యక్తిని ఓర్పుతో వినడం, వారి సమస్యలను నమోదు చేయడం, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే శాసనసభ సమావేశాల్లో పాల్గొని నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై గళమెత్తి మాట్లాడుతున్నప్పటికీ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో కార్యాలయ







సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజల వినతులను స్వీకరించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు, ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్యాలయం పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తుందని స్పష్టం చేశారు..ఈ సందర్భంగా మొత్తం 612 దరఖాస్తులు స్వీకరించబడినట్లు వెల్లడించారు, అందులో ఇళ్ల స్థలాల కోసం వినతులు, వృద్ధాప్య మరియు వికలాంగుల పెన్షన్ దరఖాస్తులు, స్వయం ఉపాధి కోసం తోపుడు బండ్లు, ఇస్త్రీ బండ్లు, టిఫిన్ బండ్లు కోరిన వారు, చిన్న వ్యాపారాల కోసం ఆర్థిక సహాయం కోరిన వారు, అలాగే స్థానిక స్థాయిలో నీరు, రహదారులు, కాలువలు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా ఉన్నట్లు తెలిపారు.అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చేయాలని ఆదేశించామని తెలిపారు. అత్యవసర సమస్యలకు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు, మిగిలిన సమస్యలను రాబోయే 3040 రోజుల్లో పరిష్కరించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడిందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంపై నిరంతర సమీక్ష నిర్వహించి, బాధితులకు సమాచారం అందించే విధానం కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెండు గంటల పాటు కొనసాగిన ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన కార్యక్రమ విజయాన్ని ప్రతిబింబిస్తోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తూ, ప్రతి కుటుంబం సమస్యల నుండి విముక్తి పొందే వరకు కృషి చేస్తామని తెలిపారు..సెంట్రల్ నియోజకవర్గాన్ని సమస్యలేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రజల సేవే పరమోన్నత కర్తవ్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం ఇదే విధంగా ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఎమ్మెల్యే కార్యాలయం కట్టుబడి ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో:- విజయవాడ సెంట్రల్ స్పెషల్ ఆఫీసర్ నాగ మల్లేశ్వర రావు, జోనల్ కమీషనర్ ప్రభు దాసు ,సిడిఓ జగదీశ్వరి, స్వర్ణాంధ్ర 2047 టీమ్,హౌసింగ్ ఏఈ ఇర్ఫాన్, విజయకృష్ణ సూపర్ బజార్ చైర్మన్ వెలగా సురేష్ , యంగ్ ప్రొఫెషనల్ . వెంకటేష్, సివిఏపి టీమ్ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి నాయకులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో నివాళ్లు ఆర్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జిల్లా మఠాధీశులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వాముల వారు శివైక్యం (మరణం) తీరని లోటని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంత సరస్వతి మహాస్వాముల వారు శుక్రవారం శివైక్యం చేయగా ధర్మపురిలోని శ్రీలక్ష్మినర్సింహాస్వామి వద్ద స్వామి



వారికి ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు మంత్రి తో కలిసి నివాళ్లు అర్పించారు ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వాముల వారు శివైక్యం ధర్మపురి శ్రీలక్ష్మినర్సింహాస్వామి ఆలయానికి తీరని లోటని అన్నారు. ధర్మపురి క్షేత్రంలో చేసే ప్రతి కార్యక్రమంలో స్వామి వారి ఆలోచనతో ముందుకు సాగామని మంత్రి అన్నారు. ధర్మపురి బ్రహ్మోత్సవాల నుంచి మొదలుకొని శివ కల్యాణం, వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఇలా ప్రతి కార్యక్రమానికి స్వామి సూచన ప్రకారం ముందుకు సాగామని మంత్రి అడ్లూరి అన్నారు మహాస్వాముల వారి ఆధ్వర్యంలో గతంలో వారి స్వామి వారి కల్యాణం చేశామని గుర్తు చేశారు. ధర్మపురి క్షేత్రంలో వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. కొన్ని కారణాల వలన తాను అంతిమ యాత్రకు హాజరు కాలేకపోతున్నప్పటి తన కుమారుడిని పంపించినట్లు మంత్రి తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని కోరుకుంటున్నట్లు మంత్రి వివరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతాం.. మంత్రి అడ్లూరి ...



జగిత్యాల జిల్లా ఫిబ్రవరిమున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి ఓటర్లు విలక్షణ తీర్పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను 15 స్థానాలు గాను 15 స్థానాల్లో గెలిపించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కనీసం ఖాతా ఓపెన్ చేయలేదు. ఎన్నికల్లో ధర్మపురి లో అన్ని తానే బీఆర్ఎస్ పార్టీని ముందుకు నడిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఘోర పరాభవం ఎదురైంది. మంత్రి అడ్లూరిపై వ్యక్తిగత ఆరోపణలు చేసినప్పటికీ అవి ఏమి పట్టించుకోని ఓటర్లు వినూత్న తీర్పునిచ్చి 15 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించారుమున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి లో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం చరిత్రలో గొప్ప విజయం గా భావించవచ్చని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మీడియాతో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని మంత్రి అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాత్రి పగలు కష్టపడి అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి అడ్లూరి హితవు పలికారు ధర్మపురి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగతమైన వ్యక్తిగతమైన ఆరోపణలు చేసినప్పటికీ అవి సత్యదూరమని భావించిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని మంత్రి అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గడిచిన రెండు సంవత్సరాలుగా విద్య, వైద్యం ఆరోగ్యం వంటి అంశాలతో పాటు రైజింగ్ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ముఖ్యమంత్రి ఆలోచన విజయతీరాలకు చేర్చిందని మంత్రి అడ్లూరి అన్నారు మున్సిపల్ ఎన్నికలు ఫలితాలతో పొంగిపోకుండా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రానున్న మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.



# ట్యాబ్లెట్లను వాడుతున్నా కూడా.. థైరాయిడ్ అదుపులోకి రావడం లేదంటే కారణాలు ఇవే..!

కాలేయాన్ని కాటు వేసే మహమ్మారిని గుర్తించే సరికొత్త ఆవిష్కరణ..



కాలేయానికి ప్రాణాంతకంగా మారే హెపటైటిస్-బి వైరస్‌ను గుర్తించడం ఇకపై మరింత సులభం కానుంది. సాధారణంగా ఈ వ్యాధి నిర్ధారణ కోసం పెద్ద పెద్ద ల్యాబొరేటరీలు, ఖరీదైన యంత్రాలు, రోజుల కొద్దీ నిరీక్షణ తప్పనిసరి. కానీ, ఆస్ట్రేలియాకు చెందిన కిర్బీ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఇప్పుడు ఒక విప్లవాత్మక 'ఫింగర్‌స్టిక్' (ఖీఱఅస్త్రవతీర్‌ఱషఏ) పరీక్షను అందుబాటులోకి తెచ్చారు.

ఆస్ట్రేలియాలో ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రయల్ హెపటైటిస్ బి డి ఎన్ ఏ కు సంబంధించిన ఒక సాధారణ ఫింగర్‌స్టిక్ పరీక్ష అనేది ప్రామాణిక ప్రయోగశాల పరీక్ష వలె ఖచ్చితమైనదని, మారుమూల ప్రాంతాలలో ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు.

ఏమిటీ ప్రత్యేకత ఏమిటంటే..?

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పద్ధతుల్లో సిరల నుంచి రక్తాన్ని సేకరించి ల్యాబ్‌కు పంపాల్సి ఉంటుంది. కానీ ఈ కొత్త విధానంలో డయాబెటిస్ పరీక్షలాగే వేలిపై చిన్న సూదితో గుచ్చి, ఒక చుక్క రక్తంతో పరీక్ష నిర్వహించవచ్చు. దీని కోసం రోజుల తరబడి వేచి చూడక్కర్లేదు. కేవలం 60 నిమిషాల్లోనే ఫలితం వెల్లడవుతుంది. ఈ పాయింట్ ఆఫ్ కేర్ (ూూజ) పరీక్షా ఫలితాలు, ఖరీదైన ల్యాబ్ పరీక్షలతో సమానమైన కచ్చితత్వాన్ని కలిగి ఉన్నట్లు క్లినికల్ ట్రయల్స్‌లో తేలింది.

ఎందుకు ముఖ్యం అంటే..?

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 25.4 కోట్ల మంది ఈ వైరస్‌తో బాధపడుతుంటే, అందులో కేవలం 10 శాతం మందికి మాత్రమే తమకు ఇన్ఫెక్షన్ ఉందనే విషయం తెలుస్తోంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉండేవారికి సరైన పరీక్షా కేంద్రాలు అందుబాటులో లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఈ కొత్త విధానం వల్ల మారుమూల గ్రామాల్లో సైతం సులభంగా పరీక్షలు నిర్వహించి, వెంటనే చికిత్స ప్రారంభించే అవకాశం ఉంటుంది" అని పరిశోధనకు నాయకత్వం వహించిన ప్రొఫెసర్ గెయిల్ మాథ్యూస్ తెలిపారు.

సకాలంలో గుర్తిస్తే..

హెపటైటిస్-బి ని సకాలంలో గుర్తిస్తే కాలేయం దెబ్బతినకుండా (జఱతీతీష్త్రశీంఱం), కాలేయ క్యాన్సర్ బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చు. 2030 నాటికి హెపటైటిస్-బి రహిత ప్రపంచాన్ని నిర్మించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) లక్ష్యానికి ఈ ఆవిష్కరణ పెద్ద ఊతాన్నిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది కూడా చదవండి..ఖుఋతీఱఅఎ : మైక్రోప్లాస్టిక్స్ ముప్పును తొలగించే అస్త్రం.. 'చింతపండు'.. తాజా పరిశోధనలో వెల్లడి..




గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి

# జీవనశైలి, ఆహారం హోమియోపతి చికిత్సల ప్రభావాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?




హోమియో మందులు వాడేటప్పుడు ఆహార నియమాలు పాటించాలా..?హోమియోపతి అంటే ఏమిటి..?అది ఎలా పని చేస్తుంది? హోమియోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? హోమియోపతి చికిత్స ఫలితాల విషయంలో సాధారణంగా ఎంత సమయం పడుతుంది..? ఒక నిర్దిష్ట పరిస్థితికి హోమియోపతి నివారణను ఎలా ఎంచుకోవాలి? హోమియోపతి చికిత్స ద్వారా ఎలాంటి వ్యాధులు తొందరగా నయమవుతాయి..? ఈ అంశాలకు సంబంధించి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు మధు వారణాసి సాక్షిలైఫ్ కు వివరించారు. ఈ కింది వీడియో చూసి ఆ విశేషాలు ఆయన మాటల్లోనే తెలుసుకోండి. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హోమియోపతి సురక్షితమేనా..? హోమియోపతి ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉండే నిర్దిష్ట పరిస్థితులు లేదా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? చికిత్స ప్రక్రియలో హోమియోపతి ప్రాక్టీషనర్ ఏ పాత్ర పోషిస్తాడు? హోమియోపతి మందులు ఎలా తయారు చేస్తారు? సాంప్రదాయ వైద్యంతో పోలిస్తే హోమియోపతి వైద్యం ఎలా పనిచేస్తుంది? దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయా? హోమియోపతి మందులు పనిచేసే విషయంలో శాస్త్రీయ ఆధారాలేమైనా ఉన్నాయా..? సాంప్రదాయ వైద్య చికిత్సలతో పాటు హోమియోపతి మందులు తీసుకోవచ్చా..? క్యాన్సర్ కు హోమియోపతిలో చికిత్స ఉందా..? దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు హోమియో వైద్యంతో తగ్గుతాయా..? హోమియో మందులు తీసుకుంటే ఏమేమి తినకూడదు..? హోమియోపతి వైద్య విధానంలో ఎలాంటి వ్యాధులు తొందరగా తగ్గుతాయి..? అల్లోపతి మందులతో పాటు హోమియోపతి మందులు వాడొచ్చా..? దీనివల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయా..?




# అంతరిక్షంలో ప్రసవం.. సురక్షితమేనా..?




మనుషులు విశ్వాంతరాళంలో విస్తరించాలనే ఆలోచనతో ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తున్నారు శాస్త్రవేత్తలు. అంగారకుడిపై కాలనీలు, చంద్రునిపై నివాసాల గురించి చర్చ జరుగుతోంది. అయితే, అంతరిక్షంలో మానవ మనుగడ సాగాలంటే అక్కడ పునరుత్పత్తి సాధ్యమేనా? గర్భధారణ, ప్రసవం సురక్షితంగా జరుగుతాయా? అన్న అంశంపై ఇటీవల జరిగిన పరిశోధనలు దిగ్భ్రాంతి కలిగించే విషయాలను వెల్లడించాయి.

అంతరిక్షంలో..

'రిప్రొడక్టివ్ బయోమెడిసిన్ ఆన్‌లైన్' జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో అంతరిక్షంలో ప్రసవం ఏమాత్రం సురక్షితం కాదు. భూమికి దూరంగా, అనంతవాయువుల మధ్య ఉండే వాతావరణం మానవ పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రధాన అడ్డంకులు ఏంటి..?

అంతరిక్షంలో ఉండే శక్తివంతమైన కాస్మిక్ కిరణాలు మన కణాల్లోని ఐచీూను దెబ్బతీస్తాయి. ఇది పురుషుల్లోని శుక్రకణాలను, మహిళల్లోని అండాలను బలహీనపరుస్తుంది. ఫలితంగా పిండం ఎదుగుదల ఆగిపోవడం లేదా జన్యుపరమైన లోపాలు తలెత్తే ప్రమాదం ఉంది.

సూక్ష్మ గురుత్వాకర్షణ ..

భూమిపై ఉండే గురుత్వాకర్షణ శక్తి పిండం అభివృద్ధికి, గర్భాశయంలో శిశువు స్థితికి ఎంతో కీలకం. శూన్యంలో పిండం ఎదుగుదల ఎలా ఉంటుందనే దానిపై జంతువులపై జరిపిన ప్రయోగాలు మిశ్రమ ఫలితాలను ఇచ్చాయి. ఒత్తిడి - రిథమ్.. అంతరిక్ష ప్రయాణాల్లో కలిగే మానసిక ఒత్తిడి, నిద్ర వేళల్లో మార్పులు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి.

పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం..

సుదీర్ఘకాలం అంతరిక్షంలో గడిపే వ్యోమగాముల్లో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. రేడియేషన్ ప్రభావం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ముప్పు కూడా పొంచి ఉంది. తక్కువ కాలం ప్రయాణించే వారిపై పెద్దగా ప్రభావం ఉండకపోయినప్పటికీ.. అక్కడే నివాసం ఉండాలనుకునే వారికి మాత్రం ఇది పెను సవాలే.

అంతరిక్షంలో మానవ కాలనీలు ఏర్పాటు చేయడం సాంకేతికంగా సాధ్యమే కావొచ్చు. కానీ, ఒక ప్రాణం భూమికి వెలుపల సురక్షితంగా జన్మించగలదా? అన్న ప్రశ్నకు సైన్స్ వద్ద ఇంకా పూర్తిస్థాయి సమాధానం లేదు. దీనిపై మరిన్ని లోతైన పరిశోధనలు జరగాల్సి ఉంది.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# ఆకు కూరలు వండి తిందామా!




పచ్చదనంతో నిండిన ఆకుకూరల్లో పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తాయనీ మనకు తెలుసు. కానీ, కొన్ని ఆకుకూరలను ఉడికించి తినడం వల్ల వాటి పోషక విలువలు రెట్టింపు అవుతాయి అంటున్నారు నిపుణులు.

అవేంటంటే.. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాల్షియం, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకునే ఆస్కారం ఉంది. పాలకూరను ఉడికిస్తే దీనిలోని ఆమ్ల శాతం తగ్గి పోషకాలు అందడంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలా అని ఎక్కువ సమయం ఉడికించడం కూడా మంచిది కాదు. విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండే మునగాకు ఉడికించి తింటే అందులో పోషకాలు పెరుగుతాయి. ఇవి శరీరంలో వాపు, మంటలను తగ్గిస్తాయి. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. యాంటీఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి. కెలోరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉండే బచ్చలిని ఉడికించి తినడం మేలు. ఇలా చేయడంవల్ల దానిలో బీటా కెరోటిన్, మెగ్నీషియం స్థాయులు పెరుగుతాయి. అంతేకాదు, దీన్నుంచి లభించే విటమిన్ ఎ, సి, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి సమపాళ్లలో అందుతాయి.






అయితే కొన్ని ఆకుకూరల్ని మాత్రం సన్నని సెగమీద కొంచెం నూనెతో వేయించడం వల్ల పోషకాలు పెరుగుతాయి. వాటిలో తోటకూర ఒకటి. దీన్ని వేయించడం వల్ల ఫోలేట్, విటమిన్ సి పెరిగి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. మెంతికూరను వేయిస్తే పాలీఫినాల్స్ పెరిగి జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.

అవేంటంటే.. పచ్చదనంతో నిండిన ఆకుకూరల్లో పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తాయనీ మనకు తెలుసు. కానీ, కొన్ని ఆకుకూరలను ఉడికించి తినడం వల్ల వాటి పోషక విలువలు రెట్టింపు అవుతాయి అంటున్నారు నిపుణులు.

# అతి వద్దు సుమీ!



అమ్మాయిలకు అందంపైనా, ఆరోగ్యంపైనా స్పృహ రోజు రోజుకీ పెరుగుతోంది. దీంతో తక్కువ సమయంలోనే బరువు తగ్గాలని కొందరు... దృఢంగా మారిపోవాలని మరికొందరు అతిగా వ్యాయామాలు చేస్తున్నారు. ఇలా చేస్తే ప్రయోజనాల సంగతి దేవుడెరుగు... దుష్ప్రభావాలు తప్పవంటున్నారు నిపుణులు. అది ఎలాంటి పరిస్థితికి దారితీస్తుందో తెలుసా?

ఒత్తిడి పెరుగుతుంది...

వ్యాయామం చేయడం వల్ల ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తాయి. అయితే, మితిమీరి వర్కవుట్స్ చేయడం వల్ల కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా ఎక్కువగా విడుదలవుతుంది. దీంతో శరీరమే కాదు... మనసూ అలసిపోతుంది. కాబట్టి తీసుకునే ఆహారాన్ని బట్టి రోజూ 45 నిమిషాల నుంచి గంట వరకూ కసరత్తులకు కేటాయించుకుంటే సరిపోతుంది.

ఎక్కువ తినేలా చేస్తుంది...

అధిక వ్యాయామం వల్ల గ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. దీంతో కసరత్తులతో కరిగించిన కెలొరీలు కంటే ఎక్కువగా ఆహారం తీసుకునేలా చేస్తాయి. దీంతో నాజూగ్గా మారాలన్న లక్ష్యం పక్కకెళ్లి... మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంది.

హార్మోన్ల హెచ్చుతగ్గులు...

మితంగా చేసే వ్యాయామం... హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. అదే విశ్రాంతి లేకుండా అతిగా చేస్తే శరీరంపై ఒత్తిడి పెరిగి అవి హెచ్చుతగ్గులకు గురవుతాయి. ముఖ్యంగా కార్టిసాల్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యి ఇతర హార్మోన్లను దెబ్బతీస్తుంది. ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ తగ్గుతాయి. నెలసరిని క్రమం తప్పిస్తాయి. భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల బారిన పడేలానూ చేస్తాయి. కాబట్టి ఆ సమయం గంట దాటకుండా ఉంటే మేలు

# అవసరంలేకున్నా యాంటీబయోటిక్స్ వాడితే ప్రాణాపాయం.. ఐఎంఏ హెచ్చరిక





చిన్నపాటి జ్వరం వచ్చినా, ఒళ్లు నొప్పులు అనిపించినా వెంటనే మెడికల్ షాప్ కి వెళ్లి యాంటీబయోటిక్స్ కొనేస్తున్నారా? అయితే మీకు ప్రాణాపాయం తప్పదు..! యాంటీబయోటిక్స్‌ను విచక్షణారహితంగా వాడటం వల్ల మానవాళికి 'యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్' అనే అదృశ్య ముప్పు పొంచి ఉందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'ఇండియన్ మెడికల్ అసోసియేషన్' సహకారంతో దేశవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఏఎంఆర్..

సాధారణంగా శరీరంలోని హానికారక బ్యాక్టీరియాను చంపడానికి యాంటీబయోటిక్స్ వాడతాం. అయితే అవసరం లేకున్నా వాడటం లేదా డాక్టర్ చెప్పిన కోర్సును మధ్యలోనే ఆపేయడం వల్ల సదరు బ్యాక్టీరియా ఆ మందులను తట్టుకునే శక్తిని పెంచుకుంటుంది. ఫలితంగా భవిష్యత్తులో ఆ మందులు శరీరంలో పని చేయవు. చివరకు చిన్నపాటి ఇన్ఫెక్షన్లు కూడా నయం కాక ప్రాణాపాయానికి దారితీస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ఇప్పటికే ూవీ=ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది.

వినూత్న కార్యక్రమాలు..

ఈ ముప్పును అరికట్టేందుకు 12 రాష్ట్రాల్లోని ప్రతి జిల్లాలోనూ వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలు, నివాస సముదాయాల్లో వైద్యులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టి ప్రజలకు 'ఏఎంఆర్' తీవ్రతను వివరించారు. తప్పుడు మందుల వినియోగం వల్ల చికిత్స విఫలమైన కేసులను ఉదహరిస్తూ నిపుణులు ప్రజలను అప్రమత్తం చేశారు. కేవలం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే యాంటీబయోటిక్స్ వాడాలని స్పష్టం చేశారు.

ఎ ౕ ౣ ద ౘ ౢ య ల ౢ

ఏమంటున్నారంటే..?

జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్ పనిచేయవు. కాబట్టి సొంత వైద్యం వద్దు. డాక్టర్ ఐదు రోజులు మందులు వాడాలని చెబితే, రెండు రోజుల్లో నయం అయిందని ఆపేయకూడదు. దీనివల్ల బ్యాక్టీరియా మందులను తట్టుకునేలా రూపాంతరం చెందుతుంది. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన నీరు తాగడం ద్వారా ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవచ్చు. తద్వారా యాంటీబయోటిక్స్ అవసరమే పడదు. ఈ రోజు మనం వాడుతున్న అనాలోచిత యాంటీబయోటిక్స్, రేపటి తరం చికిత్సకు మందులే లేకుండా చేస్తున్నాయి.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# సెకండ్ ఇన్నింగ్స్ కు సమంత ప్రీ ప్లాన్స్





ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన సమంత రుత్ ప్రభు కెరీర్ ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగే దశలో ఉంది. వ్యక్తిగత జీవితంలో జరిగిన పరిణామాలు, మొదటి వివాహం, అనంతర విడాకులు, ఆరోగ్య సమస్యలు, ఆమె సినీ కెరీర్ ను కాస్త నెమ్మదించేలా చేశాయి. అయితే ఇప్పుడు మళ్లీ వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సమంత, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. కానీ ఈసారి ఆమె తీసుకుంటున్న నిర్ణయాలు గతానికి భిన్నంగా ఉన్నాయి.

**మా ఇంటి బంగారంకు రాజ్ క్రియేటివ్ ఇన్‌పుట్స్**

సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఆమె భర్త రాజ్ నిడిమోరు ప్రెజెంటర్‌గా ఉండటమే కాకుండా క్రియేటివ్ ఇన్‌పుట్స్ కూడా ఇస్తున్నట్టు సమాచారం. రాజ్-డీకే జంట ఇప్పటికే అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ప్రముఖ ఓటీటీ వేదికలపై సక్సెస్‌ఫుల్ వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంతో సమంత కూడా తన కెరీర్ దిశను ఓటీటీ వైపు మళ్లిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది.

**వెబ్‌సిరీస్ కథలపై సమంత ఆసక్తి**

ఇటీవల ఆమెను సంప్రదిస్తున్న దర్శకులకు కేవలం సినిమాల కథలు కాకుండా వెబ్ సిరీస్ కాన్సెప్ట్‌లను కూడా తీసుకురావాలని సమంత సూచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇది కేవలం ట్రెండ్‌ను అనుసరించడం మాత్రమే కాకుండా వ్యూహాత్మక నిర్ణయంగా కూడా భావించవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో సిల్వర్ స్క్రీన్ హీరోయిన్లకు తీవ్ర పోటీ ఉంది. పైగా సమంత గతంలో చేసిన గ్లామర్, కమర్షియల్ పాత్రల తరహా పాత్రలను ఇప్పుడు తిరిగి చేయాలనే ఉద్దేశం ఆమెకు లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఓటీటీ వేదికలు మాత్రం కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే స్థలంగా మారాయి. వయస్సు, ఇమేజ్ పరిమితులు లేకుండా విభిన్న పాత్రలను పోషించే అవకాశాలు అక్కడ ఎక్కువగా ఉన్నాయి. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ద్వారా ఇప్పటికే పాన్-ఇండియా స్థాయిలో తన ప్రతిభను చాటుకున్న సమంతకు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు మరింత విస్తృతమైన అవకాశాలను అందించగలవు.

అంతేకాదు, థియేటర్లలో ఇటీవల స్టార్ హీరోయిన్ల సినిమాలకు కలెక్షన్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం కూడా ఒక వాస్తవం.

ఈ నేపథ్యంలో సమంత తీసుకుంటున్న ఈ కొత్త దారి ఆమె కెరీర్‌కు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించవచ్చు. స్టార్ ఇమేజ్ కంటే కంటెంట్ ఆధారిత పాత్రలను ఎంచుకుంటూ, ఓటీటీ-థియేటర్ మధ్య సమతుల్యత సాధించే ప్రయత్నంలో సమంత ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తానికి, సమంత రెండో ఇన్నింగ్స్‌ను మరింత ప్లాన్డ్‌గా, వ్యూహాత్మకంగా ఆడేందుకు సిద్ధమవుతోంది.



## ఫ్లాపుల్లో ఉన్న స్టార్ హీరోని బయటపడేసే రియల్ హీరో ఇతడేనా?

అతడు ముసలోడు.. పనైపోయిందని అనుకున్నారు--.. కానీ అతడు లేట్ ఏజ్‌లోను భళ్లూక పట్టు పడుతున్నాడు! బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లతో మతులు పోయే ట్రీటిస్తున్నాడు. ఇంతకీ ఈ లేటు వయసు ఘాటు హీరో ఎవరో పరిచయం చేయాలా? బాలీవుడ్ వెటరన్.. ది గ్రేట్ సన్నీడియోల్ గురించే ఇదంతా. వరుస సీక్వెల్స్‌తో దుమ్ము లేపుతున్న సీనియర్ హీరో సన్నీడియోల్ ఇటీవలే -బార్డర్ 2-తోను బంపర్ హిట్టు కొట్టాడు. ఇంతకుముందు గద్దర్ 2 అతడి కెరీర్ కంబ్యాక్ అవ్వడానికి బిగ్ బూస్ట్ ఇచ్చింది. పూర్తిగా డియోల్ శకం ముగిసింది! అనుకుంటున్న తరుణంలో కొన్నేళ్ల పాటు బయటి ప్రపంచానికి కనిపించని సన్నీడియోల్.. ఉన్నట్టుండి గద్దర్ 2 తో సక్సెస్ స్ట్రీక్ లోకి దూసుకొచ్చాడు. గద్దర్ 2 చిత్రం 500కోట్ల క్లబ్ లో చేరింది. ఇప్పుడు మరో సీక్వెల్ చిత్రం బోర్డర్ 2 కూడా ఏకంగా 400కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం. ఇలాంటి తరుణంలో ఇప్పుడు అతడు నటించిన లాహోర్ సీక్వెల్ -లాహోర్ 1947- విడుదలకు సిద్ధమవుతోంది. లేటు వయసులో దుమ్ము లేపుతున్న స్టార్ హీరో ఈసారి తన స్నేహితుడు అమీర్ ఖాన్ తో కలిసి పని చేస్తుండడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టి -లాహోర్ 1947-పైనే ఉంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. అతడిని మళ్ళీ ఫామ్‌లోకి వచ్చిన మాస్ హీరో సన్నీ డియోల్ గట్టెక్కిస్తాడా? అనేది ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ౘాశ్రీంశీ =ఋుం - సెకండ్ ఇన్నింగ్స్ కు సమంత ప్రీ ప్లాన్స్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమీర్ ఖాన్‌కు ఇది చాలా కీలకమైన సినిమా. -లాల్ సింగ్ చడ్డా- ఫ్లాప్ తర్వాత అమీర్ నిర్మాతగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. లాహోర్ సీక్వెల్ కి రాజ్ కుమార్ సంతోషి దర్శకత్వం వహిస్తుండటంతో దీనిపై మరిన్ని అంచనాలు పెరిగాయి. ఇక సన్నీ డియోల్ - రాజ్‌కుమార్ సంతోషి కాంబినేషన్ (ఘాయల్, ఘాతక్, దామిని) అంటేనే బాక్సాఫీస్ వద్ద ఒక సెన్సేషన్. దానికి అమీర్ ఖాన్ నిర్మాణ విలువలు తోడవ్వడం సినిమాపై భారీ అంచనాలను పెంచింది. గద్దర్ 2తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సన్నీ డియోల్ -బోర్డర్ 2-తోను మరో బ్లాక్ బస్టర్ కొట్టారు. ఇప్పుడు -లాహోర్ 1947- కూడా హిట్ అయితే పీరియడ్ డ్రామాతో అతడు హ్యాట్రిక్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 13న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల కానుంది. దేశభక్తి నేపథ్యంలో సాగే సినిమాలకు ఆగస్ట్ 15 మంచి సీజన్. -గద్దర్ 2- కూడా ఇదే సమయంలో వచ్చి రికార్డులు సృష్టించింది. అందువల్ల ఇప్పుడు లాహోర్ సీక్వెల్ కూడా ఘనవిజయం సాధిస్తుందని భావిస్తున్నారు. ఈ చిత్రంతో చాలా కాలం తర్వాత ప్రీతి జింటా రీఎంట్రీ ఇస్తుండటం ప్రేక్షకుల్లో మరో ఆకర్షణగా మారింది. విభజన కాలం నాటి ఎమోషనల్ పీరియడ్ డ్రామాలో ప్రీతి పాత్ర ఏమిటన్నది వేచి చూడాలి. అమీర్ ఖాన్ జాతకం మారుతుందా? వరుస బ్లాక్ బస్టర్లతో దూకుడు మీద ఉన్న సన్నీడియోల్.. ఫ్లాపుల్లో ఉన్న తన స్నేహితుడు అమీర్ ఖాన్ జాతకం మార్చేస్తాడని అంతా భావిస్తున్నారు. అమీర్ ఖాన్ లాహోర్ 1947 చిత్రానికి కేవలం నిర్మాతగానే కాకుండా, ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనిపిస్తారని టాక్ ఉంది. కంటెంట్ మీద విపరీతమైన పట్టున్న రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించడం ప్లస్ కాగా, సన్నీ డియోల్ మాస్ ఇమేజ్‌ను సరిగ్గా వాడుకుంటే ఇది అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌కు పూర్వ వైభవం తీసుకురావడం ఖాయమని అంచనా వేస్తున్నారు. 60 ప్లస్ వయసులోనూ బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొడుతూ డియోల్ సాబ్ నిజంగా ఆదర్శంగా మారారు.

## ఏఐ మార్ఫింగ్ కి చెక్?.. స్పెషల్ ప్లాన్ తో స్టార్ హీరోయిన్స్!



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్లకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను పర్మిషన్ లేకుండా సోషల్ మీడియాలో ఎక్కువగా యూజ్ చేస్తున్న వేళ.. పలువురు యాక్ట్రెస్ లు కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఎక్స్ సహా పలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- ఏఐ సహాయంతో పిక్స్ ను మార్ఫ్ చేసి వైరల్ చేయడం వారిలో ఆందోళన కలిగిస్తోంది. రీసెంట్ గా కొందరు స్టార్ హీరోయిన్ల ఫోటోలు ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి ట్రెండ్ చేయడం చర్చనీయాంశమైంది. యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ కు సంబంధించిన బికినీ పిక్స్ తోపాటు రష్మిక మందన్న పుష్ప 2 సినిమాలోని సాంగ్స్ స్టిల్స్ ను ఏఐ ద్వారా మార్ఫ్ చేసి కొందరు నెటిజన్లు పోస్ట్ చేశారు. ఫేస్ మాత్రం అదే ఉంచి.. మిగతా పార్ట్స్ కు సంబంధించి మార్పులు చేసి ఫేక్ ఫోటోస్ ను వైరల్ చేయడం.. హీరోయిన్లకు అసౌకర్యానికి గురి చేస్తోంది. దీంతో ఇలాంటి ఘటనలపై పలువురు హీరోయిన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పర్సనల్ రెస్పెక్ట్, ప్రైవసీకి భంగం కలిగేలా మార్ఫింగ్ లు జరుగుతుండటంతో.. అంతా కలిసి రెస్పాండ్ అవ్వాలని భావిస్తున్నారట. అందుకే త్వరలో కొందరు స్టార్ హీరోయిన్స్ అంతా కలిసి ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి, తదుపరి చర్యలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో కేవలం పర్సనల్ గా రెస్పాండ్ అవ్వడం కన్నా.. ఒక టీమ్ గా ఏర్పడి అఫీషియల్ గా ప్రభుత్వాన్ని ఆశ్రయించాలని ప్లాన్ చేస్తున్నారట. ఏఐ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టపరమైన రక్షణ కల్పించాలని.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లకు నిబంధనలు పెంచాలని కోరనున్నట్లు సమాచారం. ఇప్పటికే దేశంలో సైబర్ రూల్స్ ఉన్నప్పటికీ.. అవి మార్ఫింగ్ పిక్స్ ను అడ్డుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే సెలబ్రిటీలే కాకుండా సాధారణ మహిళలు కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. ఆ అంశంపై పెద్ద ఎత్తున చర్యలు అవసరమని సినీ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. స్టార్ హీరోయిన్లు ముందుకు వచ్చి పోరాటం చేస్తే...

ఇతరులకు కూడా రక్షణ కలిగే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారట. ఏదేమైనా ఇప్పుడు ఆ విషయంపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం అన్ని రంగాలను ఏలుతున్న ఏఐ టెక్నాలజీ అభివృద్ధి ఎంత ఉపయోగకరమో.. దాని దుర్వినియోగం అంత డేంజర్ అని ఇప్పటికే పలు ఘటనలు ప్రూవ్ చేశాయి. ఇప్పుడు పర్సనల్ రెస్పెక్ట్ ను కాపాడుకునేందుకు పలువురు హీరోయిన్లు తీసుకునే చర్యలపై సినీ వర్గాలతో పాటు అభిమానుల్లో కూడా ఆసక్తి నెలకొంది. త్వరలోనే ఆ విషయంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

## మళ్లీ రేస్‌కు రెడీ అవుతున్న కల్యాణ్‌రామ్!





కెరీర్ ప్రారంభం నుంచి న్యూ టాలెంట్‌ని ఎంకరేజ్ చేస్తూ వస్తున్నారు హీరో నందమూరి కల్యాణ్ రామ్. ఈ ప్రయాణంలో బ్లాక్ బస్టర్ హిట్‌లతో పాటు భారీ డిజాస్టర్లని కూడా చవి చూశారు. అయినా సరే కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడం మాత్రం ఆపలేదు. అతనొక్కడే, హరే రామ్, పటాస్ వంటి సినిమాలతో టాలెంటెడ్ డైరెక్టర్స్‌ని ఇండస్ట్రీకి అందించారు. కల్యాణ్ రామ్ పరిచయం చేసిన అనిల్ రావిపూడి ఇప్పుడు వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకుంటూ హిట్ మెషీన్ అనిపించుకుంటున్నారు. ౘాశ్రీంశీ =ఋుం - ఫ్లాపుల్లో ఉన్న స్టార్ హీరోని బయటపడేసే రియల్ హీరో ఇతడేనా? ఇదే తరహాలో మరి కొంత మంది డైరెక్టర్లని పరిచయం చేశారు కానీ పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో ఫ్లాపులు ఎదుర్కోవాల్సి వచ్చింది. -బింబిసార-తో వశిష్టని దర్శకుడిగా పరిచయం చేసి సూపర్ హిట్ అందుకున్నారు. మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఆ తరువాత కూడా ముగ్గురు కొత్త డైరెక్టర్లని పరిచయం చేస్తూ కల్యాణ్ రామ్ చేసిన ప్రయోగాలు -అమిగోస్-, ది డెవిల్, అర్జున్ సన్నాఫ్ వైజయంతీ తీవ్ర నిరాశకు గురి చేశాయి. సక్సెస్ అవుతాయని కల్యాణ్ రామ్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేకపోయాయి. ౘాశ్రీంశీ =ఋుం - రణ్ వీర్ (శ) హృతిక్ రోషన్.. ఎవరు బెస్ట్ డాన్? దీంతో దాదాపు ఏడాది బ్రేక్ ఇచ్చిన కల్యాణ్ రామ్ మళ్లీ రేస్‌కు రెడీ అవుతున్నాడు. ఈ సారి కూడా మరో కొత్త దర్శకుడికి అవకాశం ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. కల్యాణ్ రామ్ దర్శకుడిగా పరిచయం చేయబోతున్నది మరెవరినో కాదు పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించి రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన -పుష్ప-, -పుష్ప 2- చిత్రాలకు డైలాగ్స్ అందించిన రైటర్ శ్రీకాంత్ విస్సా ని దర్శకుడిగా పరిచయం చేయబోతున్నాడు.

దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఆల్ రెడీ స్టార్ట్ అయింది. ౘాశ్రీంశీ =ఋుం - సెకండ్ ఇన్నింగ్స్ కు సమంత ప్రీ ప్లాన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని -అర్జున్ సన్నాఫ్ వైజయంతీ- ముప్పా అశోక్ వర్ధన్ నిర్మించబోతున్నాడని తెలిసింది. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ -పుష్ప-తో పాటు పలు హిట్ సినిమాలకు డైలాగ్స్ అందించిన శ్రీకాంత్ విస్సా చెప్పిన కథ నందమూరి కల్యాణ్‌రామ్‌కు ఎంతగానో నచ్చిందట. గత ఏడాది ఎండింగ్‌లోనే ఈ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పినా షూటింగ్‌ని మాత్రం 2026లోనే మొదలు పెట్టాలని ఇన్ని రోజులు ఆగారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక అప్ డేట్‌ని రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. హిట్ సినిమాల రైటర్గా పేరు తెచ్చుకున్న శ్రీకాంత్ విస్సా ఈ సినిమాతో నందమూరి కల్యాణ్ రామ్‌ని మళ్లీ రేస్‌లోకి తీసుకొస్తాడా అన్నది వేచి చూడాల్సిందే.

## మిల్క్ బ్యూటీ వివాదం ముగిసిపోయిందా?



సినీ స్టార్లు, సెలబ్రిటీలు సినిమాల్లో నటిస్తూనే సైడ్ బిజినెస్ కూడా చేస్తుండటం తెలిసిందే. మూవీస్ పరంగా కోట్లల్లో పారితోషికాలు తీసుకుంటున్న స్టార్స్ దానికి మించి కమర్షియల్ యాడ్‌లకు దక్కించుకుంటున్నారు. ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచార కర్తలుగా వ్యవహరిస్తూ తద్వారా ఆయా కంపనీల సేల్స్ తమ క్రేజ్‌తో పెంచేస్తున్నారు. టాలీవుడ్ టు బాలీవుడ్ వరకు స్టార్ హీరోలు, హీరోయిన్‌లు, ప్రకాష్ రాజ్, సోనూసూద్ లాంటి క్యారెక్టర్ ఆర్టిస్టులు కూడా బ్రాండ్‌లలో దూసుకుపోతున్నారు. క్రేజీ బ్రాండ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా పని చేస్తున్నారు. తెలుగులో రామ్‌చరణ్ నుంచి నాని వరకు పూజా హెగ్డే నుంచి అనుపమ పరమేశ్వరన్ వరకు ఇప్పటికే వివిధ బ్రాండ్‌లకు ప్రచార కర్తలుగా వ్యవహరిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో కొంత మంది వివాదాలని ఎదుర్కొంటుంటే మరి కొంత మంది మాత్రం వివాదాలకు దూరంగా ఉంటూ తమ పని తాము చేసుకుపోతున్నారు. ఇదిలా ఉంటే మిల్క్ బ్యూటీ తమన్నా కూడా ఈ జాబితాలో చేరింది. జపనీస్ కాస్మెటిక్స్ నుంచి ఫాంటా వరకు పదికి పైనే ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచార కర్తగా వ్యవహరిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ ఖాతాలోకి మరో ప్రతిష్టాత్మకమైన బ్రాండ్ వచ్చి చేరింది. అదే -మైసూర్ సాండల్ సోప్-. గత కొన్ని దశాబ్దాలుగా ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటిగా పాపులారిటీని, ప్రజల నమ్మకాన్ని సొంతం చేసుకుని ఇప్పటికీ అదే క్రేజ్‌ని సొంతం చేసుకుని రికార్డు స్థాయిలో సేల్స్ జరుగుతున్న -మైసూర్ సాండల్ సోప్-కు మిల్క్ బ్యూటీ తమన్నా బ్రాండ్ అంబాసిడర్‌గా ఖరారైంది. కర్ణాటక ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే -మైసూర్ సాండల్ సోప్- ఉత్పత్తిని ప్రభుత్వమే కొన్ని దశాబ్దాలుగా చూసుకుంటోంది. అలాంటి ఈ ప్రోడక్ట్‌కు తమన్నా అయితే బాగుం టుందని కర్ణాటక ప్రభుత్వం తనని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిం చింది. దీనిపై గత కొంత కాలంగా కర్ణాటకలో నిరసనలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమ ప్రాంతానికి చెందని వ్యక్తిని ఎలా బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తారని, ఆ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పలువురు ప్రభుత్వానికి సూచించారు. అయినా సరే ప్రభుత్వం ఎనక్కి తగ్గలేదు. తమన్నానే బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ తాజాగా ఆమెతో కాంట్రాక్ట్‌ని కుదుర్చుకోవడం విశేషం. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తూ బిజీగా ఉంది. షాహీద్ కాపూర్ -ఓ రోమియో-తో పాటు మరియా ఐపీఎస్, వి శాంతారామ్ బయోపిక్, సిద్దార్థ్ మల్హోత్రా -వీవాన్-, రేంజర్ సినిమాల్లో నటిస్తోంది. ఇందులో షాహీద్ కపూర్ హీరోగా విశాల్ భరద్వాజ్ రూపొందిస్తున్న రొమాంటిక్ యాక్షన్ డ్రామా -ఓ రోమియో-లో ఎలాంటి పారితోషికం తీసుకోకుండా తమన్నా నటించిన విషయం తెలిసిందే.

## శక్తిమంతమైన కథలో?

'టాక్సిక్' చిత్రంలో నదియాగా ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది అందాల తార కియారా అద్వాణీ. ప్రస్తుతం మాతృత్వపు దశను ఆస్వాదిస్తున్న ఈమె.. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. "బరేలీ కీ బర్ఫీ', 'పంగా' లాంటి హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకురాలు అశ్వినీ అయ్యర్ తివారీతో ఓ ప్రాజెక్టు కోసం చేతులు కలిపిందట కియారా. "ఇప్పుడు రాబోయే ప్రాజెక్టు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇప్పటికే దీని గురించి కియారా, దర్శకురాలి మధ్య చర్చలు పూర్తయ్యాయి. ఈ చిత్రాన్ని శక్తిమంతమైన మహిళా ప్రాధాన్య కథగా తీర్చిదిద్దనున్నారు. కియారా 'టాక్సిక్' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. త్వరలో ఈ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ"ని కియారా సన్నిహిత వర్గాలు తెలిపాయి.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499